లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయవాడ • విజయనగరం
రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ • తిరుపతి • అనంతపురం
గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు • నరసారావుపేట • చిత్తూరు • అనకాపల్లి
సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • కర్నూలు • అమలాపురం
హైదరాబాద్ (సోమాజిగూడ | దిల్‌సుఖ్‌నగర్ | కూకట్‌పల్లి |
చందానగర్ | సుచిత్రా సర్కిల్) • నిజామాబాద్
ఆంధ్రప్రదేశ్ • తెలంగాణ • తమిళనాడు • పుదుచ్చేరి • కర్ణాటక



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



శ్రావణం మెగా ఆఫర్
బంగారు నగలు
ఇప్పటికే ఉన్న తక్కువ తరుగులో (V.A.) ఇంకా 1% తగ్గింపు
వజ్రాభరణాలు
క్యారెట్‌కు ఇంకా రూ.5000 తగ్గింపు
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్



రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 200 పేజీలు: 12 వెల: 8.00


# నమస్తే సుచిత్రా సర్కిల్!

55th SHOWROOM

ఈరోజు (18-8-2024) ఉ॥ 10.05 గం.లకు
లలిత జ్యువెలరీ వారి కొత్త షోరూం
బ్రహ్మాండమైన ప్రారంభోత్సవం,
స్వాగతం.. సుస్వాగతం!

113, ఏ సర్కిల్, గ్రీన్ పార్క్ అవెన్యూ, సుచిత్రా రోడ్, హైదరాబాద్. Ph: 040 - 2703 5555 / 2784 5555, 8925848140 / 41.

## షోరూంను ప్రారంభించువారు


శ్రీ. దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు,
ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి.


శ్రీ. ఈటెల రాజేందర్ గారు,
ఎంపీ, మల్కాజ్‌గిరి.


శ్రీ. కె పి వివేకానంద గౌడ్ గారు,
ఎమ్మెల్యే, కుద్బుల్లాపూర్.


శ్రీ. మైనంపల్లి హన్మంతరావు గారు,
మాజీ ఎమ్మెల్యే, మల్కాజ్‌గిరి.


శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారు,
మాజీ ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్.


శ్రీమతి చెరుకుపల్లి తారాచంద్రా రెడ్డి గారు,
132వ డివిజన్ కార్పొరేటర్, జీడిమెట్ల.

## శ్రావణం మెగా ఆఫర్

Extended till Aug 26
in all our showrooms

బంగారు నగలపై
ఇప్పటికే ఉన్న మా తక్కువ
తరుగులో (V.A.) ఇంకా
1% తగ్గింపు

వజ్రాభరణాలు
క్యారెట్‌కు ఇంకా
రూ.5000 తగ్గింపు
రూ.62000 రూ.57000

0.5% Extra Discount on UPI Payments




## బంగారు నగల కొనుగోలుదారులకు గమనిక!

బంగారు నగలు కొనుగోలు అనేది మరింత విలువైన కొనుగోలు. పక్కదారి పట్టించే ఆఫర్ల ద్వారా నగలు కొంటే అధిక తరుగు భారం మీపై పడుతుంది. నగలు కొనేముందు ఇతర షోరూంలలో ధరలు పోల్చకపోతే, న్యాయమైన ధర కన్నా అధిక డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. మా దగ్గర ఎస్టిమేట్ స్లిప్ మరియు మొబైల్‌లో ఫొటో తీసుకుని ధరలు పోల్చిచూడండి. మీరు కష్టపడి సంపాదించిన డబ్బుకు ఎక్కడ గరిష్ట విలువ దక్కుతుందో అక్కడే నగలు కొనండి.

## వజ్రాభరణాలు కొనుగోలుదారులకు గమనిక!

సరైన క్లారిటీ, కలర్ మరియు తగిన సర్టిఫికెట్ కలిగిన వజ్రాభరణం మార్కెట్‌లోనే అత్యంత తక్కువ ధరకు లభించేటప్పుడు, ఎందుకు ఎక్కువ ధర వెచ్చించి కొనాలి? ఉదాహరణకు చెప్పాలంటే, మీ లలితా జ్యువెల్లరిలో ఓ డైమెండ్ నెక్లెస్ కొంటే, తద్వారా మీరు ఆదా చేసిన డబ్బులతో డైమండ్ చెవిపోగులను ఉచితంగా కొనగలరు.




## ధరలు పోల్చండి!

నగల ధరలు కంపేర్ చేసేటప్పుడు ఈ డిజైన్ అలా ఉంది.. పనితనం ఇలా ఉంది.. అని మార్కెట్‌లో తికమక పెడుతున్నారా? లలితా జ్యువెల్లరిలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్ తీసుకోండి. ఆ నగను మొబైల్‌లో ఫొటో కూడా తీసుకోండి. రెండింటిని పెట్టుకుని నాలుగైదు షోరూంలలో కంపేర్ చేయండి. ఎక్కడ ధర తక్కువగా ఉంటే.. అక్కడే కొనండి!



**సోమాజిగూడ**
6-3-883, SBR శాక్,
రాజీవ్‌గాంధీ విగ్రహం
ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్.
ఫోన్: 040 - 6748 6677.


**కూకట్‌పల్లి**
2-22-298, PNR ఎంపైర్,
కళామందిర్ పక్కన,
KPHB మెట్రో స్టేషన్ సమీపం.
ఫోన్: 040 - 2384 2277.


**దిల్‌సుఖ్‌నగర్**
అర్చన కాంప్లెక్స్,
కమలా నగర్ రోడ్, మెట్రో పిల్లర్
1558 కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్.
ఫోన్: 040 29334505.


**చందానగర్**
2-132,
ఇన్ఫినిటీ మాల్.
ఫోన్: 040 - 29343501
/ 7799775815.


**నిజామాబాద్**
ద్వారకా నగర్, గోపాల్‌బాగ్,
హైదరాబాద్ రోడ్.
ఫోన్: 08462-233555.

Lalithaa®
లలితా జ్యువెల్లరి
మార్ట్ లిమిటెడ్

# వజ్రాభరణాల వేడుక!



## క్యారెట్‌కు రూ.5000 తగ్గింపు

రూ.~~62000~~ రూ.57000

### మా ధరలతో చెక్ చేయండి!

వజ్రాభరణాలు కొనుగోలు చేసేటప్పుడు మరింత నిశితదృష్టి చాలా అవసరం. నాలుగు క్యారెట్ల బరువున్న వజ్రాభరణానికి క్యారెట్‌కు రూ.5000 ఎక్కువగా ఇచ్చినా మీరు దాదాపు రూ.20,000 అధికంగా చెల్లించాల్సి ఉంటుంది. బయట మార్కెట్‌లో రూ.75,000 మరియు రూ.85,000లకు విక్రయిస్తున్న వజ్రాభరణాలను లలితా జ్యువెల్లరిలో రూ.57,000లకే విక్రయిస్తున్నాం. అంతేకాకుండా వజ్రాలను 'క్యారెట్', బంగారాన్ని 'గ్రాముల్లో' లెక్కగట్టి ఇస్తున్నాం. బంగారానికి వజ్రం బరువు ధరను మోపితే మీరు వేలల్లో లేదా లక్షలల్లో నష్టపోవాల్సి వస్తుంది.

ఇతర షోరూం మాదిరిగా తరగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు.
V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!

**నాణ్యత సర్టిఫికెట్**
షోరూంవాళ్లు సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను ఇవ్వడం లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అంతర్జాతీయస్థాయి నాణ్యత సర్టిఫికెట్ ఇస్తున్నాం.

**కలర్ & క్లారిటీ**
E-F కలర్‌గ్రేడ్ మరియు VVS 1 & VVS క్లారిటి వజ్రాభరణాలనే విక్రయిస్తున్నాం. G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన అభరణాలను విక్రయించడం లేదు.

**ఎక్స్ఛేంజ్ పాలసి**
వజ్రాభరణాలకు మార్పిడికైతే 100% బైబ్యాక్, బంగారు నగలుగా అయితే 90%, నగదుగా 85% బైబ్యాక్.

## FREE & FLEXI
### 11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!
బంగారం ధర పెరిగినా మీకే లాభం, తగ్గినా మీకే లాభం

**100% తరుగు లేదు**
అన్ని బంగారు నగలు, అన్‌కట్ వజ్రాభరణాలు మరియు వెండి వస్తువులకు వర్తిస్తుంది.

చిన్న వాయిదాలు:
రూ.1000 / రూ.1500 / రూ.2000 / రూ.2500 / రూ.5000
రూ.10000 / రూ.15000 / రూ.20000 / రూ.25000

## JEWELLERY EXCHANGE PLAN
### అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్
ఖర్చు లేకుండా, ముందుగా పాత నగలు ఇచ్చి, కొత్త నగలు తీసుకోవచ్చు!

**100% V.A. లేదు!**

5వ నెల ఆఖరు నుంచి, కొనే నగను బట్టి, తరుగు (V.A.) లేకుండా నగలు కొనొచ్చు.
11 నెలల తర్వాత నగలు తీసుకొంటే ఏ బంగారు నగ అయినా కానీ, తరుగు ఛార్జీలు ఇవ్వాల్సిన పనిలేదు.
కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్, ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.
పాత నగలతో మాత్రమే కాదు, నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!











**99% వెండి వస్తువులకు తరుగు లేదు!**

## లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

Customer Care 90 99 999 916 | BIS 916 హాల్‌మార్క్ లక్షలాది డిజైన్లు!

Lalithaa
www.lalithaajewellery.com

సుచిత్రా సర్కిల్: 113, ఏ సర్కిల్, గ్రీన్ పార్క్ అవెన్యూ, సుచిత్రా రోడ్. ఫోన్: 040 - 2703 5555 / 2784 5555, 8925848140 / 8925848141.
సోమాజిగూడ: SBR సౌక్, రాజీవ్‌గాంధి విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040-6748 6677.
దిల్‌సుఖ్‌నగర్: అర్చన కాంప్లెక్స్,కమలా నగర్ రోడ్, 1558 మెట్రో పిల్లర్‌కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్. ఫోన్: 9133832704 / 040-29334505.
కూకట్‌పల్లి: 2-22-298, PNR ఎంపైర్, కళామందిర్ పక్కన, KPHB మెట్రో స్టేషన్ సమీపం. ఫోన్: 040-2384 2277 / 2200 / 2299.
చందానగర్: 2-132, ఇన్ఫినిటి మాల్. ఫోన్: 040 - 2934350 / 7799775815.

నిజామాబాద్- ద్వారకా నగర్, గోపాల్‌బాగ్, హైదరాబాద్ రోడ్. ఫోన్: 08462-233555.
వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయవాడ • విజయనగరం • రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ • తిరుపతి • అనంతపురం • గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు • నరసారావుపేట
చిత్తూరు • అనకాపల్లి • సూళ్లూరుపేట • గుడూరు • నెల్లూరు • కర్నూలు • అమలాపురం • తమిళనాడు • పుదుచ్చేరి • కర్ణాటక

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 200 పేజీలు: 12 వెల: 8.00

రాష్ట్రాభివృద్ధికి నిధులివ్వండి: సిఎం 7లో

సిద్ధరామయ్యపై విచారణకు గవర్నర్ అనుమతి 9లో

# చేయూత ఇవ్వండి

## నిధులు కేటాయించి రాష్ట్రాన్ని ఆదుకోవాలని ప్రధాని మోడీకి సిఎం చంద్రబాబు వినతి

### పోలవరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయండి

### వెనుకబడిన 8 జిల్లాలకు నిధులు కేటాయించండి

### ప్రధానిని కోరిన సిఎం చంద్రబాబు


శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందించాలని భారత ప్రధాని నరేంద్రమోడీని సిఎం చంద్రబాబు నాయుడు అభ్యర్థించారు.రాష్ట్రాన్ని అన్ని విధాలుగా మీరు ఆదుకోవాలి, అందుకు అనుగుణంగా మాకు నిధులు కేటాయించండని ప్రధానిని సిఎం చంద్రబాబు కోరారు.ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం చంద్రబాబునాయుడు శనివారం సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. ఏపీకి తాజా ఆర్థిక ప్రణాళికలో రాజధాని అమరావతితోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.15వేల కోట్లు నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆయనను రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభినందించి, సత్కరించారు. జ్ఞాపికను అందించారు. ఆయనతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి బడ్జెట్‌లో కేటాయించిన నిధులు త్వరితగతిన విడుదల చేయాలని విజ్ఞప్తి >>7


శనివారం మంగళగిరి ఎయిమ్స్‌వద్ద క్యాండిల్ ర్యాలీ చేపట్టిన డాక్టర్లు

### కోల్‌కతా లేడీ డాక్టర్ హత్యాచార ఘటనకు నిరసన

# స్తంభించిన 'వైద్యం'

### దేశవ్యాప్తంగా నిలిచిన మెడికల్ సర్వీసులు

### కమిటీ వేస్తున్నాం, సమ్మె విరమించాలన్న కేంద్రం

### చికిత్సలు ఆగడంతో రోగులకు తీవ్ర ఇక్కట్లు

**న్యూఢిల్లీ,ఆగస్టు 17:** కోల్‌కత్తా ట్రైనీ డాక్టర్ హత్యాచారం సంఘటనపై భారతీయ వైద్యుల సంఘం ఇచ్చినపిలుపు మేరకు శనివారం 24 గంటల బంద్‌కు పిలుపుతో దేశంలో వైద్యసేవలన్నీ నిలిచిపోయాయి. ముఖ్యంగా ఔట్‌పేషెంట్ సేవలకు అంతరాయం కలిగింది. శనివారం ఉదయం ఆరు గంటలనుంచి ఆదివారం ఉదయం వరకు ఈ అత్యవసర సేవల నిలిపివేత కొనసాగిస్తామని వైద్యులు ప్రకటించడంతో రోగులకు తీరని ఇక్కట్లు కలిగాయి. అత్యవసర కేసులు సైతం వైద్యచికిత్సలు అందక రోగులు అల్లాడిపోయారు. భారతీయ వైద్యుల సంఘం ఇచ్చిన పిలుపు కావడంతో అన్ని రాష్ట్రాల్లోను ఆ సంఘం ఆధ్వర్యంలో ఒకరోజుసమ్మెలో వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కూడా ఈ సమ్మె జరగడంతో రోగులకు వైద్యసేవలు అందక అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. విధినిర్వహణలో తమకు భద్రత >>7

# రాష్ట్రమంతా డాక్టర్ల ఆందోళన

### నిలిచిన వైద్య సేవలతో రోగులు సతమతం



ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనకు నిరసనగా శనివారం ఆందోళన చేస్తున్న వైద్యులు

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** కోల్‌కత్తాలో వైద్యురాలి హత్యాచార ఘటనకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా వైద్యులు ఆందోళనలు కొనసాగుతున్నాయి.శనివారం ఆందోళనను తీవ్రతరం చేసారు.పలు జిల్లాల్లో 24గంటల పాటు అత్యవసర సేవలు తప్పించి వైద్యసేవలు నిర్వహించకూడదని వైద్యులు నిర్ణయించారు.నేడు రాష్ట్రమంతటా వైద్యులు విధులకు దూరంగా ఉన్నారు.వైద్యులు సేవలకు దూరంగా ఉన్నారు. దాంతో రోగులు ఇబ్బందులు పడ్డారు.విజయవాడ ఎన్టీఆర్ వైద్య,ఆరోగ్య విశ్వవిద్యాలయం బోధనాస్పత్రిలో జూనియర్ డాక్టర్లు విధులకు హాజరు కాలేదు.రాష్ట్రమంతటా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ఏరియా ఆస్పత్రులు,జిల్లా ఆస్పత్రులు, జీజీహెచ్‌ల్లో వైద్యులు,జూనియర్ డాక్టర్లు విధులకు ఉదయం 6గంటల నుంచి ఆదివారం ఉదయం ఆరుగంటల వరకు ఆందోళన కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు.వైద్యసేవలు నిలిచిపోవడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. విశాఖ, కాకినాడ, గుంటూరు. ఏలూరు, మచిలీపట్టణం, కర్నూలు, కడప, అనంతపురం,అమలాపురం వైద్యకళాశాల విద్యార్థులు ఘటనకు వైద్యురాలిపై అత్యాచారం,అనంతరం హత్య ఘటనలను వారు తీవ్రంగా ఖండించారు. వైద్యరంగంలో >>7


శనివారం జూపార్క్‌లో మొక్క నాటుతున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు

# ప్రతి పంచాయతీలో నర్సరీలు

### పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### జూపార్క్‌కు టిటిడి యేటా రూ. 5 కోట్లు ఇచ్చేలా చేస్తా: స్పీకర్ అయ్యన్న పాత్రుడు

**తిరుపతి, ఆగస్టు 17, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పచ్చదనాన్ని పెంపొందించాలని, దానికోసం రాష్ట్రంలో 14 వేల పంచాయితీలలో నర్సరీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రభుత్వానికి, రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు తెలిపారు. తిరుపతి పర్యటనలో భాగంగా శనివారం శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శన శాలను ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా శాసన సభాపతికి జూ పార్క్ క్యూరేటర్ సెల్వం, ఆంధ్రప్రదేశ్ ఆర్‌అండ్‌బి సర్కిల్ అధికారిని యశోధ బాయ్, జిల్లా సిసిఎఫ్ నాగేశ్వర రావు, డిఎఫ్ఓ సతీష్ ఘన స్వాగతం పలికారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి జూ పార్క్‌లో సందర్శించి మొక్కలు నాటారు. శాసన సభావతి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ గత 24 ఏళ్ల తర్వాత తాను వెంకటేశ్వర జంతుప్రదర్శనశాల సందర్శించానని, సందర్శకులను ఆకర్షించడానికి కొత్త జంతువులను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్వి జూపార్కును అభివృద్ధి చేయడానికి టిటిడి నుంచి 5 కోట్ల రూపాయిలు ప్రతి ఎట మంజూరు చేసేలా తాను లేఖ రాస్తానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసే నర్సరీలను డ్వాక్రా సంఘాల పరిరక్షణకు అప్పగించి, సంఘాల మహిళలకు ఆదాయం వచ్చేలా ప్రభుత్వం అవసరమైతే కొంత బడ్జెట్‌ను కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పర్యావరణ హితం కోసం ప్రజలు నూతన ఆలోచనలు చేయడం హర్షించదగ్గ విషయమని, మిద్దెతోటల పెంపకంపై సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లతో చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా తీసుకొస్తామన్నారు. జగన్ ప్రతిపక్ష హోదా చట్ట పరిధిలో వ్యవహరిస్తామన్నారు. జగన్ అసెంబ్లీకి వచ్చి అవకాశం అడిగితే తప్పక కల్పిస్తానని స్పష్టం చేశారు.

శాసనసభలో కొత్తగా ఎన్నికైన 88 మంది శాసనసభ్యులు ఉన్నారని, వారందరికీ సభలో ఎలా మాట్లాడాలి ఏ అంశాలపై మాట్లాడాలి అనే విషయాలతో పాటు ఎలా ప్రవర్తించాలి అన్నదానిపై కూడా అవగాహన కల్పించడానికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గత అసెంబ్లీ సమావేశాల్లోనే సభ్యులు అనేక అంశాలపై ప్రస్తావించారని, ఒక్కో సభ్యునికి అసెంబ్లీలో మాట్లాడేందుకు గంట సమయమే కేటాయించాల్సిన అవసరం ఉన్నప్పటికీ రెండు గంటల పాటు మాట్లాడారని తెలిపారు. శాసన సభ్యులు తమ ప్రాంత ప్రజల సమస్యను తెలియజేయడానికి ఇది ఎంతో దోహదం చేస్తుందన్నారు. వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు కూడా శాసన సభ సమావేశాలకు వచ్చి ప్రజల సమస్యలను తెలియజేయడానికి ముందుకు వస్తే వారికి కూడా మాట్లాడేందుకు అవకాశం ఇస్తామని శాసన సభ స్పీకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జూ సిబ్బంది పాల్గొన్నారు.



# వైఎస్సార్సీకి ఆళ్లనాని రాజీనామా

### పార్టీ కార్యాలయం కూల్చివేతలో ఆరోపణలు అసత్యం: నాని

**ఏలూరు, ఆగష్టు 17 ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ఏలూరు జిల్లా వైఎస్సార్సీ కీలక నాయకుడు ఆళ్ళ నాని పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసారు. గత వారంలో ఆయన ఏలూరు జిల్లా వైఎస్సార్సీ అధ్యక్ష పదవికి ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.కేవలం వ్యక్తగత కారణాలు వల్ల తాను పార్టీ సభ్యత్వం కూడా వదులుతున్నానని ఆయన మీడియాతో చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు తాను వ్యక్తిగా ఎప్పుడు అందుబాటులో ఉంటానని స్పష్టంచేసారు. ఏలూరు పార్టీ కార్యాలయ భవనం కూల్చివేత విషయంపై తనపై వచ్చిన ఆరోపనలు కేవలం అపోహ మాత్రమేనని కొట్టివేసారు. పార్టీ కార్యాలయ విషయంలో స్థల యజమాని స్వాధీనం చేసుకోవడం వల్ల ఈ వ్యవహరంలో ఏలాంటి >>7

# ఉద్యోగ బదలీల మార్గదర్శకాలు జారీ

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.మొత్తం 12శాఖల్లో బదిలీలకు ఆమోదం తెలిపింది. ఆగస్టు19 నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేదాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెవెన్యూ,పంచాయతీరాజ్, పురపాలక, గ్రామ వార్డు సచివాలయాలు, గనులు, పౌరసరఫరాలు అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఇంజినీరింగ్ ఉద్యోగులు,దేవాదాయ,అటవీ,రవాణా, పరిశ్రమలు, విద్యుత్తు,వాణిజ్యపన్నులు,స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలోని ఉద్యోగుల బదిలీలకు అనుమతిచ్చింది. మరో వైపు ఉపాధ్యాయులు, వైద్యారోగ్య సిబ్బంది బదిలీలకు దూరంగా ఉన్నారు. ప్రజా సంబంధిత సేవల్లో ఉండే శాఖల్లో మాత్రమే బదిలీలకు అనుమతించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.ఈ నెలాఖరులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్సైజ్ శాఖలో బదిలీలకు సెప్టెంబరు 5 నుంచి 15 వరకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.అయిదేళ్ల దాటి ఒకే చోటే వున్న వారికి బదిలీ తప్పనిసరని సమాచారం! ఈ పర్యాయం సుదీర్ఘకాలం ఒకే చోట పనిచేసిన గుర్తింపు పొందినఉద్యోగుల సంఘాలనాయకులకు సిఫార్సులున్నా, బదలీ తప్పనిసరంటున్నారు.

# రాష్ట్రంలో మరో 7 ఎయిర్ పోర్టులు

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

### సిఎం చంద్రబాబుతో కలిసి విమాన రంగంపై సమీక్ష జరిపిన కేంద్ర మంత్రి


శనివారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో మరో ఏడు విమానాశ్రయాలను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. దీంతో ఏపీలో మొత్తం 14 విమానాశ్రయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా శనివారం కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యాలయాన్ని సందర్శించారు. రాష్ట్రానికి చెందిన ఆ శాఖ కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు ఆహ్వానంపై అక్కడి వెళ్లిన ఆయనకు సాదారంగా స్వాగతం పలికారు.రాష్ట్రంలో అదనపు విమానాశ్రయాల ఏర్పాటు.అంతర్జాతీయ సర్వీసులు అందుబాటులోకి తీసుకుని రావడం వంటి అంశాలపై కేంద్రమంతి కింజరపు రామ్మోహన్‌నాయుడు, అధికారులతో కలిసి సమీక్షను నిర్వహించారు. ఎపిలో విమాన రంగం అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.

రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుపై ప్రతిపాదనాలపై అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతం ఈ సమీక్షాంశాలను కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు మీడియాకు వివరించారరు. రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు భూమిని గుర్తిస్తే తమ శాఖ తరపున సహకారం అందిస్తామన్నారు. శ్రీకాకుళం, దగదర్తి, కుప్పం, నాగార్జునసాగర్‌లో >>7


శనివారం విజయనగరం జిల్లాలో భూముల వివరాలను తెలుసుకుంటున్న రెవెన్యూశాఖ ప్రధాన కార్యదర్శి సిసోడియా

# అమ్మకం ఎంత! కొన్నదెవరు?

### అసైన్డ్ భూముల లావాదేవీలపై సిసోడియా ఆరా

### భోగాపురం ప్రాంతంలో రెవెన్యూ రికార్డుల తనిఖీ

### ప్రజల నుంచి 80 వినతుల స్వీకరణ

**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఆర్‌పి. సిసోడియా శనివారం ఉత్తరాంధ్రలో పర్యటించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆయన విశాఖతోపాటు విజయనగరం జిల్లాలో అధికారులతో కలిసి పర్యటించి భూముల రికార్డుల్లో తేడాలను గుర్తించామని, వాటిపై చర్యలకు దిగాలనే ఆదేశాలు జారీ చేశామని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఆర్‌పి సిసోడియా చెప్పారు.భోగాపురం సమీపంలో ఉన్న 22 ఎ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డులను ఆయన పరిశీలించారు. విజయనగరం జిల్లాలోభోగాపురం మండలం కొత్త మరడపాలెం సమీపంలో ఉన్న 22ఎ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డులను ఆర్‌పి సిసోడియా పరిశీలించారు. ఎఫ్‌సిఒ అడంగల్ తదితర భూముల రికార్డుల వివరాలను ఆర్డీఒ సూర్యకళను అడిగి తెల్సుకున్నారు.

రైతులతో మాట్లాడి ఎవరు కోనుగోలుచేశారు? ఎంత భూమి కొనుగోలు చేశారు? అన్న అంశాలను అడిగి తెల్సుకున్నారు. అనంతరం అక్కడి నుంచి భోగాపురం రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి పలు దస్త్రాల వివరాలను అడిగి వాటిని >>7

# అమరావతిలో జాతీయ న్యాయ వర్సిటీ ఏర్పాటు

### ముందుకొచ్చిన బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా

7లో

# ఆశ, నిరాశల్లో ఖరీఫ్ సాగు

ప్రస్తుత ఖరీఫ్ సీజనుగాను కొన్నిపంటల సాగు ఆశాజనకంగా సాగుతుండగా, మరికొన్ని పంటల పరిస్థితి నిరాశను కలిగిస్తున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో అతివృష్టి, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరి స్థితుల నేపథ్యంలో ఖరీఫ్పంటల సాగు అనుకున్నంత మేర ఫలితాలను ఇస్తాయా లేదా అనేది సందిగ్ధమే అవుతోంది. ఈ ఖరీఫ్ సీజనులో ఈఖరీఫ్ సీజను ప్రారంభం నుండి ఇప్పటి వరకూ దేశవ్యాప్తంగా 7శాతం మేర అధికవర్షపాతం రికార్డయింది. జూన్ నెలనుండి గతవారం వరకూ దేశవ్యాప్తంగా సాధారణ వర్షపాతం 509.6 సెంటీమీర్లకు గాను 545,9 సెంటీమీటర్లు కురిసింది. తూర్పు, ఈశాన్య భారతదేశంలో మాత్రం సాధారణం కంటే 12శాతం తక్కువ వర్షపాతం రికార్డయింది. ఇక్కడ సాధారణ వర్షపాతం 825.8 సెంటీమీట ర్లకుగాను 729.8 సెంటీమీటర్లు



నమోదైంది. అలాగే వాయువ్య భారతదేశంలో కూడా 5 శాతం తక్కువగా కురిసింది. సాధారణ వర్షపాతం 337.8సెంటీమీటర్లకు 319.2 సెంటీ మీటర్లు పడింది. రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, జమ్మూ, కశ్మీర్, ఛత్తీస్గఢ్, తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు, కేరళ,కర్ణాటక, మహారాష్ట్ర, పంజా బ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. అయితే చండీఘడ్, తూర్పు రాజస్థాన్, హిమాచల్ ప్రదేశం లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఇక మధ్య భారతదేశం,దక్షిణ ద్వీపకల్పంలో సాధారణం కంటే ఎక్కువగానే వర్షపాతం రికార్డయింది.

సిహెచ్ వి వి రఘుబాబు

ప్రకృతి వైపరీత్యాలు, అతివృష్టి, వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయ విధానాల్లో మార్పులు, పెట్టుబడులకు అనుగుణంగా మద్దతు ధరలు లేకపోవడం వంటి వాటితో దేశ వ్యవసాయ రంగం అన్నివైపుల నుండి పెనుసవాళ్లను ఎదుర్కొంటోంది. పెట్టుబడులు పెరుగుతున్నా సేద్య విస్తీర్ణం పెరగడం లేదు సరికదా ఉన్న విస్తీర్ణంలో కూడా తగ్గుతూ వివిధ పంటల సాగు వెనుకబడిపోతోంది. అందుకు తగినట్లుగా రైతులకు గిట్టుబాటు ధరలు లభించడంలేదు. మరోవైపు అతివృష్టికి తోడు మార్కెట్ మాయాజాలం వల్ల రైతులు నష్టపోతూనే ఉన్నారు. దేశంలో సగం వ్యవసాయ వర్షాల మీదే ఆధారపడి ఉంటుంది. వాతావరణంలో మార్పుల కారణంగా వర్షాలు సమృద్ధిగా కురవకపోవడంతో పలురాష్ట్రాల్లో భూగర్భజలాలు నానాటికి తగ్గిపోతున్నాయి.రాజస్థాన్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఎడారీకరణ పెరిగిపోతోంది. గత 60ఏళ్లలో దేశంలో 2.2కోట్ల బావులు తవ్వారనేది ఐక్యరాజ్య సమితి పరిశోధనలో తేలింది. రానురాను బావులలోతు పెరుగుతోందని, అయినా నీళ్లురావడం కష్టంగా ఉందనేది స్పష్టమైంది. పశ్చిమ భారత దేశంలో 30 శాతం బావులు ఎండిపోయాయి. ఇక తెలుగు రాష్ట్రాల్లో ఖరీఫ్ సీజను ప్రారంభమైనా ఎక్కువ రోజులు వర్షాలు లేకపోయినా, అప్పుడప్పుడూ పడుతున్న వానలతో ఖరీఫ్ సాగు వేగం అందుకుంది. నిన్న మొన్నటి వరకూ వర్షాల కోసం రైతన్నలునిత్యం ఆకాశంవైపు ఎదురు చూశారు. ఈ సీజనులో ఇటీవలకాలం వరకూ లోటు వర్షపాతమే నమోదైంది. అయితే గత నెల, ఈ నెలలో కురిసిన వర్షాలకు జిల్లాల్లో రైతులు వరి,పత్తి, మొక్కజొన్న, పెసర తదితర పంటల సాగుచేశారు. ఇదే సమయంలో మరికొన్ని ప్రాంతాలోనవానలు ముఖం చాటేయడం, మరోపక్క ఎండలు మండుతుండటంతో భూములు ఎండిపోయి విత్తనాలు మొలకెత్తే పరిస్థితులు ఎదురవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో గత 15 రోజులుగా ఒక్క చుక్క కూడా వర్షం కురవలేదు. దీంతో వరి నారుమళ్లు, పొలాల్లో వెదజల్లిన వరి విత్తనాలకు తేమలేకకొన్ని మొలకరాకపోగా, వచ్చినవి ఎండిపోతున్నాయి. పలు ప్రాంతాల్లో పొడి దుక్కిలోనే విత్తనాలు నాటగా, చిన్న వానలకు కొన్ని విత్తనాలు మొలకెత్తగా, దాదాపు 70శాతం గింజలు భూమిలోనే పాడయ్యాయి. మళ్లీ వర్షాలతో ఇంకొన్ని చోట్ల ఉన్న పంటలు వరద ముప్పునకు గురవుతుండటం రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రస్తుత ఖరీఫ్ సీజను గాను కొన్ని పంటల సాగు ఆశాజనకంగా సాగుతుండగా, మరికొన్ని పంటల పరిస్థితి నిరాశను కలిగిస్తున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో అతివృష్టి, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఖరీఫ్ పంటల సాగు అనుకున్నంత మేర ఫలితాలను ఇస్తాయా లేదా అనేది సందిగ్ధమే అవుతోంది. ఈ



ఖరీఫ్ సీజనులో ఈ ఖరీఫ్ సీజను ప్రారంభం నుండి ఇప్పటి వరకూ దేశవ్యాప్తంగా 7శాతం మేర అధికవర్షపాతం రికార్డయింది. జూన్ నెలనుండి గతవారం వరకూ దేశవ్యాప్తంగా సాధారణ వర్షపాతం 509.6 సెంటీమీర్లకు గాను 545,9 సెంటీమీటర్లు కురిసింది. తూర్పు, ఈశాన్య భారతదేశంలో మాత్రం సాధారణం కంటే 12శాతం తక్కువ వర్షపాతం రికార్డయింది. ఇక్కడ సాధారణ వర్షపాతం 825.8 సెంటీమీటర్లకుగాను 729.8 సెంటీమీటర్లు నమోదైంది.అలాగేవాయువ్య భారతదేశంలో కూడా 5శాతం తక్కువగా కురిసింది. సాధారణ వర్షపాతం 337.8 సెంటీమీటర్లకు 319.2 సెంటీమీటర్లు పడింది. రాజస్థాన్, హిమాచల్ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, జమ్మూ, కశ్మీర్, ఛత్తీస్గఢ్, తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు, కేరళ,కర్ణాటక, మహారాష్ట్ర, పంజాబ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. అయితే చండీఘడ్, తూర్పు రాజస్థాన్, హిమాచల్ప్రదేశంలోని కొన్ని ప్రాంతాల్లో భారీవర్షాలు కురిశాయి. ఇక మధ్య భారతదేశం,దక్షిణ ద్వీపకల్పంలో సాధారణం కంటే ఎక్కువగానే వర్షపాతం రికార్డయింది. మొత్తంగా ఈ ఖరీఫ్ సీజను ప్రారంభం నుండి గతవారం వరకూ అరుణాచల్ప్రదేశ్లో17శాతం, పశ్చిమబెంగాల్లో20శాతం, జార్ఖండ్లో 15 శాతం, బీహార్లో 25 శాతం, ఉత్తరప్రదేశ్లో 16 శాతం, ఢిల్లీలో 30శాతం,పంజాబ్లో 42 శాతం, హిమాచల్ ప్రదేశ్లో 28శాతం, జమ్ము,కశ్మీర్లో 35శాతం లోటు వర్షపాతం రికార్డయింది. అత్యధికంగా వర్షపాతం నమోదైన రాష్ట్రాల్లో తమిళనాడు (65 శాతం), వెస్ట్ రాజస్థాన్ (62 శాతం), రాయలసీమ (40 శాతం), తెలంగాణ(22 శాతం), కోస్టల్ ఆంధ్రప్రదేశ్ (41 శాతం) ఉన్నాయి. ప్రస్తుతం దేశంలో తటస్థనినో పరిస్థితులున్నాయి. ఈ నెలచివరి నాటికి వర్షాలు ఆశాజనకంగా పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో దేశంలోని వివిధ రాష్ట్రాలో ఖరీఫ్ పంటల సాగు ఒకింత గందరగోళానికి గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో ఇప్పటివరకూ 979.89లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో ఖరీఫ్ పంటల సాగు జరిగింది. గత ఏడాది ఇదే సీజనులో ఇదే సమయానికి 966.40 లక్షల హెక్టార్లలో పంటలు వేశారు. ఇందులో వరి విస్తీర్ణం 331.78 లక్షల హెక్టార్లు కాగా, గత సీజనులో 318.16 లక్షల హెకార్లుగా నమోదైంది. అయితే పత్తి, ఆముదం, రాగి గంట్లు తదితర పంటల సాగువిస్తీర్ణం మాత్రం తగ్గుదల చోటు చేసుకుంది. వీటిలో అత్యధికంగా పత్తి సాగు విస్తీర్ణం గత ఏడాది ఇదే సీజను కంటే -10.74 శాతం మేర తక్కువగా ఉంది. గత ఏడాది ఖరీఫ్ సీజనులో ఇదే సమయానికి 121.24 లక్షల హెక్టార్లలో పత్తిని సాగుచేయగా, ఈ సీజనులో ఇప్పటి వరకూ 110.49 లక్షల హెక్టార్ల విస్తీర్ణానికే పరిమితం అయింది. ఇక పప్పు ధాన్యాలసాగు విస్తీర్ణం కూడా గతసారి 110.08 లక్షల హెక్టార్లు కాగా, ఈసారి 117.43 లక్షల హెక్టార్లకు, ముతక తృణ ధాన్యాల సాగు విస్తీర్ణం 173.13లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో వేయగా, గతఏడాది 171.36 లక్షల హెక్టార్లలో వేయడం జరిగింది. అలాగే నూనెగింజల సాగు కూడా గతం కంటే ఈసారి పెరిగింది. గత సీజనులో నూనె గింజల సాగు 182.17 లక్షల హెక్టార్లుకాగా, ఇప్పుడది 183.69లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగైంది.ఇక వరి ఇప్పటివరకూ 331.78లక్షల హెక్టార్లలోను, కందులు 44.57 లక్షల హెక్టార్లలోను, మినుములు 27.76లక్షల హెక్టార్లలోను,పెసరలు 32.78లక్షల హెక్టార్లలోను, సజ్జలు 65.69 లక్షల హెక్టార్లలో, మొక్కజొన్న 85.17 లక్షల హెక్టార్లలో,వేరుశెనగ 45.42లక్షల హెక్టార్లలో, సోయాబీన్ 124.69 లక్షల హెక్టార్లలో, చెరుకు 57.68 లక్షల హెక్టార్లలో, పత్తి 110.49 లక్షల హెక్టార్లలో సాగుచేశారు. కాగా తెలంగాణలో ఇప్పటి వరకూ 72.72 శాతం మేర వివిధ పంటలు సాగయ్యాయి. ఖరీఫ్ సాధారణ విస్తీర్ణం 51.73 లక్షల హెక్టార్లు కాగా, ఇప్పటివరకూ 37.61లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగయ్యాయి. వీటిలో అత్యధికంగా పత్తి 83.41 శాతం మేర 16.85ల్లో హెక్టార్లలోవేశారు.రెండో ప్రధాన పంటగావరి 59.48శాతం చొప్పున 13.61 లక్షల హెక్టార్లలో నాట్లుపడ్డాయి.వరి, కంది, మినుము,పెసర,మొక్కజొన్న తదితరఆహార ధాన్యాల సాగు 60.44 శాతంగా 17.54 లక్షల హెక్టార్లలో సాగయ్యాయి.అయితే ఇది గతఏడాది ఇదేసమయానికి సాగైన విస్తీర్ణంకంటే తక్కువ కావడం విశేషం.ఇక వేరుశెనగ, సన్ప్లవర్, ఆముదం, సోయాబీన్ తదితర ఆయిల్ పంటల సాగు గతఏడాది కంటే తక్కువగా వేశారు. గతఏడాది 1.81లక్షల హెక్టార్లలో సాగుకాగా,ఈసారి 1.56 లక్షలహెక్టార్లకు పరిమితమైంది. ఇక ఆంధ్రప్రదేశ్లో 34.26 లక్షల హెక్టార్ల సాధారణ ఖరీఫ్ విస్తీర్ణంకాగా, ఇప్పటి వరకూ 81 శాతం మేర 18.43 లక్షల హెక్టార్లలో వివిధపంటలు సాగుచేశారు.ఇందులో అత్యధికంగా 94శాతం చొప్పున 8.63లక్షల హెక్టార్లలో వరి నాట్లు పడ్డాయి.అలాగే వరితోపాటు, మొక్కజొన్న, కంది, మినుము, పెసర, ఉలవలు, శెనగలు తదితర ఆహార ధాన్యాల సాగు97 శాతం మేర 11.85లక్షల హెక్టార్లలో వేశారు. గత ఏడాది ఇదే కాలానికి 59శాతంగా10.64లక్షల హెక్టార్లలోనే ఆహార ధాన్యాలు సాగు చేశారు. కాగా వేరుశెన, సన్ప్లవర్ తదితర ఆయిల్ పంటలు 2.97లక్షల హెక్టార్లలో వేశారు.ప్రధాన వాణిజ్యపంట పత్తికి సంబంధించి 3.49 లక్షల హెక్టార్లలో సాగైంది. ●

# ఏదీ చికిత్స!

పశ్చిమ బెంగాల్

ఎ.వి.వి ప్రసాద్

కోల్కతా అట్టుడుకుతోంది.దాని ప్రభావం దక్షిణాది వరకు కనిపిస్తోంది. ఆసుపత్రుల్లో సేవలు స్తంభిస్తున్నాయి. డాక్టర్లు సమ్మె చేస్తున్నారు. తమ పని ప్రదేశాల్లో భద్రత కావాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా మహిళా డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది తమకు తగిన భద్రత కల్పించనిదే ఆసుపత్రులకు వెళ్లబోమని ప్రకటిస్తున్నారు. కోల్కతా డాక్టర్లకు మద్దతుగా దేశంలోని వైద్యసిబ్బంది అందరూ ఆందోళన బాటపట్టారు. దీనంతటికి కారణం పదిరోజుల క్రితం కోల్కతాలోని ఆర్జీకార్ ప్రభుత్వ వైద్యశాలలో జరిగిన దారుణ ఘటన.ఒక జూనియర్ డాక్టర్పై అతి దారుణంగా అత్యాచారం, హత్య జరగడంతో అది దేశవ్యాప్తంగా తీవ్రసంచలనం సృష్టించింది. పన్నెండు సంవత్సరాల క్రితం ఢిల్లీలో జరిగిన నిర్భయ ఉదంతం ఇప్పటికి ప్రకంపనలు సృష్టిస్తూనే ఉన్నా అటువంటి అమానవీయ ఘటనలు మళ్లీమళ్లీ జరగకుండా తీసుకొంటున్న గట్టి చర్యలేవీ కనిపించడం లేదనే చెప్పాలి. అత్యాచారం, హత్యఘటన ఒక ఎత్తయితే, దాని ప్రభావం వైద్యరంగం, సర్వీసులపై ఎలా చూపుతోందన్నది మరోఎత్తు. ఉదంతం రాజకీయ రంగును కూడా పులుముకోవడంతో రోజుకో మలుపు తిరుగుతూ అందరిలో ఆసక్తి పెంచుతున్నదిగాని సమస్యకు పరిష్కారం కనుగొనడానికి ఎవరూ ఆలోచిస్తున్నట్లు కనబడడం లేదు.9వ తేదీ ఉదయం ఘటన జరిగినప్పటి నుంచి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరినొకరు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి గాని, అటువంటి దుర్ఘటన మళ్లీజరగకుండా ఏం చర్యలు తీసుకుంటున్నాయో తెలియదు.పోలీసు వలంటీర్ అయిన సంజయ్రాయ్ అనే వ్యక్తే ప్రధాన నిందితుడని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులోనే తేలింది. అయితే అతడొక్కడే నిందితుడా, మరి కొందరు ఉన్నారా? అనే ప్రశ్నలకు సరైన సమాధానాలు లభించడంలేదు. జరిగింది సామూహిక అత్యాచారమని పోస్టుమార్టం నివేదిక వెల్లడించింది గనుక కచ్చితంగా మరికొందరి ప్రమేయం ఉందని స్పష్టమవుతోంది. ఈ దారుణఘటనపై స్పందించిన హైకోర్టు కేసును సిబిఐ విచారణకు అప్పగిస్తూ ఆదేశాలు జారీచేసింది. గత మంగళవారం (13, ఆగస్టు) కేసును సిబిఐ చేపట్టిన తర్వాత చాలా ఆసక్తికరమైన విషయాలే వెలుగు చూస్తున్నాయి. చివరికవి అధికార టిఎంసి పునాదులను కదిలించినా ఆశ్చర్యపోనక్కరలేదనే అభిప్రాయం వినిపిస్తోంది. ఆర్జీకర్ వైద్యకళాశాలలో సెక్యూరిటీ విధుల్లో ఉన్న ఓ దుర్మార్గుడే దారుణానికి పాల్పడితే, ఇక తమకు దిక్కెవరని వైద్య విద్యార్థినులు వేస్తున్నప్రశ్నకు మమత ప్రభుత్వం గాని, కేంద్రంగాని సరైనసమాధానం చెప్పలేకపోతున్నాయి.ఢిల్లీలో జరిగిన నిర్భయఘటన తర్వాత అత్యాచార నిరోధక చట్టాలకు బాగా పదును పెట్టారు. పోక్సో చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తున్నారు. ఒకటి రెండు సందర్భాలలో నిందితులకు ఉరిశిక్షలు కూడా పడ్డాయి.ఇన్ని జరిగినా అత్యాచారాలు,హత్యలు నిర్నిరోధంగా సాగిపోతూనే ఉన్నాయి. ఈ ఘటనలన్నిటిని జాగ్రత్తగా పరిశీలించి చూస్తే, ప్రతి సందర్భంలోను వాటి వెనుక ఏదోఒక రాజకీయ ప్రమేయం ఉన్నట్లే కనిపిస్తుంది. ఏరాజకీయ ప్రమేయం లేకపోతే,ఇన్నిఉదంతాలు ఎలా రోజురోజుకు పెరుగుతున్నాయనే సందేహం కలుగుతుంది. నిందితుని అరెస్టుచేసినట్లు చెబుతున్నారుగానీ,అతడుఒకడా, అనేకమందా? అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం దొరకడం లేదు. పోస్టుమార్టం నివేదిక ప్రకారం నిందితులు చాలా మందే ఉండి ఉండొచ్చు. అయితే వారెవరో బయటకు తెలియడం లేదు. ఈ ఉదంతంలో ఆశ్చర్యంకలిగించే మరో ఉపకథ కూడా ఉంది. వైద్యకళాశాల ప్రిన్సిపల్ సందీప్ ఘోష్తీరు చాలా అనుమానాస్పదంగా కనిపిస్తోంది.కాలేజీ క్యాంపస్ లోపల జరిగినదారుణ ఘటనపై ఆయన నుంచి తొలుత ఎలాంటి స్పందనా లేదు. హత్య జరిగిందంటూ సకాలంలో పోలీసులకు ఫిర్యాదు కూడా చేయలేదు.స్థానికులే తమకు తెలియగానే పోలీసు స్టేషన్కు పరుగెత్తి ఫిర్యాదు చేశారు. వైద్య విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో ఘోష్ రాజీనామాచేశారు.కానీమమత సర్కారు దానిని ఆమోదించకపోగా ఆయనను కోల్కతా నేషనల్ మెడికల్ కాలేజీకి బదలీ చేసింది. ఇది నిజంగా విడ్డూరమే. ఘోష్పై గతంలో అనేక ఆరోపణలున్నాయి.ఘోష్పై కఠిన చర్యలు తీసుకోకుండా, ఆయనను కాపాడేందుకు మమత ప్రభుత్వం ప్రయత్నించడమేమిటనిప్రశ్నిస్తున్నారు. ఘోష్పై కఠిన చర్యలు తీసుకోకుండా ఆయన్ని కేవలం బదలీమాత్రమే చేయడంతో మోడీ ప్రభుత్వాన్నికూడా అందరు తప్పుపడుతున్నారు.ఘోష్ను తక్షణం సెలవుపై వెళ్లాలని సిజె ఆదేశించడంతో ఆయన వ్యక్తిత్వంపై కూడా విమర్శలు పెల్లుబుకుతున్నాయి.ఘోష్పై ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదని హైకోర్టు ప్రశ్నించింది. ఈ ఘోష్కు,సంజయ్రాయ్కి మధ్యగల లింక్ఏమిటనేది సిబి దర్యాప్తులో తేలవలసిఉంది.అది తేలితే మరికొందరు నాయకుల జాతకాలుకూడా బయట పడతాయి. వైద్యవిద్యార్థిని హత్యాచార ఘటన నేపథ్యంలో జాతీయ వైద్యమండలి (ఎన్ఎంసి) దేశంలోని అన్నివైద్యకళాశాలలకు కొన్నిమార్గదర్శకాలు జారీ చేసింది. ఆ సూచనలు బాగున్నాయి కానీఅవి సమస్యను పరిష్కరించేవిగాలేవు. వైద్య పరిశోధనలో ఉన్న ఓ మహిళా డాక్టర్ విశ్రాంతి తీసుకొంటున్న చోటుకు ఒక మగ వలంటీర్ఎలా ప్రవేశించగలిగాడు?అనే కోణంలో ఎవరూ ఆలోచించడం లేదు. ఘోష్ రాజీనామా చేస్తే ఆయనకు మరో ఉన్నత పదవిని ఎలా ఇచ్చారు? అనేది కూడా దర్యాప్తు పరిధిలోకి తేవలసిఉంది. సిబిఐ దర్యాప్తు నిష్పాక్షికంగా సాగితే కచ్చితంగా కొన్ని 'పెద్ద తలకాయల' పేర్లు బయటికి వస్తాయి. ఈ దుస్థితి కోల్కతా ఆసుపత్రిలోనే కాదు,దేశమంతా ఉంది. హత్యాచార ఘటనపై నిష్పాక్షిక దర్యాప్తు జరగాలన్నది ఒక కోణమైతే,ఆ ఘటన ఫలితంగా దేశవ్యాప్తంగా ఆస్పత్రుల సేవలు స్తంభించడం మరో కోణం.ఈ రెండింటికి తక్షణం పరిష్కారాలు కావాలి. ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తే మరో ఘటన ప్రత్యక్షమవుతుంది. మొన్న నిర్భయ, నిన్న దిశ, నేడు మహిళా డాక్టర్.. రేపు! ●




డాక్టర్ల ఆందోళనలు

# షినవత్ర వంశీకురాలికే పీఠం!

థాయిలాండ్

గన్ని మోహన్

ఆగ్నేయాసియా కూటమిలోని కీలక దేశం థాయిలాండ్లో రాజకీయ ప్రకంపనలు కొనసాగుతున్నాయి. విస్తీర్ణంలోప్రపంచంలో 50వ దేశంగా పేరున్న థాయిలాండ్లో రాజకీయ చైతన్యం కూడా ఎక్కువే. విభిన్న దేశాల సంస్కృతులను కలబోసుకున్న థాయిలాండ్ ప్రజల్లో అవగాహన,చైతన్యంకూడా ఎక్కువగానే ఉంటాయి. అందువల్లనే ప్రభుత్వాలనుకూడా ఇట్టే మార్చేస్తూ ఉంటారు. థాయిలాండ్ రాజకీయాల్లో ఎక్కువకాలం పాలించిన షినవత్ర కుటుంబానికి చెందిన వారసురాలే ఈవారంలో ప్రధానమంత్రి పదవికి ఎంపికయ్యారు. పటోంగ్టార్న్ షినవత్ర థాయిలాండ్లో ప్రధాని పదవిని చేపట్టిన అతిపిన్న వయస్కురాలనే చెప్పాలి. 247 మంది సభ్యుల మద్దతున్న ఫ్యూథాయ్ పార్టీ తనకు అనువుగా 11 పార్టీలను కలుపుకుని కూటమి కట్టింది. మొత్తంగా 314 మంది సభ్యుల మద్దతు రావడంతో వారంతా ఇప్పుడు పెటోంగ్టార్న్కు మెజార్టీ మద్దతు తెలిపారు.నైతిక నియమాలు ఉల్లంఘించారని,రాజ్యాంగ పదవిని దుర్వినియోగంచేసారన్న అభియోగాలపై ఇప్పటివరకూ ప్రధానిగా కొనసాగిన స్రెట్టా తావిసిన్ను అక్కడి రాజ్యాంగ ధర్మాసనంపదవినుంచి తొలగించడంతో ఆకస్మిక రాజకీయ పరిణామాల్లో పెటోంగ్టార్న్ షినవ్రతను ఈ పదవి వరించింది. అంతేకాకుండా రాజకీయంగా ఎక్కువ కాలం పాలించిన షినవ్రత కుటుంబం నుంచే మూడో ప్రధానిగా పెటోంగ్టార్న్ ఎంపికయ్యారు. గతంలో పెటోంగ్టార్న్తండ్రి తక్షిణ్ షినవ్రత,ఆమెమేనత్త ఇంగ్లక్ షినవ్రతలు ప్రధానమంత్రులుగాపనిచేసిన సంగతి తెలిసిందే. థాయిలాండ్ ప్రధానిగా అతి పిన్న వయస్కురాలిగానే కాకుండా రెండోమహిళా ప్రధానిగా ఇప్పుడు పెటోంగ్టార్న్ రికార్డు సృష్టించారు. థాయిలాండ్లో ప్రధానిగా ఉన్న థావిసిన్ను తప్పించాలంటూ40మంది సెనేటర్లు రాజ్యాంగ ధర్మాసనానికి ఫిర్యాదులు చేసారు. మాజీ న్యాయవాది పిచిట్ చ్యూన్బాన్ను ప్రభుత్వ పదవిలోకి తీసుకోవడం నిబంధనలు ఉల్లంఘించారని, అంతేకాకుండా కోర్టుధిక్కారం కింద 2008లో ఆరునెలలు జైలుశిక్ష అనుభవించారని సెనేటర్లు ఆరోపించారు. అంతేకాకుండా కోర్టు అధికారులను కూడా లంచం ఇచ్చేందుకు ప్రలోభాలు పెట్టారని, 55,218 డాలర్ల లంచం సొమ్మును ఒక పేపర్ కిరాణా సంచిలో పెట్టి ఇవ్వబోయరని సెనేటర్లు ధర్మాసనంలో వివరించారు. జైలు శిక్షపడిన వ్యక్తిని ప్రభుత్వపదవిలోకి తీసుకురావడం అంటే థావిసిన్ నైతిక నియమాలు ఉల్లంఘించినట్లేనని సెనేటర్లు చేసిన వాదనను కోర్టు ఏకీభవించింది. పిచిట్కు ఫ్యూథాయ్పార్టీ వ్యవస్థాపకుడు థక్సిన్ షినవత్రాతో విస్తృత సంబంధాలున్నాయని కూడావారు ఆరోపించారు.అందువల్లనే థావిసిన్ ప్రధానికాగలిగారని ఇదిరాజ్యాంగ నియమాలకు విరుద్ధం అని తేల్చడంతో ధర్మాసనం ఎదుట థావిసిన్ ఈఫిర్యాదులు అవాస్తవమని నిరూపించుకోలేకపోవడంతో ఆయన్ను పదవి నుంచి తప్పిస్తూ కోర్టు ఆదేశాలిచ్చింది.



పేటోంగ్టార్న్ షినవత్ర

థాయిలాండ్లో రాజ్యాంగ ధర్మాసనంవల్ల పదవులు కోల్పోయిన ప్రధానుల్లో థావిసిన్ నాల్గవ ప్రధానికావడం గమనార్హం.అవినీతి ఆరోపణలు, జడ్జిలకు లంచం ఎరవేసారన్న ఆరోపణలపైనే థావిసిన్కు పదవీగండం ఏర్పడింది. ఇక కొత్తప్రధానిగా తన వారసురాలినే నియమించుకునేందుకు షినవత్ర చక్రంతిప్పారనే తెలుస్తోంది. ఫ్యూతాయ్పార్టీ వ్యవస్థాపకుడు, బిలియనీర్ థక్సిన్ షినవత్ర తన వారసురాలు పెటోంగ్టార్న్కు మద్దతు పుష్కలంగా వచ్చేటట్లు కూడా పావులుకదిపినట్లు రాజకీయాలు స్పష్టం చేస్తున్నాయి.493మంది సభ్యులున్న పార్లమెంటులో 314మంది సభ్యుల మద్దతు పెటోంగ్టార్న్కు లభించింది. 'ఉంగ్-ఇంగ్' అనే నిక్నేమ్తో విస్తృతంగా పలుకుబడి సాధించుకున్న ఈ యువతి మూడేళ్లక్రితమే రాజకీయాల్లోకి వచ్చింది.కుటుంబ వాణిజ్యసామ్రాజ్యాధిపతిగా ఉన్న పేటోంగ్టార్న్ ఫ్యూథాయ్పార్టీలో అడ్వయిజరీ కమిటీలో చేరి క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చింది. మిలిటరీ తిరుగుబాటుతో పదవినుంచి దిగిపోయిన థక్సిన్ తర్వాత ఆయన సోదరి యింగ్లక్ కూడా పదవిని చేపట్టారు.ఆమెను కూడా రాజ్యాంగకోర్టు తొలగించింది. కొద్దికాలంపాటు విదేశాల్లో తలదాచుకున్న థక్సిన్, యింగ్లక్ ఇరువురు కూడా గత ఏడాదే స్వదేశానికి తిరిగివచ్చి క్రియాశీలకంగా నిలిచారు. థాయిలాండ్లో ఇప్పుడు రాజకీయాలు రాజరిక మిలిటరీ వ్యవస్థకు, అతివాదసంకీర్ణ పార్టీలమధ్య నలుగుతోంది. పార్టీలన్నింటికీ ఫ్యూథాయ్ ఛత్రంలా పనిచేస్తోంది. 2014 తిరుగుబాటు తర్వాత ఆర్మీ జనరల్ ప్రయూత్ ఛాన్ ఓఛా అధికారం చేపట్టారు. 2019వరకూ మిలిటరీ పాలనలోనే కొనసాగిన థాయిలాండ్లో మొట్టమొదటిసారిగా ఎన్నికలు జరిగాయి. స్రెట్టా థావిసిన్ 2023లో ఫ్యూథాయ్పార్టీ మళ్లీ పగ్గాలుచేపట్టింది. దేశంలోని ఇతర కీలక పార్టీలు మూవ్ ఫార్వార్డ్ పార్టీ, ఫ్యూథాయ్లు సంకీర్ణం నుంచి బయటికి వచ్చి ఎన్నికల్లో పాల్గొన్నాయి. రాజరికంవైపు ఎంపిఎఫ్ పార్టీ మొగ్గుచూపించింది.అయితే మిలిటరీ ఆధ్వర్యంలోని సెనేట్ ఆపార్టీని అధికారంలోకిరానీయలేదు. అదే అదనుగా ఫ్యూథాయ్పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాజ్యాంగ కోర్టు ఎంఎఫ్పి పార్టీని ఈ ఏడాది రద్దుచేసింది. పార్టీ సభ్యులు పదేళ్లపాటు రాజకీయాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది.ఇదేతరుణంలో అనుకోకుండా ఇప్పుడు పేటోంగ్టాన్ ప్రధానిరేసులోకి వచ్చింది తెరవెనుకఅంతా తమ కుటుంబ పెద్దలేకథ నడిపించారన్నది అందరికీ తెలిసిందే. అయితే సతమతమవుతున్న ఆర్థికవ్యవస్థను సర్దుబాటు చేయడంతోపాటు పార్టీకి అడుగంటుతున్న ప్రతిష్టను కూడా ఇనుమడింపచేసే బాధ్యత ఈపిన్నవయసు ప్రధానిపైఉంది.రద్దయిన ఎంపిఎఫ్ పార్టీనుంచేపీపుల్స్ పార్టీ అనికొత్తగా ఆవిర్భవించడంతో ప్రతిపక్షాలను కూడా కట్టడి చేయడంలోనే ఇప్పుడు పేటోంగ్టాన్ సామర్థ్యం ఆధారపడింది.ఆగ్నేయాసియా దేశాల పరంగా ఆసియాన్ నిర్వహణలో థాయిలాండ్ కీలకభూమిక పోషించింది. అదే భూమికను కీలకంగా పేటోంగ్టాన్ నిర్వహించగలదా అన్నదే ఆదేశంలో మిలియన్ డాలర్ల ప్రశ్న. ●

# ఆహార కొరతను అధిగమించడమెలా?



మోటె చిరంజీవి

అభివృద్ధి అంటే అద్దంలా మెరిసే రోడ్లు, ఆకాశాన్నంటే బహుళ అంతస్తుల భవనాలు కాదు. ఆకలి ఎరుగని సమాజం, పస్తులుండని ప్రజలు. కానీ ఈ భూమ్మీద ప్రతీ ఏడుగురిలో ఒకరు నిత్యం ఖాళీకడుపులోనే నిద్రపోతుండడం కలవరపెట్టే అంశం. పేదరికం, ఆకలి విషయాల్లో భారత్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పోషకాహార లోపం, చిక్కిపోయిన పిల్లలు (ఎత్తుకు తగ్గ బరువులేని ఐదేళ్లలోపు పిల్లలు), ఎదుగుదలలేని పిల్లలు ( వయస్సుకు తగ్గ ఎత్తులేని ఐదేళ్లలోపు పిల్లలు),(ఐదేళ్ల లోపు పిల్లల మరణాల రేటు) వంటి నాలుగు పారామీటర్స్ను ఉపయోగించి గ్లోబల్ హంగర్ ఇండెక్స్ అనే సంస్థచేపట్టిన సర్వేలో తేలింది. దీని ప్రకారం భారత్లో ఎలాంటి పరిస్థితులున్నాయో అర్థం చేసుకోవచ్చు. తీవ్ర పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్న ఐదేళ్లలోపు పిల్లల సంఖ్యలో మొత్తం 116 దేశాల్లో భారతదేశం టాప్ ర్యాంక్లో ఉంది. వ్యవసాయ రంగంలో వినూత్న పరిశోధనల ఫలితంగా పంటల ఉత్పత్తి పెరుగుతున్నా నేడు చాలా దేశాల్లో ప్రజలు ఆకలిబాధతో అలమటిస్తున్న దీనదృశ్యాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు కరోనా విపత్తు, మరోవైపు పర్యావరణ విధ్వంసం. వీటికితోడు అనేకదేశాల్లో అంతర్గత యుద్ధాలు వెరసి ఆహార కొరత కోట్లాది మంది జీవితాలను నరకంగా మారుస్తున్నది. ప్రపంచంలో ప్రతి తొమ్మిది మందిలో కనీసం ఒకరు తగిన ఆహారానికి నోచుకోవడం లేదని ఐక్యరాజ్యసమితి నివేదికలు నిగ్గుతేల్చాయి. తగిన పోషకాహారం అందక పేద దేశాలతోపాటు అభివృద్ధి చెందుతున్న అనేక దేశాల్లోనూ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. పోషకాహార లోపం మహిళలు, పిల్లల పాలిట ప్రమాదకరంగా మారింది. నానాటికీ ప్రపంచ జనాభా పెరుగుతున్నందున ఆహార భద్రతఅనేది అత్యంత ప్రాధాన్యతగల సమస్యగా పరిణమించింది. మలేరియా, క్షయ, హెచ్ఐవి వ్యాధుల కంటే పోషకాహార లోపంతో నీరసించి మృత్యువు పాలవుతున్న వారిసంఖ్య అధికంగా ఉండడం ఆందోళనకరం. చాలా దేశాల్లో కొనుగోలు శక్తి లేని 'పేద వర్గాల వారు ఆహార ఉత్పత్తులను అందుకోలేకపోతున్నారు. అలాంటి దుర్భర పరిస్థితులవల్లనే గత దశాబ్దకాలంలో ఆకలి సమస్య కారణంగా పేద దేశాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు పోతూ శరణార్థులుగా మారుతున్నారు.ఈ శరణార్థులు ఆహారానికే కాదు, కనీస మానవ హక్కులకు కూడా దూరమవుతున్నారు. వీరు ఇతరుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది. అధిక ధరలకు ఆహార పదార్థాలను కొనలేని ప్రజలు వ్యాధులకులోనై అస్థిపంజరాలను తలపిస్తున్నారు. ప్రపంచ జనాభాలో 11 శాతం మంది పోషకాహార లోపంతో సతమతమవుతుండగా, మరోవైపు 40 శాతం మంది మధ్య వయస్కులను అధిక బరువు వేధిస్తుండడం విచిత్రమైన పరిణామం. పేద దేశాల్లో ఆకలి తాండవిస్తుండగా, పెద్దల్లో ఊబకాయం పెరగడం సమాంతర పరిణామం, శరీరం శుష్కించిపోవడం, ఊబకాయం ఈరెండూ ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. నేడు ప్రపంచ జనాభాలో 30శాతం మందికి తగినంత ఆహారం దొరకడం లేదు. దీనికి కారణం మంచి పోషకాలున్న ఆహారాన్ని కొనుగోలు చేయడం సామాన్యులకు 'ఖరీదైన' వ్యవహారంగా మారింది. అల్పాదాయ వర్గాలు ప్రజలు నాణ్యతలేని, పోషక విలువలు లేని ఆహారాన్ని కొనక తప్పడంలేదు. సామాన్యులు తక్కువ ధరకు లభించే ఆహారంతోనే సంతృప్తిపడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో అందరికీ ఆహార భద్రత అన్న నినాదం ఓ ప్రహసనంగా మారింది. అయినప్పటికీపాలకుల నిర్లక్ష్యం వల్ల అది సాకారమయ్యే పరిస్థితి కానరావడంలేదు. అన్ని దేశాల్లోనూ పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వారిలో కొనుగోలు శక్తిపెంచేలా, నిత్యావసర సరుకులను సరసమైన ధరలకు విక్రయించేలాచర్యలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది. ప్రపంచ దేశాలన్నింటిలో ఆహార ఉత్పత్తిలో మన దేశం రెండవస్థానంలో ఉండడం ఒకవైపు,మరోవైపు పోషకాహార లోపం అగ్రస్థానంలో ఉంటూనే ఆకలి కేకల్లో భారత్



తొలి స్థానంలో నిలవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. పాలు, పప్పుధాన్యాల ఉత్పత్తిలో ఇండియా ప్రథమ స్థానంలో ఉండగా బియ్యం, గోధుమలు, చక్కెర, పల్లికాయలు, కూరగాయలు, పండ్లు,చేపల ఉత్పత్తిలో ద్వితీయస్థానంలో ఉన్నది. ఆహార ధాన్యాల ఉత్పత్తి క్రమేణా పెరిగినా, అదే క్రమంలో ఆకలి కూడా పెరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. 2021 అంచనాల ప్రకారం జనాభాలో 10శాతం పోషకాహార లోపంతో, 30శాతం జనాభాకు తగిన ఆహారం దొరక్కపోవడం గమనించారు. కరోనా వైరస్ విజృంభణతో అదనంగా 11.8 కోట్ల ప్రజలు ఆకలికోరలలో చిక్కుకున్నారు. 2021-22లో 816 మిలియన్ టన్నుల రికార్డుస్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగింది. 2020-21లో 311 మిలియన్ టన్నులు,2019-20లో 298మిలియన్ టన్నులు, 2018-19లో 285మిలియన్ టన్నులు భారతదేశం ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధి స్థాయికి చేరినా, పోషకాహారలోపం 2018లో 18.8 శాతం ఉండగా 2020లో 15.8 శాతం వరకు క్రమంగా పెరుగుతూనేఉన్నది. నిరుద్యోగం, పేదరికంతో కొనుగోలు సామర్థ్యం కొరవడిన కారణంగా పోషకాహార లోపం, ఆకలి చావులు పెరుగుతూనే ఉన్నాయి. ప్రపంచ దేశాల సగటు కంటే భారత్లో ఆకలిచావులు ఎక్కువ ఉన్నాయని పలు నివేదికలు తెలిపాయి. దేశంలో ప్రతిరోజూ దాదా పు 19కోట్లమంది ఆకలి కడుపులతో నిద్రపోతున్నారని,ప్రతి దినం 1500మంది ఐదేళ్లలోపు బాలలు పోషకాహార లోపం వల్ల చనిపోతున్నారని, ఆవిధంగా యేటా మూడు లక్షలమంది బాలలు ప్రాణాలు కోల్పోతున్నారని 2020 జాతీయ ఆరోగ్య నివేదిక తేల్చింది. ఆహారలేని అభద్రత వంటి అంశాల్లో భారత్ దిగజారడం హఠాత్పరిణామం కాదు. 2022 ప్రపంచ ఆకలి సూచీ ప్రకారం 116 దేశాల్లో భారత్ 107వ స్థానంలో,2021లో 101వ స్థానంలో అంతకు ముందరి యేడాది 94వస్థానంలో ఉంది. ఇలా దిగజారి తీవ్రస్థాయిలో ఆకలికలిగిన దేశాలజాబితాలో చేరింది. ఎత్తుకుతగిన బరువు కన్నా చాలాతక్కువ గల పిల్లలున్న దేశాల్లో భారత్ ఒక టైంది.మనదేశంలో బాలబాలికల్లో పౌష్టికాహార లోపం, శిశుమరణాల రేటు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నదని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 తేల్చింది. ఇలా ఏ జాతీయ, అంతర్జాతీయ సర్వే లేదా అధ్యయన నివేదికలన్నీ మనదేశ పరిస్థితి అంతకంతకూ కుంగిపోతున్నదని స్పష్టం చేస్తున్నాయి. రేషన్కార్డులున్నవారిలో 90శాతం మంది ఆహార ధాన్యాలను ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పొందగలిగామని సర్వేలోచెప్పారు. కనుక ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తృతం చేయడానికి సర్కారు కృషి చేయాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన రేషన్ కార్డులన్నింటికీ సబ్సిడీపై ఆహారధాన్యాలను కేంద్రం సమకూర్చడం లేదు. జాతీయ ఆహార భద్రతాచట్టం కార్డులకు మాత్రమే ఇస్తామంటోంది. మిగతా కార్డులన్నింటి సబ్సిడీ మొత్తాన్ని ఆర్థికఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రప్రభుత్వాలే భరించా ల్సివస్తోంది. మొత్తం చూస్తే సుమారు 40 కోట్ల మంది ప్రజలు ప్రజాపంపిణీ వ్యవస్థకు వెలుపలనే ఉన్నారు.అయినా కేంద్ర ప్రభుత్వం సార్వత్రిక ప్రజాపంపిణీ వ్యవస్థను అమలుచేయడం మానేసి 'ఒకే దేశం ఒకే రేషన్ కార్డు వంటి మాటల మాటున ఉన్నదానికి మరిన్ని చిల్లులు పెట్టడం అమానుషం.తిండికే అష్టకష్టాలు పడుతున్న దుస్థితిలో చిన్నారుల చదువులకూ తిప్పలు తప్పడంలేదు.దేశం పేదది కాకపోయినా దేశంలో ఇంకా పేదవాళ్లున్నారు. అతి పెద్ద పార్లమెంటరీ ప్రజాస్వామ్యవ్యవస్థ అని చెప్పుకుంటున్న దేశమైనప్పటికీ, దేశంలో ప్రాంతీయ, జెండర్ కులాల అసమానతలున్నాయి. మరోవైపు అవినీతి పెచ్చరిల్లిపోతోంది. అందుకే ఈ దేశంలోని వైవిధ్యాలనే కాదు, వైరుధ్యాలనూ తరచి చూసుకోవాలి. జనాల మధ్య సాంఘీకార్థిక అంతరాలను తగ్గించడం ద్వారానే ఈ దేశాన్ని ఒక్కటిగా చేయగలం అని గుర్తించాలి. ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు కృషి చేయడం, ఆహార పథకాలను విస్తరించడం, పేదల ఆర్థికాభ్యున్నతికి అన్ని విధాలా చేయూతనివ్వడం ప్రభుత్వాల కనీసధర్మం.ఆ ధర్మాన్ని చిత్తశుద్ధితో నెరవేర్చాలి. దారిద్ర్యం, ఆకలి, అనారోగ్యం, నిరుద్యోగం వీటన్నింటిని అరికట్టిన నాడే ప్రజలకు మేలుజరుగుతుంది. అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వాలు ఆ దిశగా కృషి చేయాలి. ●



శనివారం ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసి జ్ఞాపికను అందజేస్తున్న సిఎం చంద్రబాబు

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రహోంమంత్రి అమిత్‌షాను ఢిల్లీలో సిఎం చంద్రబాబు నాయుడు శనివారం రాత్రి కలుసుకున్నారు.ఢిల్లీలో రెండు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన చంద్రబాబు ప్రధాని నరేంద్రమోడీతో సహా వివిధ శాఖలకు చెందిన కేంద్రమంత్రులను కలుసుకున్నారు.ఈ క్రమంలో ఆయన హోంమంత్రి అమిత్‌షాను కలుసుకున్నారు.రాష్ట్ర సమస్యలపై సీఎం చంద్రబాబు అమిత్‌షాకు వివరించారు.కేంద్రం నుంచి పూర్తి స్థాయి సహకారం రాష్ట్రానికి అందే విధంగా సహకారం కావాలని అభ్యర్థించారు.సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అమిత్‌షాను ఘనంగా సత్కరించారు.ఒక జ్ఞాపికను అందజేసారు.

## అమ్మకం ఎంత! కొన్నదెవరు?

>> పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు భూముల రికార్డుల్లో తేడాను గుర్తించామని, వాటిని సరిచేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. భూముల రికార్డులను పరిశీలించడానికి, రైతులు,ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి రోజుకో జిల్లా చొప్పున పర్యటిస్తున్నట్టు ఆర్‌పి సిసోడియా తెలిపారు. దీనిలో భాగంగా విజయనగరం జిల్లాలో భోగాపురం మండలం పోలిపల్లి, బసవపాలెం గ్రామాలను సందర్శించామని, ఎఫ్‌సిఓ, పాత అంగల్, 22ఎ జాబితాలను పరిశీలించారు. పలు రికార్డుల్లో భూముల వర్గీకరణలో గుర్తించిన తేడాలను గుర్తించామని వాటిని సరిచేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. జిల్లాలో సుమారు 5,700 ఎకరాలను ఫ్రీహోల్డ్ చేయడం జరిగిందని, దానిలో 191 ఎకరాలు వరకు రిజిస్ట్రేషన్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. నిబంధనల ప్రకారం ఫ్రీహోల్డ్ జరిగిందాలేదా?,రిజిస్ట్రేషన్లు సక్రమంగా జరిగాయా? లేదా అన్నది కూడా పరిశీలన జరుగుతోందని తెలిపారు. భూ సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి సుమారు 80 వినతులను స్వీకరించామని,వాటన్నింటిని పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని సిసోడియా తెలిపారు. అంతకు ముందు తహసీల్దార్ల సమీక్షలో మాట్లాడుతూ పేదలందరికి ఇల్లు పథకం కింద కేటాయించిన భూముల వివరాలను నిర్ధేశిత ప్రొఫార్మాలో సమర్పించాలని సిసోడియా ఆదేశించారు. ఈ పథకం కింద మొత్తం ఎంత భూమి కేటాయించారు. అందులో ఎంత ప్రభుత్వ భూమి, ఎంత డి పట్టాభూమి, ఎంత భూమిని కొనుగోలుచేసారు. ఎంత డబ్బు పరిహారంగా ఎంత డబ్బు చెల్లించారు. ఇళ్ళకోసం కేటాయించగా ఎంత భూమి మిగిలింది, లబ్ది దారుల అర్హత వివరాలతో సహా నిర్దేశిత ప్రొఫార్మాలో రెవెన్యూ సదస్సుల లోపల సమర్పించాలని సూచించారు. గత 5 ఏళ్ళలో 22ఎకింద నోటిఫై చేసిన భూముల వివరాలను, వెబ్‌లాండ్ మ్యూటేషన్ సేవల రిపోర్ట్‌లను మండల వారీగా పరిశీలించారు. రీ సర్వే అంశాలపై తహసీల్దార్లతో చర్చించారు.

**తహసీల్దార్ కార్యాలయాల్లో సిసిటివి కెమెరాలు ఏర్పాటు:**

సబ్ రిజిస్ట్రార్ రికార్డులలో ఉన్న వివరాలు తహసీల్దార్ రికార్డులలో ఉన్న వివరాలు ఒకటే ఉండాలన్నారు. జిల్లాలోని అన్ని రెవెన్యూ కార్యాలయాల్లో రికార్డులకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా కార్యాలయాలకు అగ్నిప్రమాదాల నుంచి రక్షణ కల్పించే విధంగా పటిష్టమైన భద్రత వ్యవస్థను ఏర్పరిచేందుకు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో సిసి టివి కెమెరాలను ఏర్పాటుచేయాలని, రాత్రి వేళల్లో కార్యాలయాల వద్ద వాచ్‌మెన్‌లను నియమించాలన్నారు. రెవెన్యూ కార్యాలయాల్లో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన భద్రత చర్యలను తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ కార్యాలయాల వద్ద అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పోలీస్ శాఖ వారితో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# చేయూత ఇవ్వండి

>> చేసారు. రాష్ట్రానికి ఆర్థిక సాయంతో సహా, రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రధాన మంత్రికి నివేదించారు. కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థిక సాయం కోరడంతో పాటు మౌలిక వసతులను కల్పించాలని తాము చేసిన విజ్ఞప్తి మేరకు నిధులు కేటాయించినందుకు సంతోషంగా ఉందని, రాష్ట్రానికి వాటితో పాటు అదనపు నిధులు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో వెనుకబడిన 8 జిల్లాలకు నిధులు కేటాయించాలని సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర పునర్ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించాలని ప్రధానితో భేటీలో చంద్రబాబు కోరారు.గత ప్రభుత్వం ఒక రకమైన ఉన్మాదంతో రాష్ట్రాన్ని నష్టాలు పాలు చేసిందన్నారు.ఆ విధ్వంసంతో రాష్ట్రం పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయంపై ప్రధాన మంత్రికి చంద్రబాబు నాయుడు సమగ్ర సమాచార నివేదికను అందించారు.ఇక్కట్లును ఎదుర్కొంటున్న తమ రాష్ట్రానికి కేంద్రమే అండగా ఉండాలన్నారు. అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని కోరారు. ప్రాజెక్టుకు సంబంధించి విదేశీ నిపుణులు అందించిన నివేదికను అనుసరించి నూతన డయాఫ్రమ్ నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కోరారు.ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి కేంద్రం,రాష్ట్రం ఉమ్మడి నిర్ణయాలను అమలు చేయాలన్నారు. అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు,కీలక రహదారుల మరమ్మత్తులు,పట్టణ,గ్రామీణ పేదల ఇళ్లు, జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి మంచినీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేసారు. రాష్ట్రంలో పోర్టుల నిర్మాణం,విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు,బోగాపురం ఎయిర్‌పోర్టు ఇతరంశాలపైన ప్రధానితో చంద్రబాబు చర్చించారు. కేంద్ర సహకారం ఉంటే ఒక నిర్దిష్ట కాలవ్యవధిలోనే రాష్ట్రానికి తిరిగి అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకుని వెళ్తామని తెలిపారు.రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఒక ఆదర్శమైన, మాదిరికరమైన దిశలో అడుగులు వేయాలనుకుంటుందని ఇందుకు అన్ని అంశాల్లోను కేంద్ర ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన ప్రధాని నరేంద్రమోడీని కోరారు.చంద్రబాబు విజ్ఞప్తులపై ప్రధాని నరేంద్రమోడీ సానుకూలరీతిలో స్పందించారని సమాచారం.కచ్చితంగా ఆంధ్రప్రదేశ్‌కు అండగా ఉంటామని ఆయన చంద్రబాబుతో వ్యాఖ్యానించారంటున్నారు. రాష్ట్ర రాజధాని పునర్ నిర్మాణం,పోలవరం ప్రాజెక్ట్‌కు ఇప్పటికి పరిస్థితులకు అనుగుణంగా నిధులు కేటాయించడం ద్వారా సహకరించాలని అభ్యర్థించారు.

ఈ నెల చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో తమ రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిధులు కేటాయించాలని కోరారు.రాష్ట్రానికి చెందిన వివిధ అంశాలను ఆయన దృష్టిలో పెట్టారు.గత ప్రభుత్వం అయిదేళ్ల పాలన కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రంగంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని వివరించారు.గత ప్రభుత్వ విధ్వంసంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రధానికి తెలిపారు.రాజధాని అమరావతి నిర్మాణాల విషయంలో గత ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో భారీ నష్టం జరిగిందని తెలిపారు.రైతులు సుదీర్ఘ ఉద్యమం రమారమీ నాలుగేళ్లు నిర్వహించారు.ఆ ప్రాంతమంతా చిట్టడవిలా మారింది,.మీ చేతులతో ఈ నగరానికి మీరు శంకుస్థాపన చేసారు.యమునానది నుంచి నీరు, పార్లమెంటు ప్రాంగణం నుంచి మట్టిని తీసుకుని వచ్చి మీరు అందజేసారు.ఆ మట్టిగుట్ట తప్ప ఇక్కడ నిర్మించిన భవనాలన్నింటిని అయిదేళ్లుగా శిథిలావస్థకు చేర్చేందుకు ప్రయత్నించారు.ఎందుకు ఈ నగరాన్ని ఇలా చేసారనే దానికి జవాబుచెప్పలేని స్థితి అప్పటి ప్రభుత్వానిదన్నారు.ఈ నగరాన్ని తిరిగి నిర్మించుకోవా లన్నారు. ఇందుకు మీ సహకారం అందించాలని ప్రధాని నరేంద్రమోడీకి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేసారు.పోలవరం ప్రాజెక్టు డయాఫ్రంవాల్ దెబ్బతింటే కనీసం రెండేళ్ల వరకు గుర్తించలేదు. ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తిగా అస్తవ్యవస్థం చేసారు.రూ.వేల కోట్లునష్టం తీసుకుని వచ్చారు.ఇప్పుడు ఇక్కడ మీ చొరవతో విదేశినిపుణులు పరిశీలన చేస్తున్నారు.డయాఫ్రం వాల్ కొత్తది నిర్మించాలంటున్నారు,ప్రాజెక్ట్ త్వరితగతిన తిరిగి నిర్మాణం జరుపుకోవడానికి,ఇప్పటికి ఈ ప్రాజెక్టు గత ప్రభుత్వం వలన కలిగిన నష్టం ఇతరంశాల విషయంలో ఒక అంచనాకు రావాల్సిన అవసరం ఉందన్నారు.ఆ దిశలో మీ సహకారం ఇప్పటి పరిస్థితుల దృష్ట్యా ప్రాజెక్టు నిర్మాణానికి,నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు నిధులు కేటాయింపు చేయాలని ప్రధాని నరేంద్రమోడీని సిఎం చంద్రబాబు కోరినట్లు సమాచారం.కేంద్రమంత్రులు కె,రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడితో పాటు పలువురు టిడిపి, బిజెపి, జనసేన ఎంపీలు చంద్రబాబు వెంట ఉన్నారు.

## అమరావతిలో జాతీయ న్యాయ వర్సిటీ ఏర్పాటు

### ముందుకొచ్చిన బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా

**విజయవాడ ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతిష్ఠాత్మక న్యాయవిశ్వవిద్యాలయం ఏర్పాటు కానుంది. జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ముందుకొచ్చింది.ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఈ విషయాన్ని "ఎక్స్" వేదికగా వెల్లడించారు. బీసీఐకీ చెందిన బీసీఐ ట్రస్ట్ పెర్ల్ ఫస్ట్ అమరావతిలో లా యూనివర్సిటీ ఏర్పాటు చేయనుంది.ఇక ఈ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు అంశం నేపథ్యంగా బీసీఐ అధ్యక్షుడు మన్నన్ కుమార్ మిశ్రాతో పాటు , కీలక సభ్యులు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో నిన్నటే వేర్వేరుగా సమావేశమయ్యారు. బీసీఐ ట్రస్ట్ ఆధ్వర్యంలో బెంగుళూరులో 1986లో నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ, 2022 లో గోవాలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఏర్పాటయ్యాయి. అవి రెండూ ప్రతిష్టాత్మక సంస్థలుగా పేరొందాయి. ఇప్పుడు అదే కోవలో అమరావతిలో బీసీఐ ట్రస్ట్ లా యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని చంద్రబాబు ఎక్స్ వేదికగా తెలిపారు. దేశంలో న్యాయ విద్యను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లే దిశగా ముందడుగు పడింది. అమరావతిలో బీసీఐ నెలకొల్పే యూనివర్సిటీలోప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆర్బిట్రేషన్ సెంటర్ కూడా ఏర్పాటవుతుంది. న్యాయ, అనుబంధ రంగాల్లో ఉన్నత విద్యావకాశాల కల్పనకు, నైపుణ్యాభివృద్ధికి అది ఎంతో దోహదం చేస్తుంది అని చంద్రబాబు పేర్కొన్నారు.



శనివారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు నాయుడు

# రాష్ట్రాభివృద్ధికి నిధులివ్వండి

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సిఎం చంద్రబాబు

### రాష్ట్రానికి రూ. 15వేల కోట్లు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపిన సిఎం

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థికంగా అండగా ఉండాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సిఎం చంద్రబాబు వినతి పత్రం అందజేసారు. ఆయన రెండురోజుల ఢిల్లీ పర్యటనల్లో భాగంగా శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, అవసరతలు,ఆయా ప్రాజెక్టు నిధులు,విభజన వాటాలు తదితరంశాలపై ఆమెకు వినతి పత్రం సమర్పించారు.ఇటీవల కేంద్రబడ్జెట్‌లో రాష్ట్రానికి రూ.15వేల కోట్లు నిధులు కేటాయించినందుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రస్తుతం ఉన్న ఆర్థిక అవసరాలను ఆమెకు వివరించారు, ఎపికి నిధుల కేటాయింపులు ఎందుకుపెంచాలో వినతి పత్రంలో సవివరంగా తెలిపినట్లు చంద్రబాబు నిర్మలా సీతారామన్‌కు తెలిపారు.పెండింగ్‌లో ఉన్న విభజన అంశాలను పరిష్కరించాలని నిర్మలా సీతారామన్ సిఎం చంద్రబాబు కోరారు. గత ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళికతో పనిచేయకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్ దారుణంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ప్రజావసరాలు తీర్చడానికి ప్రస్తుతం ఆర్థిక వనరులు లేని పరిస్థితి తలెత్తిందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా చేయూతను ఇవ్వకపోతే ఈ సవాళ్ల నుంచి బయటపడటం కష్టమని ఆర్థిక మంత్రికి సిఎం చంద్రబాబు తెలిపారు. సిఎం చంద్రబాబు విజ్ఞప్తిపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలరీతిలో స్పందించారు.వీలైనంత వరకు కేంద్రం నుంచి రాష్ట్రానికి ఆర్థిక భరోసా అందిస్తామని ఆమె వాగ్దానం చేసారు. నిర్మలా సీతారామన్‌ను సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరపున సముచితరీతిన సత్కరించి, వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందించారు. రాష్ట్రాన్ని ఆర్థిక సహకారంతో పాటు పలు రంగాల్లో కేంద్ర సహకారాన్ని అభ్యర్థించారు. సీతారామన్‌తో చంద్రబాబు నిర్వహించిన భేటీలో ఎపికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్,పలువురు ఎన్డీఏ ఎంపీలు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీకి ఆళ్లనాని రాజీనామా

>> అనుమానాలకు తావులేదన్నారు.వైఎస్సార్సీ రీజనల్ కోఆర్డినేటర్ మిధున్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని గతంలోనే తీసుకువెళ్లామని ఇందులో ఆయనకు పూర్తిగా అవగాహన ఉందన్నారు. వైఎస్సార్సీ నుండి ఇటీవల ఒక్కొక్కరు పార్టీ వీడుతున్న విషయం తెలిసిందే.నాని పార్టీకి గుడ్‌బై చెప్పడంతో ఏలూరుజిల్లాలో వైఎస్సార్సీకి భరీచేయిలేని నష్టం జరిగిందని రాజకీయ విశ్లేష కులు అంచనావేస్తున్నారు. నానిఅనుచరులు ఒక్కొక్కరిగా జనసేన లేదా తెలుగుదేశం పార్టీలలో చేరే అవకాశం ఎక్కువగా ఉందని భావిస్తున్నారు. పార్టీ ఆఫీసు స్థలం విషయంలో కొందరు చేసిన విమర్శలకు నాని నొచ్చుకొని ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామాచేయడం జరిగిందని సమాచారం.

## ఎయిర్ పోర్టులు

>> విమానాశ్రయాలు ఏర్పాటుకు గుర్తించినట్లు మంత్రి వివరించారు.ఈ విషయంలో విమానయానశాఖ,రాష్ట్ర ప్రభుత్వం కలిసి ముందుకు వెళ్తాయన్నారు.విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కొత్త ప్రాంతాల్లో భూమి, సాంకేతిక అంశాలు పరిశీలిస్తామన్నారు.పుట్టపర్తి విమానాశ్రయాన్ని ప్రభుత్వ సంస్థగా మార్చేందుకు సిఎం చంద్రబాబుతో చర్చించినట్లు తెలిపారు. ప్రైవేటు విమానాశ్రయ నిర్వహకులతో చర్చించాల్సి ఉందన్నారు. పౌర విమానయాన సంస్థగా మారిస్తే సాధారణ కార్యకలాపాలు సాగించవచ్చున్నారు.ఏపీ లాజిస్టిక్ హబ్‌గా చేయాలనేది సిఎం చంద్రబాబు ఆలోచన అన్నారు.లాజిస్టిక్ హబ్‌గా చేయడంలో విమానాశ్రయాల పాత్ర కీలకమన్నారు. తన కార్యాలయానికి వచ్చిన సిఎం చంద్రబాబును కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు సముచిత రీతిన సత్కరించారు.ఆయనకు సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరపున జ్ఞాపికను అందించారు.

## డాక్టర్ల ఆందోళన

>> వైద్యులకు,నర్సులకు రక్షణ లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేసారు.ఈ ఘటనపై సిబిఐ విచారణ జరపాలని,బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు.భారత వైద్య సంఘం పిలుపు మేరకు జరిగిన ఈ ఆందోళనకు కార్పోరేట్ ఆస్పత్రులు వైద్యులు మద్దతు ప్రకటించారు. వైద్యులు పలు నగరాల్లో కొవ్వొత్తుల ర్యాలీలు జరిపారు.

# స్తంభించిన 'వైద్యం'

>> పెంచాలని, వైద్యులపరిరక్షణ చట్టం తీసుకురావాలని, ఆసుపత్రుల్లో సెక్యూరిటీ సిబ్బందిని మరింతగా పెంచాలని డిమాండ్లుగా భారతీయ వైద్యులసంఘం (ఐఎంఎ) డిమాండ్లుగా ప్రభుత్వానికి నివేదించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా ఉన్న నాలుగు లక్షలమందికిపైగా వైద్యులేకాకుండా జూనియర్ డాక్టర్లు, ట్రైనీ డాక్టర్లు నర్సింగ్ సిబ్బంది మొత్తం ఈ సమ్మెలో పాల్గొన్నారు. ఆరురోజులుగా నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం స్పందన లేదని ఆగ్రహించిన వైద్యులు ఒకరోజు సమ్మెలోకి వెళ్లారు. ఐఎంఎ అధ్యక్షుడు ఆర్‌వి అశోకన్ మాట్లాడుతూ దేశంలోని వైద్యసేవలరంగంలో ఇదే అతిపెద్ద షట్‌డౌన్ అని వెల్లడించారు. 24గంటల నిరసనప్రదర్శన 90శాతం విజయవంతం అయిందని ఆయన అన్నారు. కాగా దేశంలోని కార్పొరేట్ ఆసుపత్రులు కూడా నిరసనలకు మద్దతుగా నిలిచారు. ప్రపంచస్థాయి వైద్యసంఘాలన్నీ కూడా మాకు మద్దతుగా నిలవడం ఈ నీచమైన చర్యపై వెల్లువెత్తిన నిరసన అని ఆయన అన్నారు. అంతేకాకుండా కేంద్రానికి సైతం లేఖరాస్తున్నామని, వెంటనే పరిష్కరించకపోతే నిరవధిక ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. ఇదిలా ఉంటే డాక్టర్ల సమ్మెతో ఢిల్లీలోని ప్రధాన ఆసుపత్రులన్నింటిలోను ఔట్‌పేషెంట్ సేవలు నిలిచిపోయాయి. జార్ఖండ్‌లో అయితే అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల్లోను బయటిపేషెంట్ సేవలు నిలిచిపోయాయి. రాంచిలో వివిధ వైద్యసంఘాలు ర్యాలీ తీసాయి. అస్సాం వైద్యకళాశాల ఆసుపత్రిలో వైద్యులు నిరసన ప్రదర్శన కొనసాగించారు. ఈశాన్యంలోనే అత్యంత పురాతన ఆసుపత్రిలో కూడా నిరసనలు మిన్నంటాయి. చెన్నైలో వైద్యులు సేవలు బాయ్‌కాట్‌చేసారు. ఔట్‌పేషెంట్ విభాగాలు మూతపడ్డాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడా ఇదేపరిస్థితికొనసాగింది. 36 గంటల షిఫ్టులు రద్దుచేయాలని, విశ్రాంతికి రక్షణపూర్వక గదులు ఉండాలని ఐఎంఎ డిమాండ్‌చేసింది. ఎక్కువ సిబ్బందిని నియమించి సిసిటివి ఫుటేజి ఉండాలని, ఆసుపత్రులనుసేఫ్‌జోన్లుగా మార్చాలని డిమాండ్‌చేసారు. ఇదిలా ఉంటే ఈ కేసు దర్యాప్తుచేపట్టిన సిబిఐ సుమారు 30 మంది అనుమానితులను గుర్తించింది. వారందరినీ ప్రశ్నించడం ప్రారంభించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోను వైద్యులు ఈనిరసన ప్రదర్శనల్లో పాల్గొన్నారు ఒకరోజు సమ్మెలో కూడా పాల్గొనడంతో దేశం మొత్తం ఔట్‌పేషెంట్ సేవలు నిలిచిపోయాయి.

**సమ్మెవిరమించాలని కేంద్రం విజ్ఞప్తి**

వైద్యుల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీని ఏర్పాటుచేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. నిరసన చేపట్టిన వైద్యులు తక్షణమే సమ్మె నిలిపివేయాలని కేంద్రం కోరింది. దేశంలో సీజనల్ వ్యాధులు డెంగీ, మలేరియా వంటివి ప్రబలుతున్న నేపథ్యంలోప్రజారోగ్యం దృష్టిలో పెట్టుకుని వెంటనే విధుల్లోకి చేరాలని కోరింది. తాము ఏర్పాటుచేసే కమిటీకి వైద్యవృత్తిలో వైద్యుల భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరింది.

**హత్యా చారంపై పోలీస్‌ప్రకటన**

వైద్యురాలి పోస్టుమార్టం మొత్తం మెజిస్ట్రేట్ సమక్షంలోజరిగిందని, వీడియోతీసారని, ఆమె శరీరంలో ఎక్కడా ఎముకలు విరిగినట్లు లేవని ఒకదశలో సామూహిక అత్యాచారం అన్నవార్తలు వచ్చాయని, ఆమెశరీరంలో 150 మిల్లీగ్రాముల వీర్యం ఉన్నట్లు పోస్టుమార్టంలో గుర్తించారని కూడా ప్రచారంచేసారని, ఆమె తల్లితండ్రులు కోర్టులో వేసిన పిటిషనే ఈ సమాచారానికి మూలం అని కూడా వార్తలు వచ్చాయని కోల్‌కత్తా పోలీస్ చీఫ్ వినీత్‌గోయల్ ప్రస్తావించారు. ఇలాంటి సమాచారం ఎక్కడ దొరుకుతున్నదో తెలియదని, పోస్టుమార్టం రిపోర్టులో ఇలాంటివేమీ లేవని గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించవద్దని ఆయన కోరారు. మృతికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదురాకపోతే అసహజమరణంగానే నమోదుచేస్తారన్నారు. ఫిర్యాదు, పోస్టుమార్టం నివేదిక ఆధారంగా హత్యా, ఆత్మహత్యా అనేది నిర్ధారిస్తారని పోలీస్ చీఫ్ వెల్లడించారు. ఒక్క వలంటీర్‌పేరుమినహా ఇప్పటివరకూ ఏ ఏజెన్సీ కూడా ఇతర అనుమానితులపేర్లు రికార్డుల్లో చేర్చలేదని, పెద్ద వ్యక్తుల ప్రమేయం అంటూ ప్రచారం వస్తున్నదని అంతా పుకార్లేనని ఆయన అసహనం వ్యక్తంచేసారు.

### వారం - వర్జ్యం

తేదీ : 18-08-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి రా.3.05,
ఉత్తరాషాఢ ఉ.10.14,
వర్జ్యం మ.1.53-3.21
దు.ఉ.4.54-5.45,
శుభసమయం : ఉ.4.20-5.00,
సా.6.35-7.00
రాహుకాలం - సా.4.30-6.00

### వార్తాఫలం

**మేషం :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**వృషభం :** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మిథునం:** రుణబాధలు తొలగుతాయి. ప్రత్యర్థులపై పట్టు సాధిస్తారు. వస్తు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** బంధువుల తాకిడి పెరుగును. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. కాంట్రాక్టుల కోసం శ్రమపడాలి. వస్త్రాలు కొనుగోలు.

**కన్య :** గృహనిర్మాణ ఆలోచనలు అమలు చేస్తారు. ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. సోదరుల కలయిక.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** ఇంటాబయటా మీదే పైచేయిగా వుంటుంది. ఎదురు చూడని అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** సన్నిహితులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** జీవిత భాగస్వామి నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. అనుకున్నది సాధిస్తారు.

**మీనం :** పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND

Results of 17/08/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 258682
2nd Prize Rs.7000/- 56533
3rd Prize Rs.3500/-
02431 03983 38266 43391 47129
50146 51931 52109 61700 70255
4th Prize Rs.200/-
0937 0971 1209 3972 5170
6049 6869 8387 8579 8633
5th Prize Rs.100/-
0413 0968 2201 2473 2608
6603 7961 8430 8454 9857
6th Prize Rs.50/-
0141 1646 2879 4901 7373 8776
0180 1675 2924 4945 7424 8780
0186 1697 2948 5312 7448 8937
0217 1704 3053 5480 7509 8941
0263 1738 3212 5926 7662 9135
0272 1829 3258 6066 7705 9184
0291 1858 3350 6124 7706 9234
0321 1916 3474 6310 7735 9265
0385 2014 3491 6481 7747 9319
0504 2078 3707 6486 8292 9376
0661 2126 3918 6575 8381 9661
0875 2150 4019 6641 8398 9696
0927 2274 4464 6719 8528 9727
1213 2292 4494 6784 8602 9810
1235 2566 4528 6830 8619 9877
1371 2403 4576 7046 8624
1542 2406 4847 7185 8627

**SINGAM SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 793877
2nd Prize Rs.7000/- 44551
3rd Prize Rs.3500/-
06556 08474 08898 08999 12964
24050 34354 46445 60937 91403
4th Prize Rs.200/-
0446 2360 2436 4088 4623
4837 6332 7031 7136 8909
5th Prize Rs.100/-
0624 0804 1145 1628 3038
3355 4498 5523 8744 8816
6th Prize Rs.50/-
0188 2578 3567 5214 6836 8686
0286 2593 3661 5297 6957 8746
0430 2619 3701 5475 6970 8837
0438 2631 3786 5480 7051 8960
0442 2821 3878 5584 7074 8981
0896 2864 4082 5613 7107 9032
1104 2881 4271 5867 7130 9035
1114 3051 4544 5987 7179 9109
1163 3185 4625 6032 7251 9416
1180 3307 4686 6299 7336 9600
1681 3294 4700 6315 7392 9640
1739 3314 4896 6335 7453 9688
1822 3319 4959 6344 7786 9707
1845 3322 5027 6640 7842 9736
2233 3373 5032 6685 8295 9903
2478 3451 5099 6700 8331
2560 3566 5196 6829 8592

**KUIL SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 133999
2nd Prize Rs.7000/- 32821
3rd Prize Rs.3500/-
05656 09486 14038 24029 39619
57643 65259 66913 89445 91752
4th Prize Rs.200/-
1378 2690 3210 3862 5738
5850 6485 7869 8435 9174
5th Prize Rs.100/-
0544 2026 2783 3149 4027
6852 7282 8598 9419 9939
6th Prize Rs.50/-
0059 1521 3332 5209 7018 8337
0106 1635 3401 5295 7056 8516
0153 1900 3441 5357 7120 8713
0234 1993 3475 5436 7141 8766
0345 2018 3485 5663 7277 8867
0380 2039 3915 5737 7322 8871
0438 2137 4024 5860 7360 9241
0463 2172 4119 5927 7464 9251
0747 2196 4150 5986 7560 9342
0830 2294 4187 6063 7714 9369
0879 2328 4266 6166 7725 9500
0909 2458 4295 6416 7790 9573
1089 2583 4390 6428 7970 9635
1110 3021 4416 6519 8036 9956
1220 3040 4794 6728 8056 9972
1371 3089 4833 6741 8170
1383 3329 5067 6873 8250

**ROSA SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 451905
2nd Prize Rs.7000/- 03127
3rd Prize Rs.3500/-
06716 15139 27976 31111 32492
58868 60404 64951 75692 92650
4th Prize Rs.200/-
0383 1429 3322 3907 5668
7069 7753 9050 9589 9735
5th Prize Rs.100/-
0658 1447 2092 4168 4382
5024 6986 8016 9463 9909
6th Prize Rs.50/-
0009 2516 3632 4810 6215 7621
0101 2763 3634 4811 6295 7908
0162 2838 3831 4903 6316 7952
0190 3014 3979 4953 6326 8314
0203 3040 3987 4960 6368 8349
0290 3125 3999 4984 6385 8486
0639 3147 4053 5052 6551 8525
0905 3148 4060 5070 6789 8706
0938 3260 4072 5331 7072 9047
1071 3272 4208 5542 7110 9290
1259 3273 4223 5637 7241 9547
1321 3338 4433 5738 7312 9785
1427 3362 4531 5910 7409 9805
1453 3457 4653 5973 7447 9860
1657 3527 4670 5992 7485 9873
1779 3553 4699 6059 7582
2301 3606 4738 6091 7607

**KUMARAN SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 777447
2nd Prize Rs.7000/- 84155
3rd Prize Rs.3500/-
03061 07820 12428 38518 55050
70412 86366 88770 92928 98932
4th Prize Rs.200/-
0295 3040 4426 4593 5881
6076 6401 7310 8243 9166
5th Prize Rs.100/-
0609 1312 1898 2649 2799
3102 4060 4222 8541 9587
6th Prize Rs.50/-
0199 2302 3852 5550 6711 8484
0265 2339 3938 5629 6787 8554
0419 2376 4122 5634 6822 8652
0523 2430 4231 5722 6836 8656
0557 2469 4477 5764 6919 8743
0596 2573 4561 5776 7189 8844
0619 2599 4564 5840 7320 9301
0759 2709 4900 5880 7363 9326
0817 3254 4964 6089 7425 9360
0866 3299 4985 6129 7478 9438
1313 3309 5007 6209 7514 9495
1330 3311 5020 6309 7749 9521
1482 3325 5145 6397 7975 9842
1602 3355 5332 6429 7976 9862
2101 3593 5353 6554 8116 9982
2120 3636 5371 6656 8410
2128 3810 5460 6685 8455

**VISHNU SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 772983
2nd Prize Rs.7000/- 53338
3rd Prize Rs.3500/-
06720 14829 19232 30621 33119
52782 53743 54764 60527 85983
4th Prize Rs.200/-
0323 0751 0759 1055 2020
2808 3035 4783 6573 6710
5th Prize Rs.100/-
0325 1972 2209 2380 4919
6775 8387 8954 9347 9771
6th Prize Rs.50/-
0007 1723 3877 5251 6590 8619
0012 1728 4185 5317 6799 8658
0172 1935 4263 5462 6827 8758
0178 1965 4270 5676 6860 8805
0213 2011 4296 5691 7172 8817
0246 2144 4316 5741 7264 9012
[illegible] 9267
0482 2493 4348 5804 7414 9384
0499 2742 4416 5956 7668 9443
0919 3001 4762 6037 7723 9530
0960 3050 4811 6149 7794 9656
1029 3057 4847 6176 7828 9742
1073 3087 4884 6243 7884 9798
1103 3363 4914 6329 7892 9963
1345 3517 5077 6466 8064 9995
1471 3546 5152 6472 8087
1519 3602 5200 6572 8127

## THE GOVERNMENT OF BODOLAND

Results of 17/08/2024
M.R.P. ₹.2/-

**DEAR SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 243136
2nd Prize Rs.7000/- 65385
3rd Prize Rs.3500/-
07632 10760 21266 46439 50721
51892 66990 68083 77169 98821
4th Prize Rs.200/-
1575 2084 2607 3597 3605
3693 4252 6025 7528 9539
5th Prize Rs.100/-
0026 0242 0920 2874 4607
5312 6024 6299 9253 9921
6th Prize Rs.50/-
0140 1751 3161 5353 7241 8826
0206 1868 3169 5440 7263 9070
0279 2028 3347 5548 7321 9210
0291 2222 3614 5617 7401 9286
0336 2356 3639 5802 7490 9344
0432 2359 3862 5885 7677 9346
0455 2805 4199 6119 7895 9370
0625 2812 4343 6213 7938 9381
0658 2936 4518 6266 7947 9569
0764 3044 4722 6474 8087 9619
0821 3052 4723 6495 8217 9667
0831 3060 5066 6609 8622 9717
0913 3123 5131 6673 8692 9726
0936 3141 5153 6856 8704 9870
1029 3153 5162 6883 8756
1668 3157 5170 7078 8807

**THANGAM SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 824812
2nd Prize Rs.7000/- 74258
3rd Prize Rs.3500/-
18734 20577 21491 30659 55143
66998 76664 91933 95040 99800
4th Prize Rs.200/-
0742 1241 2024 3460 5041
5657 6297 7312 8749 8970
5th Prize Rs.100/-
1763 2185 2347 4549 4683
5943 6911 7270 7804 9697
6th Prize Rs.50/-
0307 2019 4327 5877 7342 8447
0339 2239 4337 5990 7347 8615
0642 2243 4342 6162 7387 8620
0754 2407 4414 6202 7422 8781
0769 2410 4548 6361 7488 8786
0861 2730 4645 6448 7601 8848
0916 2751 4733 6453 7709 9120
1129 2897 4835 6587 7735 9180
1250 3122 4993 6653 7761 9274
1374 3298 5025 6838 7762 9506
1437 3298 5059 6848 7816 9519
1570 3313 5060 6890 7850 9576
1604 3353 5231 7080 7882 9578
1646 3557 5244 7086 8100 9699
1673 3784 5444 7169 8175 9847
1737 4275 5568 7230 8241
1858 4294 5817 7301 8348

**ABBLE SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 551826
2nd Prize Rs.7000/- 31197
3rd Prize Rs.3500/-
17723 20113 30449 45879 72591
73408 85768 86661 93385 98004
4th Prize Rs.200/-
0104 0191 0531 0921 3575
5178 8025 9211 9765 9977
5th Prize Rs.100/-
1267 1373 3700 3741 4750
5363 5719 6345 7318 8567
6th Prize Rs.50/-
0037 1311 3374 5362 6704 8601
0065 1629 3397 5442 6742 8610
0089 1655 3435 5508 6911 8654
0097 1808 3461 5609 7149 8790
0103 1885 3636 5661 7151 8848
0169 2004 3920 5724 7188 8992
0215 2154 4046 5831 7224 9050
0385 2163 4057 5846 7250 9104
0460 2375 4071 5923 7352 9334
0489 2379 4096 5978 7382 9397
0556 2586 4192 6049 7402 9479
0685 3074 4202 6129 7474 9623
0711 3174 4463 6263 7518 9833
0818 3249 4655 6432 7713 9840
0979 3259 4777 6464 7800 9845
1237 3298 5008 6582 8136
1292 3323 5140 6659 8416

**NALLANERAM SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 838267
2nd Prize Rs.7000/- 69902
3rd Prize Rs.3500/-
10188 17441 47092 52474 56988
59930 62851 83748 94401 96593
4th Prize Rs.200/-
0183 0184 0247 3544 5390
5419 6563 9151 9446 9991
5th Prize Rs.100/-
0875 0922 1121 1552 2230
2291 3990 7331 9193 9429
6th Prize Rs.50/-
0036 1450 3210 5038 7255 8455
0272 1528 3241 5357 7277 8561
0279 1539 3283 5401 7326 8728
0337 1759 3418 5497 7458 8733
0400 1964 3443 5655 7471 8793
0460 2209 3445 5663 7517 8874
0738 2260 3458 6185 7560 9138
0799 2279 3613 6259 7628 9288
0811 2418 3763 6270 7649 9294
0815 2459 3776 6276 7687 9359
0846 2641 4047 6395 8075 9548
0871 2703 4343 6547 8155 9691
0880 2786 4446 6724 8246 9708
1016 2892 4466 6732 8247 9786
1197 2968 4574 6793 8307 9981
1224 2977 4749 6871 8398
1435 3118 5035 7212 8420

**SWARNALAXMI SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 347668
2nd Prize Rs.7000/- 93882
3rd Prize Rs.3500/-
14591 25707 36465 36811 47942
58235 58694 69454 71210 93103
4th Prize Rs.200/-
0381 2738 3977 4444 4596
4793 5512 6600 8086 8503
5th Prize Rs.100/-
0922 1387 1647 1670 3439
3590 4298 5277 9444 9722
6th Prize Rs.50/-
0000 1514 3016 4838 6673 8237
0068 1572 3163 4921 6769 8238
0120 1720 3196 5068 6794 8283
0238 1775 3204 5160 6816 8489
0402 2093 3315 5336 6910 8508
0437 2277 3338 5593 7125 8736
0673 2337 3483 5744 7314 8845
0937 2473 3506 5753 7497 8866
0952 2519 3511 5972 7504 9277
1032 2528 3515 6036 7509 9416
1193 2537 3600 6045 7633 9488
1237 2683 3614 6196 7766 9616
1280 2767 3901 6249 7820 9933
1366 2818 4237 6263 7842 9948
1419 2876 4437 6330 7892 9996
1463 2912 4569 6578 8135
1492 3011 4595 6641 8198

**LION SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 135800
2nd Prize Rs.7000/- 57630
3rd Prize Rs.3500/-
13386 24852 35419 46205 57376
68406 68749 79836 81880 92843
4th Prize Rs.200/-
0373 0392 1683 1975 4052
5015 5435 6906 7125 8000
5th Prize Rs.100/-
0171 2119 3056 3151 3472
3917 6942 7680 8441 8488
6th Prize Rs.50/-
0034 1451 2581 4223 6433 8203
0053 1622 2600 4268 6464 8241
0201 1729 2730 4309 6513 8392
0297 1746 2753 4565 6653 8424
0529 1796 2788 4566 6739 8709
0546 1838 2824 4711 6880 8846
0632 2006 3007 4967 7167 8886
0693 2010 3009 5030 7182 9161
0702 2126 3198 5121 7358 9194
0843 2140 3244 5404 7401 9267
0849 2141 3398 5699 7554 9296
0854 2182 3528 5985 7676 9599
1019 2183 3746 6013 7933 9877
1052 2243 3908 6074 8026 9882
1142 2312 4061 6151 8032 9946
1180 2386 4068 6357 8180
1215 2523 4161 6407 8190

# 12 మంది నాన్ క్యాడర్ ఎస్పీలకు స్థానచలనం

**విజయవాడ ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 12 మంది నాన్ క్యాడర్ ఎస్పీలు, 49 మంది అదనపు ఎస్పీలను ప్రభుత్వం బదిలీ చేసింది. వారిలో ఐదుగురు నాన్ క్యాడర్ ఎస్పీలు, 15 మంది అదనపు ఎస్పీలను వారు పనిచేస్తున్న చోట నుంచి స్థానచలనం కలిగించి , ఎక్కడా పోస్టింగు ఇవ్వలేదు. వీరందర్నీ డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు హోం శాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఇందుకు సంబందించి రెండు వేర్వేరు ఉత్తర్వులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఫిర్యాదులున్న నిఘా విభాగం ఎస్పీ ఆనందరెడ్డిని అక్కడి నుంచి బదిలీ చేసి డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని తాజా ఉత్తర్వులో ఆదేశించారు. విజయవాడ శ్రీకాకుళం ఆర్వీఈఓ లు కరీముల్లా షరీఫ్, ఎ.సురేష్‌బాబు, విశాఖపట్నం క్రైమ్స్ డీసీపీ పి.వెంకటరత్నం, నిఘా విభాగం ఎస్పీ బి.లక్ష్మీనారాయణలకూ పోస్టింగు ఇవ్వలేదు. వీరిని కూడా డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని పేర్కొన్నారు. గుంటూరు ఆర్వీఈఓ కె.ఈశ్వరరావు, నిఘా విభాగం ఎస్పీ కె.కృష్ణ ప్రసన్న, ఎన్.శ్రీదేవిరావులను సీఐడీలో ఎస్పీలుగా నియమించారు. నిఘా విభాగం ఎస్పీ కె.లతామాదురిని విశాఖపట్నం క్రైమ్స్ డీసీపీగా, మెరైన్ విభాగం ఎస్పీ ఎం.రజనిని ఏసీబీ ఎస్పీగా నియమించారు. ఎర్రచందనం కార్యదళం ఎస్పీ పి.శ్రీనివాస్‌ను అప్పాలో, నిఘా విభాగం ఎస్పీ డా.కె.వి శ్రీనివాసరావును పీటీపీ ఒంగోలులో ఎస్పీలుగా నియమించారు. అదనపు ఎస్పీలు ఎల్.అజయ్ ప్రసాద్, ఎస్.అరిపుల్లా, ఎం.చిదానందరెడ్డి, కె.ఈశ్వర్‌రెడ్డి డి.గంగాధరం, వి.గోపాలకృష్ణ టి.కనకరాజు, ఎస్.ఖదీర్‌బాషా, కె.కుమార్, షేక్ మౌసమ్ భాషా సి.నరేంద్రనాథరెడ్డి, సీహెచ్ పాపారావు, ఎన్.పూజిత, జి.స్వరూపారాణి ఆర్.విజయ్‌భాస్కరరెడ్డిలను పోలీసు ప్రధాన కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. మిగతావారిని ఏసీబీ, విజిలెన్స్ అదనపు ఎస్పీలుగా వివిధ జిల్లాల్లో శాంతిభద్రతలు, పరిపాలన విభాగం అదనపు ఎస్పీలుగా నియమించారు.



సంగమ ప్రాంతం ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలిస్తున్న కలెక్టర్ సృజన

# ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా సంగమ ప్రాంతం

## - దసరా నాటికి నవహారతులు : కలెక్టర్ సృజన

ఇంద్రకీలాద్రి, ఆగస్టు 17, ప్రభాత'వార్త' : దసరా ఉత్సవాలనాటికి ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా పవిత్ర సంగమ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ జి సృజన అన్నారు. శనివారం కలెక్టర్ పవిత్ర సంగమ ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పవిత్ర సంగమ ప్రాంతాన్ని ఆధ్యాత్మి పవిత్ర కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. నవహారతులిచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆలయాధికారులు, ఇరిగేషన్, సిఆర్‌డిఏ, ఆర్‌అండ్‌బి, ట్రాన్స్‌కో, పోలీస్ తదితర శాఖాధికారులు సమనమన్వయంతో పనులు నిర్వహించి దసరా ఉత్సవాల నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలనా న్నరు. కార్యక్రమంలో జాయింట్‌కలెక్టర్ నిధి మీనా, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారావు, దేవస్థానం ఎఇ ఎల్‌రమ, కొండపల్లి మునిసిపల్‌కమీషనర్ బి రమ్యకీర్తన, సిఆర్‌డిఏ సిఇ శివప్రసాదరాజు, ఏపి టూరిజం జిఎం పి నాగేశ్వరరావు, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ రామకృష్ణ నాయక్, ఏపిసిపిడిసిఎల్ ఇఇ జిబి శ్రీనివాసరావు, ఆర్‌అండ్‌బి ఎస్ఇ వికె విజయశ్రీ, మత్స్యశాఖ అధికారి వి పెద్దిబాబు, అలేఖ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**- దుర్గమ్మసేవలో హైకోర్టు న్యాయమూర్తి** : దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం కిరణ్మయి కుటుంబసభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. అనంతరం వారు శ్రీ అమ్మవారి పంచహారతుల కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి, అనంతరం ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మ వారి చిత్రపటం , ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- వేదోక్తంగా పవిత్రోత్సవాలు:** దుర్గమ్మ ఆలయంలో శనివారం అంకురార్పణతో ప్రారంభమయ్యాయి. సాయంత్రం 4 గంటలకు ఉదక శాంతి పూజలు, నిర్వహించారు. 18వ తేదీ శ్రావణ శుద్ధ చతుర్దశి నాడు ఉదయం మూడు గంటలకు సుప్రభాతం, స్నపనాభిషేకం, అనంతరం పవిత్ర మాల ధారణ జరుగుతాయని తదుపరి ఉదయం 9 గంటలకు సర్వదర్శనం ప్రారంభిస్తామన్నారు. 18 ఆదివారం ఉదయం 9 నుండి గణపతిపూజ, మండపారాధన, అగ్నిప్రతిష్టాపన, సర్వప్రాయశ్చిత్తవిధి తత్తత్ దేవతారాధన, సాయంత్రం 4 గంటలకు మూలమంత్ర హవనములు, వేదపారాయణలు, హారతి, మంత్రపుష్పం, 19వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు మండపారాధన, సర్వప్రాయశ్చిత్తవిధి, తత్తత్ దేవతారాధన, సాయంత్రం 4 గంటలకు మూలమంత్ర హవనములు, వేదపారాయణలు, హారతి, మంత్రపుష్పము, 20 వ తేదీ మంగళవారం కూష్మాండబలి, 10.30 గంటలకు పూర్ణాహుతి, కలశోద్వాశన, మార్జన, మహదాశీర్వచనము తో కార్యక్రమం పరిపూర్ణమవుతుందన్నారు.

అలాగే 18 ఉదయం 3గంటలకు స్నపనాభిషేకం అనంతరం ఉదయం 9 గంటలకు భక్తులకు సర్వదర్శనం వుంటుందన్నారు. ఈ పవిత్రోత్సవాల సందర్భంగా ఈనెల 18 నుండి 20 వరకు 3రోజులు అన్ని ఆర్జితసేవలను నిలిపివేస్తున్నామన్నారు. శ్రీ అమ్మవారికి పరోక్షంగా ఈ సేవలను అర్చకులు నిర్వహిస్తారన్నారు.



నృత్యనీరాజనంతో అలరిస్తున్న కళాకారులు

# తుంగభద్ర డ్యామ్‌లో స్టాప్‌లాగ్ గేట్ అమరికపై చంద్రబాబు అభినందనలు

**విజయవాడ ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తుంగభద్ర డ్యామ్‌లో కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో స్టాఫ్ లాగ్ గేట్ అమరిక ప్రక్రియ విజయవంతం అవ్వడంపై సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. 6 రోజుల క్రితం ప్రాజెక్టు గేటు కొట్టుకుపోవడంతో అనివార్యంగా డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయాల్సి వచ్చింది. డ్యామ్ నుంచి దాదాపు 60 టిఎంసి నీటిని విడుదల చేస్తే తప్ప స్టాప్ లాగ్ గేట్ అమర్చడం సాధ్యం కాని పరిస్థితిలో అధికారులు అత్యంత సమర్థవంతంగా పనిచేసి నీటి ప్రవాహం ఉదృతంగా ఉన్న సమయంలో స్టాప్ లాగ్ గేట్ అమరిక ప్రక్రియ ప్రారంభించారు. ఎపికి చెందిన రిటైర్డ్ అధికారి కన్నయ్య నాయుడు నేతృత్వంలో యుద్ధ ప్రాతిపదికన గేట్లు డిజైన్లు చేయించి పనులు మొదలు పెట్టారు. మూడు భాగాలుగా చేపట్లే ఈ ప్రక్రియలో మొదటి భాగాన్ని విజయవంతంగా కొద్ది సేపటి క్రితం పూర్తి చేశారు. గేటు అమరిక విషయంలో ఎపి ప్రభుత్వం కర్నాటల ప్రభుత్వానికి అవసరమైన సాయాన్ని అందించింది. గేట్ అమరిక పరిణామాలను అనంతరపురం జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. తీవ్ర ప్రతికూల పరిస్థితులు



ఉన్నా, నీటి ప్రవాహం ఉన్న సమయంలో స్టాప్ లాగ్ గేటు విజయవంతంగా అమర్చడాన్ని చంద్రబాబు అభినందించారు. సమిష్టి కృషితో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని సిఎం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయిన సిబ్బంది, కార్మికులు , అధికారులకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. విపత్తు సమయంలో ముందుకు వచ్చి పనిచేసిన రిటైర్డ్ అధికారి కన్నయ్య నాయుడుకు సిఎం ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. పని మొత్తం పూర్తి అయ్యేవరకు సమన్వయంతో పనిచేసి సమస్యను పూర్తిగా అధిగమించాలని రాష్ట్ర అధికారులు, మంత్రులకు సిఎం సూచించారు.

# శివయ్య సన్నిధిలో శనిత్రయోదశి పూజలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం శనిత్రయోదశి సందర్భంగా భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక శనివారం సందర్భంగా శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. శని త్రయోదశి స ందర్భంగా శనీశ్వరునికి విశేష పూజలు, అభిషేకాలు జరిపించారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. శ్రీకాళ హస్తీశ్వ రాలయంలో వెలసిన అభయ వెంకటేశ్వరునికి ప్రత్యేక అలంకారాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహు కేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది. కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డిఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఓ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్‌లు ఇఓ ఆదేశాలతో పరుగులు తీసారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తు లకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోప తండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న 'దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్త జనంతో కిటకిట లాడింది'.

# పోలవరం ప్రాజెక్టుపై విపక్షం విషప్రచారం

## - మంత్రి నిమ్మల రామానాయుడు



**విజయవాడ ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు విషయంలో విపక్షం వైకాంగ్రెస్ పార్టీ విష ప్రచారం చేస్తోందని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. డయాఫ్రం వాల్‌పై నివేదిక రాకముందే లేనిపోని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఢిల్లీ వెళ్లిన నిమ్మల అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇకనైనా జగన్ వైఖరి మరాకుంటే సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతారని హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. పోలవరం డయాఫ్రం వాల్‌పై నివేదిక రాకముందే లేనిపోని అబద్దాలు చెబుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు కూడా వైకాపా నేతలు అవే అబద్దాలు చెప్పారు. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధులను దారి మళ్లించిన వైకాపా నేతలకు ఆ ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత లేదు. ఒక అబద్ధాన్ని పదే పదే చెప్పి నిజమని నమ్మించాలన్న భ్రమలో వైకాపా ఉంది అని నిమ్మల అన్నారు. డిజైన్ మార్పులతో పోలవరం కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. నిన్న కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్‌ను కలిసినప్పుడు ఇదే విషయం ప్రస్తావించినట్లు తెలిపారు. గతంలో ఈ వాల్‌ను నిర్మించిన సంస్థకే మళ్ళీ కాంట్రాక్టు ఇచ్చే ఆలోచన జరిగిందన్నారు, పనిచేస్తున్న సంస్థకే నిర్మాణం ఇవ్వాలని కేంద్రమంత్రి పాటిల్ అభిప్రాయపడ్డారన్నారు. పోలవరం త్వరితగతిన నిర్మించేందుకు కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు.



# మతిస్థిమితం కోల్పోయిన బండి సంజయ్

## ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎలా ఉండాలో చంద్రబాబు, మమత దగ్గర నేర్చుకోండి

## ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** బండి సంజయ్ కేంద్ర మంత్రి అయ్యాడు గానీ మతిస్థిమితం లేకుండా లేకుండా మాట్లాడుతున్నారని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో వారు మాట్లాడుతూ కెటిఆర్‌కు చేతనైతే బిఆర్ఎస్ కాంగ్రెస్‌లో విలీనమవుతుందని అంటున్న బండి సంజయ్‌కు సమా ధానం చెప్పాలి అని అంటున్నారు. ప్రజల సంక్షేమం పట్ల కెటిఆర్‌కు పట్టట్లేదు అని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. 22,37,848మంది రైతులకు 17వేల కోట్లరూపాయలు రుణమాఫీ చేసిందని కెటిఆర్ ఒప్పుకున్నాడని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాజీనామాచేయాలని హరీశ్‌రావును అడిగితే నాటకాలాడు తున్నారని కిరణ్ విమర్శించారు. రాష్ట్రం నెత్తిమీద రూ.7లక్షల కోట్ల అప్పుల భారం మోపారన్నారు. ప్రతిపక్షంలో ఎలా ఉండాలో టిడిపి చంద్రబాబు, మమతాబెనర్జీ,డిఎంకె జెడియుల వద్ద నేర్చుకోవాలని సూచించారు. సిఎం అమెరికా పర్యటనకు వెళ్తే మీ పైశాచిక ఆనందం ఏంటో అర్థం కావడంలేదని ఆయన మండిపడ్డారు. సిఎం కుటుంబసభ్యుల ప్రైవేట్ టూర్‌ను కూడా బిఆర్ఎస్ సామాజిక మాధ్యమాలు టార్గెట్ చేస్తున్నాయని అన్నారు.



వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం ఇస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

# ఎంబిబిఎస్ కౌన్సెలింగ్‌లో అక్రమాలను సరిదిద్దండి

## మంత్రి దామోదర రాజనర్సింహకు ఎంపి. ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, ఆగస్టు 17,ప్రభాతవార్త:** ఎంబిబిఎస్-బిడిఎస్ కౌన్సిలింగ్‌లో ఎస్సీ,ఎస్టీ,బిసి రిజర్వేషన్లల అమలులో అ్రమాలు జరిగాయని జివో 550ని సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల 300మంది ఎస్సీ,ఎస్టీ,బిసి విద్యార్థులకు ఎంబిబిఎస్ సీట్లు దక్కకుండా పోయాయని దీనిపై ఉన్నతస్థాయి కమిటీ వేసి విచారణ చేయాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం రాష్ట్ర సచివాలయంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మాను కలిసి పలుఅంశాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బిసిలకు మెడిసిన్

,ఎంసెట్‌లలో అన్యాయం జరుగుతందని బిసిసంక్షేమసంఘం చాలాఏళ్లుగా హైకోర్టు, సుప్రీంకోర్టులో పోరాటం చేస్తే చివరకు జివోనెం 550ని ప్రభుత్వం జారీ చేసిందన్నారు. గత 19ఏళ్లుగా జివో ప్రకారమే మెడిసిన్, ఇంజనీరింగ్ , పిజి అడ్మిషన్లు జరిపారన్నారు. కానీ హెల్త్‌యూనివర్సిటీల్లో జీవో 550ని అమలు చేస్తున్నట్లు నటిస్తూ దానికి తూట్లు పొడుస్తున్నారన్నారు.

ఎక్కువ మార్కులు ఉండి ఓపెన్ కాంపిటీషన్‌లో వచ్చే అభ్యర్థులు రిజర్వేషన్ కింద లెక్కించరాదని ఇది రిజర్వేషన్ల స్ఫూర్తికి విరుద్ధమన్నారు. అలాగే ఓపెన్ కాంపిటీషన్‌లో వచ్చి అభ్యర్థికి కాలేజీ ఆప్షన్ మార్చుకుని ఇంకొక కాలేజీకి వెళ్తే ఆసీటును ఆదే కేటగిరికి చెందిన అభ్యర్థికి ఇవ్వాలని జీవో పేర్కొన్నారని సుప్రీంకోర్టు సైతం అదే చెప్పిందన్నారు.

# సిద్దిపేటలో ఫ్లెక్సీల చించివేత

## కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణుల పోటాపోటీ నిరసనలు

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి కాంగ్రెస్ యత్నం..ఒక్కసారి తీవ్రఉద్రిక్తత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిఎం రేవంత్‌రెడ్డి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే రాజీనామా చేయాలని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పలు ప్రధాన కూడలిలలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తీవ్రఉద్రికత్తకు దారి తీశాయి. ఇటు కాంగ్రెస్ అటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసనలతో సిద్దిపేట దద్ద రిల్లింది. హరీశ్‌రావు రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను బిఆర్ఎస్ శ్రేణులు తొలిగించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని హరీశ్‌రావు, మాజీ సిఎం కెసిఆర్ ఫ్లెక్సీని చించివేశారు. దీంతో సిద్దిపేట జిల్లా కేంద్రంలో శనివారం రెండు పార్టీల నిరసనలతో ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్**

సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని హరీశ్‌రావు, మాజీ సిఎం కెసిఆర్ ఫ్లెక్సీని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చించి వేడయంతో బిఅర్ఎస్ శ్రేణులు శనివారం భారీగా క్యాంపు కార్యాలయానికి తరలి వచ్చారు. నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీగా తరలివెళ్లి పాతబస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పోలీసులు ఆందోళన కారుల వద్దకు చేరుకొని అదుపులోకి తీసుకున్నారు.



బిఆర్ఎస్ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

**క్యాంపు కార్యాలయానికి ముట్టడికి కాంగ్రెస్ యత్నం**

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో బిజెఆర్ చౌరస్తా నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడానికి ర్యాలీగా బయలు దేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడానికి ప్రయత్నించగా పోలీసు అడ్డుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్త క్యాంపు కార్యాలయంలోకి చొచ్చుకెళ్లగా బిఆర్ఎస్ శ్రేణులు చితక బాదారు. దీంతో ఒక్కసారి క్యాంపు కార్యాలయం వద్ద తీవ్రఉద్రిక్తతకు దారితీసింది.

# వికారాబాద్ పోలీసులకు చిక్కిన షికారి గ్యాంగ్ ముఠా

## 7 తులాల బంగారం, రూ.1.20 లక్షల నగదు స్వాధీనం: జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** వీరు పేరుమోసిన షికారి గ్యాంగ్ అంతర్రాష్ట్ర ముఠా దొంగలు. తాళంవేసి ఉన్న ఇళ్లను ప్రధాన లక్ష్యంగా చేసుకొని దొంగ తనాలకు పాల్పడుతుంటారు. ఈ ముఠాకు చెందిన వీరిని వికారాబాద్ జిల్లా పోలీసులు మహారాష్ట్ర పుణేలో పట్టుకుని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ నారాయణరెడ్డి శనివారం మీడియాకు వివరాలు వెల్లడించారు. గత జూన్ 30న పరిగిలోని టీచర్స్ కాలనీలో ఐదు ఇళ్లలో వరసగా దొంగతనాలు జరిగినట్లు ఎస్పీ తెలిపారు. ఈ విషయమై పరిగి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. పరిగి చోరీ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న పెద్ద సర్దర్ (రాజు). షికారి మదిలేటి మదన షికారి ముక్కల్. చిన్న సర్దార్ (గబ్బర్ సింగ్)లను పుణేలో వికారాబాద్ సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేసి పరిగికి తరలించారని ఎస్పీ తెలిపారు. వీరి నుంచి 7 తులాల బంగారం, రూ.1.20 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నింధితుల వద్ద నుంచి బంగారాన్ని కొనుగోలు చేసిన ఇద్దరు వ్యాపారస్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వివరించారు. ప్రధాన నిందితుడు పెద్దసర్దార్ (రాజు) షికారి సర్దార్ లపై 70 కేసులకు పైబడి ఏ2 నిందితుడు షికారి మదిలేటి(మదన) పై 42 కేసుల్లో ప్రధాన నిందితులుగా ఉండి అరెస్టు అయినట్లు వివరించారు.

# సాగర్‌లో నిమజ్జనం కోర్టు ఆదేశాల ప్రకారమే

## మంత్రి పొన్నం ప్రభాకర్

### అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### ప్రజల సహకారముంటే శాంతియుతంగా గణేశ్‌నిమజ్జనం

**హైదరాబాద్ (పంజగుట్ట,) ఆగస్టు 17, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచేలా గణేశ్ ఉత్సవాలు నిర్వహించి తీరుతామని నగర ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గణేశ్ ఉత్సవాల నిర్వహణపై బం జారాహిల్స్‌లోఎని కమాండ్ కంట్రోల్ రూంలో వివిధ శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ మరో వారం రోజుల్లో ప్రజా ప్రతినిధులు, గణేశ్ ఉత్సవ సమితి సభ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలి పారు.

ముందస్తు చర్యలలో భాగంగా శనివారం ఇంటర్నల్ డిపార్ట్‌మెంట్ కోవార్డి నేషన్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మధ్యనే జరిగిన బోనాల ఉత్సవాలను నగరంలో ప్రజల సహకారంతో ఎంతో ప్రశాంతగా నిర్వహిం చుకున్నామని, గణేష్ ఉత్సవాలను, నిమజ్జనాన్ని కూడా అంతే ప్రశాంతతో జరుపుకోవాలని, దీనికి నగర ప్రజల సహకారం ఎంతో అవసరమ న్నారు. గతంలో జరిగిన చిన్న చిన్న లోటుపాట్లు ఈ యేడాది జరుగకుండా చూస్తామని తెలిపారు. దేశంలో ముంబై తరువాత గణేశ్ ఉత్సవాలు గ్రాండ్‌గా జరిగేది హైదరా బాద్‌లో మాత్రమేనని ఆయన వ్యాఖ్యానించారు. హుసేన్‌సాగర్‌లో నిమజ్జనం అంశం కోర్టు ఆదేశాల ప్రకారం ముందుకు పోతా మని తెలిపారు. గణేశ్ మండపాలు ఏర్పాటుచేసే నిర్వాహకులు ముం దుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, తర్వాత ఆన్లైన్‌లో అప్లై చేసుకోవాలని ఆయన సూచించారు. తద్వారా ఎన్ని విగ్రహాలు, ఉన్నాయి, వాటికి వాహనాలు ఎలా సమకూర్చు కోవాలో పూర్తి సమాచారం ఉంటుందన్నారు. నిమజ్జనం సమయంలో వాహనాలను ఎక్కడా ఆపకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నగరవ్యాప్తంగా వేలాది విగ్ర హాలు నిమజ్జనానికి తరలించే సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాల్సి న బాధ్యత అధికారులతో పాటు నిర్వాహకులపై కూడా ఉందన్నారు. ఎన్ని చేసినా అధికారులకు ప్రజల సహకారం ఉంటేనే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ బ్రహ్మాండమైన కార్యక్రమం విజయవంతం కాగలదని అయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తరుపున కూడా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సకల చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. విలేకరుల సమావేశంలో నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### గురుకుల విద్యాలయాల్లో ప్రవేశం పొందిన విద్యార్థులు, వారి తల్లులకు డిజిపి సత్కారం

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రాష్ట్ర గురుకుల విద్యాలయాల్లో ప్రవేశం పొందిన నిరుపేద విద్యార్థులతో పాటు వారి తల్లులను పోలీసు శాఖ సత్కరించింది. డిజిపి కార్యాలయంలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో డిజిపి జితేందర్ విద్యార్థులతో పాటు వారి తల్లులను సన్మానించారు. బీద విద్యార్థులకు మంచి చదువులు అందడం అనేది వారి హక్కుగా తెలిపారు.

# పోడు భూముల సమస్యలపై లోతైన అధ్యయనం

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోడు భూములకు సంబంధించిన సమస్యలపై అధికారుల లోతైన అధ్యయనం చేపట్టి, లోటుపాట్లకు వెలికితీసి, పోడు భూముల సమస్యలన్నింటికి శాశ్వత ముగింపు పలికేలా మార్గదర్శకాలను రూపొందించాలని అటవీ, పర్యావరణ శాఖమంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. అటవీ అధికారులకు, గిరిజనులకు మద్య నెలకొన్న ఘర్షణను నివారించి, సహృద్భావ వాతావరణ నెలకొనేలా విధివిధానాలు రూపొందించాలని మంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో మంత్రుల కొండా సురేఖ, సీతక్కల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోడు భూములు విస్తరించి ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, పలు జిల్లాల కలెక్టర్‌లు, ఐటిడిఏ పిఓలు, డిఎఫ్ఓలతో మంత్రులు ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జ, మురళీనాయక్, అటవీశాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్, పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, పిసిసిఎఫ్ ఏలుసింగ్ మేరు, సిసిఎఫ్ ప్రియాంక వరిగస్, డిప్యూటీ సెక్రటరీ శ్రీలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేల్ సెక్రటరీ ఎ.శరత్, ట్రైబల్ వేల్ఫేర్ అడిషనర్ డైరక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, ట్రైబల్ కల్చరల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ డైరక్టర్ సముజ్వలు పాల్గొన్నారు.

# ప్రజా హృదయాల్లో చిరస్మరణీయుడు పర్వత చిట్టిబాబు

**శంఖవరం ,ఆగస్టు 17, ప్రభాతవార్త**

దివంగత నేత మాజీ శాసనసభ్యుడు టిడిపి జిల్లా అధ్యక్షుడు పర్వత సత్యనారాయణ మూర్తి(చిట్టిబాబు) నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమం కోసం పోరాడే వారని ప్రజా హృదయాల్లో చిరస్మరణీయ వ్యక్తి అని చిట్టిబాబు కుమార్తె దుర్గాదేవి అన్నారు.చిట్టిబాబు జయంతిని పురస్కరించుకుని మండలం లోని కత్తిపూడి గ్రామంలో గల సితారామ జూనియర్ కళాశాల నందు చిట్టిబాబు విగ్రహానికి చిట్టిబాబు కుమార్తె దుర్గాదేవి అల్లుడు పవన్ కుమార్, అభిమానులు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నాన్న చిట్టిబాబు నిరంతరం ప్రజల కోసమే పోరాడే వారని నియోజకవర్గంలో ఎవరకి ఏ సమస్య వచ్చిన తమ సమస్య గా తీసుకుని వెంటనే పరిష్కారానికి కృషి చేసే వారని, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి చిట్టిబాబు అని, నేటికి ఆయన చేసిన సేవలు నియోజక వర్గం అంతటా వ్యాపించి ఉన్నాయి అని కొనియాడారు. శాశన సభ్యుని స్థాయి నుండి జిల్లా అధ్యక్ష పదవి వరకు ఎదిగిన చిట్టిబాబు లేక పోవడం ప్రజలు జీర్ణించుకోలేనిదిని ,కల్మషం లేని వ్యక్తిగా నిస్వార్థ నాయకుడు గా ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి నాన్న అని, నిరంతరం ప్రజా శ్రేయస్సే ధ్యేయం గా కృషి చేసే వారని తెలిపారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నేత పర్వత సురేష్, గాబు కృష్ణ, కాలింగ్ జనార్ధన్, కంద గోవిందు, గాబు శివ, దేశలింక వెంకటరమణ, గజ్జి సుబ్రహ్మణ్యం, కొయ్య రమణ, కంచిపోయిన శ్రీను, బుర్ర వాసు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు




## కోల్ కతా ఘటనపై కొత్తపేటలో
# వైద్యుల నిరసన
### - ఒకరోజు బంద్ పాటించిన ఆసుపత్రులు




**కొత్తపేట టౌన్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** కోల్ కతాలో ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనను నిరసిస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు, సిబ్బంది శనివారం పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. కొత్తపేట ఏరియా ఆసుపత్రితో పాటు రావులపాలెం, కొత్తపేట మండలాల్లోని అన్ని ఆసుపత్రుల వైద్యులు విధులను బహిష్కరించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు కొత్తపేట, రావులపాలెం మండలాల్లోని ఆసుపత్రులను శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు 24 గంటల పాటు మూసి వేసి వైద్య సేవలు బంద్ చేసారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కొత్తపేట శాఖ అధ్యక్షుడు జి. శేషుబాబు, కార్యదర్శి కొవ్వూరి వీర్రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. నిరసన ర్యాలీ చేపట్టారు. పోలీస్ స్టేషన్ వద్ద ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న డాక్టర్ల రక్షణ కోసం సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలని, ప్రతి మెడికల్ కాలేజీలో రాత్రి వేళల్లో పనిచేసే పీజీ డాక్టర్లకు ప్రత్యేక గదులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డ్యూటీలో ఉన్న డాక్టర్లకు రక్షణగా పోలీసులను నియమించాలని కోరారు. హత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని, ఏ మహిళకు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆర్డీవో జి.వి.వి. సత్యనారాయణ, పోలీస్ స్టేషన్లలో అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యాధికారులు జి.దుర్గాప్రసాద్, మధుకర్, సుమలత, మోహన్, ప్రై వైద్యులు గంగిరెడ్డి, దుర్గావతి, అంజలి ,రమేష్ రెడ్డి, భీమారెడ్డి, పలు ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది, ఎ.ఎన్.ఎం.లు,ఆశ వర్కర్లు, పి.హెచ్.సిల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సత్యదేవుని ప్రాకార సేవ..
## సరస్వతి దేవిగా వన దుర్గాదేవి



**అన్నవరం /శంకవరం ఆగస్టు 17 ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం భక్తులు తో కిట కిట లాడింది .పవిత్ర శ్రావణ మాసం శనివారం కావడంతో శ్రీ స్వామి వారి వ్రతం దర్శనార్థం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. శనివారం పర్వదినం కావడంతో తెల్లవారుజామున శ్రీ స్వామి అమ్మవార్లను మేల్కొల్పి పంచామృతాలతో అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం 10 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను తిరుచి వాహనంపై ఆసీనులు గావించి వివిధ రకముల సుగంధ భరితమైన పుష్పంతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల నామస్మరణ మధ్య, వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య , మంగళ వాయిద్యాలు నడుమ, ఆలయ ప్రాంగణం చుట్టూ ముమ్మారు ప్రదక్షణ గావించారు. ఈ ప్రాకార సేవ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణ అధికారి రమేష్ బాబు పి ఆర్ ఓ కృష్ణారావు, ఏపీఆర్ఓ గణపతి వేద పండితులు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

**సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన వన దుర్గ దేవి**

సత్యదేవుని ఆలయ ఆవరణలో గల ఉపాలయమైన వన దుర్గాదేవి సరస్వతి దేవిగా భక్తులు దర్శనం ఇచ్చింది .ఆలయంలో శ్రావణమాసం మహోత్సవాలు పురస్కరించుకుని నెల 15 నుండి 19 వరకు వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం అమ్మవారిని, సరస్వతి దేవిగా అలంకరించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



## కలకత్తా మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్ దారుణ హత్యకు
# నిరసనగా కిమ్స్ వైద్య బృందం కొవ్వొత్తుల ర్యాలీ

**కోనసీమ బ్యూరో, ఆగస్టు 17 ప్రభాతవార్త**

కలకత్తా ఆర్ .జి.కార్ మెడికల్ కాలేజ్ లో ఈ నెల 9 వ తేదీ న విధి నిర్వహణలో ఉన్న మహిళా జూనియర్ డాక్టర్ పై జరిగిన మాన భంగం మరియు దారుణ హత్య ను తీవ్రంగా ఖండిస్తూ కిమ్స్ కళాశాల వైద్యులు మరియు వైద్య విద్యార్థులు 16 వ తేదీ రాత్రి కొవ్వొత్తుల తో నిరసన ర్యాలీ జరిపి తమ నిరసన ప్రదర్శించారు. కిమ్స్ వైద్య కళాశాల నుండి రెడ్ బ్రిడ్జి వరకు జరిగిన ఈ ర్యాలీ లో షుమారు 600 వందల మంది వైద్యులు మరియు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.కిమ్స్ డీన్ డా.ఆనంద్ ఆచార్య , మెడికల్ సూపరింటెండెంట్ డా.పి.సుబ్బారావు , ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి డా.గొలకోటి రంగా రావు , పాథాలజీ విభాగాధిపతి డా.త్రిపెన్ సోలోపాల్ , మరియు అనేక మంది వైద్యులు కూడా పాల్గొన్నారు. కిమ్స్ చైర్మన్ .కె.వి.వి.సత్యనారాయణ రాజు , మరియు ఎం.డి. రవి కిరణ్ వర్మ కూడా కలకత్తాలో మహిళా జూనియర్ డాక్టర్ పై జరిగిన దారుణ హత్యను తీవ్రంగా ఖండించారు.




# నియోజకవర్గంలో విద్యకు క్రీడలు , ఉద్యోగాలకు అధిక ప్రాధాన్యత



## -వ్యాయామ ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే నెహ్రూ

**జగ్గంపేట/గండేపల్లి ఆగస్టు 17 (ప్రభాతవార్త):**

జగ్గంపేట నియోజకవ ఏప్రిల్ ్గంలోని జగ్గంపేట,గండేపల్లి, గోకవరం,కిర్లంపూడి మండలాలకు సంబంధించిన ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతీ పాఠశాలలోను మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్య, క్రీడలు, ఉద్యోగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.నియోజవర్గంలో వ్యాయామ ఉపాధ్యాయులు అందరం కలిసి ఈరోజు రావడం జరిగిందని మా సమస్యలు కూడా వారికి తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయ అధ్యక్షులు ఎన్ శ్రీనివాసరావు, కిర్లంపూడి మండల కోఆర్డినేటర్ డి నాగేశ్వరరావు , గోకవరం మండలం కోఆర్డినేటర్ సత్యనారాయణ, గండేపల్లి మండల కోఆర్డినేటర్ నవీన్, జగ్గంపేట మండల కోఆర్డినేటర్ శివ, నియోజవర్గంలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రావులపాలెంలో నిరసనలతో
# హోరెత్తించిన వైద్యులు
### కోల్ కతా ఘటనపై పెల్లుబికిన ఆగ్రహం
### కొవ్వొత్తుల ర్యాలీ, పోలీసు స్టేషన్ లో మెమోరాండం



**రావులపాలెం, ఆగస్టు 17 (ప్రభాతవార్త)**

కోల్ కతాలోని ఆర్.జి.కర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో విధుల్లో ఉన్న వైద్యురాలిపై కొందరు అత్యాచారం చేసి కిరాతకంగా హత్య చేసిన ఘటనలో సత్వర న్యాయం డిమాండ్ చేస్తూ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు కదం తొక్కారు. ఉదయం నుంచి రావులపాలెం, కొత్తపేట మండలాల్లో ఆసుపత్రుల బంద్ పాటించి నిరసన తెలిపిన వైద్యులు సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఏ) కొత్తపేట శాఖ అధ్యక్షుడు జి. శేషుబాబు, కార్యదర్శి కె. వీర్రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక విజయ వేదిక ఫంక్షన్ హాలు వద్ద నుంచి జాతీయ రహదారి మీదుగా రావులపాలెం పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐ.ఎం.ఏ నాయకులు మాట్లాడుతూ కోల్ కతా ఘటనపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి, సిబిఐ ఆధ్వర్యంలో త్వరితగతిన నేర పరిశోధన పూర్తి చేసి, నేరానికి పాల్పడిన వారిపై కఠిన శిక్షలు పడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రుల్లో డ్యూటీలో ఉన్న వైద్యులకు, వైద్య సిబ్బందికి తగిన రక్షణ కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ప్రత్యేక రక్షణ చట్టాలు కేంద్ర స్థాయిలో తీసుకురావాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వైద్య సిబ్బంది రక్షణ చట్టాన్ని సవరించి కఠిన తరం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన తర్వాత ప్రభుత్వాలు తీసుకునే చర్యలను బట్టి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. తమ డిమాండ్లు సాధించేవరకు ఈ ఉద్యమాన్ని ఆపేది లేదని అవసరమైతే మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. వృత్తి నిర్వహణలో రక్షణ కల్పించమని అడుగుతున్న తమ న్యాయమైన డిమాండ్లకు ప్రజలు, ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పక్షాలు మద్దతు ఇవ్వాలని కోరారు. వైద్యులకే రక్షణ లేకపోతే సామాన్య మహిళల పరిస్థితి ఏమిటని మహిళా వైద్యులు ప్రశ్నించారు. ఈ పరిస్థితుల్లో రక్షణ లేకుండా మహిళలు విధులు నిర్వహించడం కష్టమని, ప్రభుత్వాలు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి చట్టాలు కఠినతరం చేయాలని కోరారు. అనంతరం ఈ మేరకు పోలీసు స్టేషన్ లో మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మధుకర్, ఎం.గంగిరెడ్డి, దుర్గావతి, రమేష్ రెడ్డి, భీమారెడ్డి, సుమలత, అనూష, మోహన్, నిహారిక, దివ్య, తరుణ తదితరులు పాల్గొన్నారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

**CIRCLE SASTRA CENTRE : VIZAG**
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 81144 35036, E-Mail: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)**

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, టెంపుల్ స్ట్రీట్, కాకినాడ (081610) : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ శ్రీ భవానీ సర్జికల్ & మెడికల్ ఏజెన్సీస్ (ఖాతా నెం.08164011000212, 08167121000110, 081610IL00000041, 081610RF00000022), ప్రొప్రయిటర్ : **శ్రీమతి నందం సుధా రమ్య**, డి.నెం.29-9-66, లక్ష్మీ నారాయణ కంపెనీ వీధి, సూర్య నారాయణపురం, కాకినాడ - 533001. **శ్రీమతి నందం సుధా రమ్య**, డి.నెం.29-9-66, లక్ష్మీ నారాయణ కంపెనీ వీధి, సూర్య నారాయణపురం, కాకినాడ - 533001. **శ్రీ నందం చిన్ని**, డి.నెం.29-9-66, లక్ష్మీ నారాయణ కంపెనీ వీధి, సూర్య నారాయణపురం, కాకినాడ - 533001. **డిమాండ్ నోటీసు తేది.02-05-2023, బకాయి మొత్తం: తేది.30-04-2023 నాటికి రూ.87,15,516/-** (అక్షరాల ఎనభై ఏడు లక్షల పదిహేను వేల ఐదు వందల పదహారు రూపాయలు మాత్రమే). మరియు **తేది.01.05.2023** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). **లాంఛనాత్మక స్వాధీనతా తేది : 21-08-2023**

**బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 18-09-2024, సాయంత్రం 4 గం॥ల లోపు**

**ఇ -వేలం తేది మరియు సమయం : 19-09-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు**

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| **1. శ్రీ నందం చిన్ని మరియు శ్రీమతి నందం సుధా రమ్య గార్ల పేరున గల ఆస్తి :** కాకినాడ-533001, మండపర్తి వారి వీధి, లక్ష్మీ నారాయణ కంపెనీ వీధి, బ్లాక్ నెం.29, టి.ఎస్.నెం.199, రెవెన్యూ వార్డు నెం.18, వార్డు నెం.13, డి.నెం.29-9-66 లోని 113.75 చ॥గ॥ల విస్తీర్ణంలో గల నివాస భవనం. **ఆస్తి హద్దులు: తూర్పు** : సిహెచ్ రామకృష్ణ గారు విక్రయించిన స్థలం మరియు ఇల్లు, **పడమర:** 3'0" వెడల్పు దారి, **ఉత్తరం** : శ్రీ లంకా ప్రసాద్ గారి ఆస్తి, **దక్షిణం** : భగవాన్ గారి స్థలం మరియు భవనం. **రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.6100/08, తేది.30.07.2008.** | రూ. 60.88 లక్షలు | రూ. 6.09 లక్షలు |
| | బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/- | |
| **2. శ్రీ నందం చిన్ని గారి పేరున గల ఆస్తి :** సర్పవరం సబ్ రిజిస్ట్రార్, మాధవపట్నం గ్రామం, సాయిబాబా గుడి దగ్గర, బ్యాంక్ కాలనీ, డోర్ నెం.2-18 దగ్గర, సర్వే నెం.3/2, ప్లాట్ నెం.1, పట్టా నెం.127 లోని 50.0 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **ఆస్తి హద్దులు: తూర్పు** : 20' రోడ్డు, **పడమర:** పంటబోదె, **ఉత్తరం** : లే అవుట్‌లోని క్రాస్ బిట్, **దక్షిణం** : ప్లాట్ లోని మిగిలిన స్థలం. **రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2125/08, తేది.30.06.2008.** | రూ. 3.15 లక్షలు | రూ. 0.32 లక్షలు |
| | బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/- | |
| **3. శ్రీ నందం చిన్ని గారి పేరున గల ఆస్తి :** కాకినాడ, మాధవపట్నం గ్రామం, ప్రశాంతి ఆశ్రమం దగ్గర, డోర్ నెం.2-356 దగ్గర, ఎస్.నెం.10/1, ప్లాట్ నెం.46 లోని 168.66 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **ఆస్తి హద్దులు: తూర్పు:** ఇతరుల ఆస్తి, **పడమర** : 20' రోడ్డు, **ఉత్తరం** : త్రిభుజాకార స్థలం, **దక్షిణం** : ప్లాట్ నెం.45. **రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3655/2019, తేది.17.09.2019.** | రూ.15.12 లక్షలు | రూ.1.51 లక్షలు |
| | బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/- | |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

**నియమ నిబంధనలు:**
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధికృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://ebkray.in/eauction-psb/bidder-registration ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.19.09.2024న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల** వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి https://ebkray.in/eauction-psb/bidder-registration, www.psballiance.com & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

**SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన**

తేది : 13-08-2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువుకోవలసిన రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

టు,
తేది: 16-08-2024

ఋణగ్రహీత చిరునామా: 1. మెస్సర్స్ వారాహి నారాయణ గణపతి సిమెంట్ బ్రిక్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : **శ్రీమతి పడాల బేబి రెడ్డి,** భర్త : పడాల రామచంద్రారెడ్డి, బురుగం గ్రామం & పంచాయితీ, కంచిలి మండలం, శ్రీకాకుళం జిల్లా., **2. శ్రీమతి పడాల బేబి రెడ్డి,** భర్త : పడాల రామచంద్రారెడ్డి, డి.నెం. 17-156, బిఎస్ కాలనీ 2, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532284. **3. శ్రీ పడాల రామచంద్రారెడ్డి,** తండ్రి : సూరారెడ్డి, డి.నెం. 17-156, బిఎస్ కాలనీ 2, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532284. **4. శ్రీ తాడి సూర్యనారాయణ రెడ్డి,** తండ్రి: సత్యనారాయణ రెడ్డి, డి.నెం.4-8, పల్లపు వీధి, కుటుకులూరు, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533264. **5. శ్రీ కర్రి శ్రీనివాసరెడ్డి,** తండ్రి : కర్రి సత్యనారాయణ రెడ్డి, గాంధీ నగర్, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532284.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 01-11-2023న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.01-11-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.98,69,534/-** (అక్షరాల తొంభై ఎనిమిది లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.02.11.2023** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.25.01.2024న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 31-01-2024న (ఈనాడు : శ్రీకాకుళం జిల్లా (తెలుగు)** మరియు **ది హిందూ : విశాఖపట్నం అవుట్ స్టేషన్ ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.01-11-2023న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తుల వివరములు**

**1. శ్రీ కర్రి శ్రీనివాసరెడ్డి మరియు శ్రీ తాడి సూర్యనారాయణ రెడ్డి గార్లకు చెందిన ఆస్తి :**
**ఐటమ్ నెం.1:** శ్రీకాకుళం జిల్లా, సోంపేట సబ్ రిజిస్ట్రేషన్, సోంపేట మండలం, సోంపేట పంచాయితీ, మొగలికొత్తూరు గ్రామం, ఇందిరమ్మపేట వీధి చివర, ఖాళీ స్థలం దక్షిణం వైపు సమీప డోర్ నెం.17-407 వద్ద సర్వే నెం.220/4 లోని V ని సూచిస్తున్న కొలతలు తూర్పు - పడమర 40 అ॥లు, ఉత్తరం - దక్షిణం 50 అ॥లు, 2000 చ॥అ॥లు లేదా 222.22 చ॥గ॥లు మరియు 186.66 చ॥మీ॥లకు సమానమైన విస్తీర్ణం గల ప్లాట్ నెం.6 ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : బెండ్లం దామోదరం గారి ఖాళీ స్థలం, **దక్షిణం** : వూట్ల గాంధీ గారి ఖాళీ స్థలం, **పడమర** : బొండపల్లి సింహాచలం గారి ఖాళీ స్థలం, **ఉత్తరం** : రాజమార్గం (రోడ్డు).
**ఐటమ్ నెం.2:** శ్రీకాకుళం జిల్లా, సోంపేట సబ్ రిజిస్ట్రేషన్, సోంపేట మండలం, సోంపేట పంచాయితీ, మొగలికొత్తూరు గ్రామం, ఇందిరమ్మపేట వీధి వెనుక వైపు, ఖాళీ స్థలం దక్షిణం వైపు సమీప డోర్ నెం.18-256 వద్ద సర్వే నెం.220/4 ని సూచిస్తున్న కొలతలు తూర్పు - పడమర 20 అ॥లు, ఉత్తరం - దక్షిణం 50 అ॥లు, 1000 చ॥అ॥లు లేదా 112 చ॥గ॥లు మరియు 93.33 చ॥మీ॥లకు సమానమైన విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : పడాల రామచంద్రారెడ్డి, తాడి సూర్యనారాయణ రెడ్డి గార్ల ఖాళీ స్థలం, **దక్షిణం** : వూట్ల మోహన్ దాస్ గాంధీ గారి ఖాళీ స్థలం, **పడమర** : తేజేశ్వరరావు గారి ఖాళీ స్థలం, **ఉత్తరం** : రాజమార్గం (రోడ్డు).

**2. శ్రీ పడాల రామచంద్రారెడ్డి మరియు శ్రీ తాడి సూర్యనారాయణ రెడ్డి గార్లకు చెందిన ఆస్తి :**
శ్రీకాకుళం జిల్లా, కంచిలి మండలం, బురగం పంచాయితీ, బురగం గ్రామం వద్ద **1.** సర్వే నెం.40/5ఎ లోని ఎ.0.07 సెంట్లు లేదా 0.028 హెక్టార్లు, **2.** సర్వే నెం.40/4 లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, **3.** సర్వే నెం.40/11ఎ లోని ఎ.0.09 సెంట్లు లేదా 0.036 హెక్టార్లు, **4.** సర్వే నెం.40/6ఎ లోని ఎ.0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్లు, **5.** సర్వే నెం.40/10ఎ లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, **6.** సర్వే నెం.40/8ఎ లోని ఎ.0.24 సెంట్లు లేదా 0.096 హెక్టార్లు, **7.** సర్వే నెం.40/9ఎ లోని ఎ.0.16 సెంట్లు లేదా 0.064 హెక్టార్లు, **8.** సర్వే నెం.40/2 లోని ఎ.0.05 సెంట్లు లేదా 0.020 హెక్టార్లు, **9.** సర్వే నెం.41/2ఎ లోని ఎ.0.12 సెంట్లు లేదా 0.048 హెక్టార్లు, **10.** సర్వే నెం.41/3ఎ1 లోని ఎ.0.11 సెంట్లు లేదా 0.044 హెక్టార్లు, **11.** సర్వే నెం.39/14ఎ లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, **12.** సర్వే నెం.39/9ఎ లోని ఎ.0.07 సెంట్లు లేదా 0.028 హెక్టార్లు, **13.** సర్వే నెం.39/3 లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, **14.** సర్వే నెం.39/5 లోని ఎ.0.15 సెంట్లు లేదా 0.060 హెక్టార్లు, **15.** సర్వే నెం.39/12ఎ లోని ఎ.0.01 సెంట్లు లేదా 0.004 హెక్టార్లు, **16.** సర్వే నెం.40/3 లోని ఎ.0.11 సెంట్లు లేదా 0.044 హెక్టార్లు, **17.** సర్వే నెం.39/10ఎ లోని ఎ.0.03 సెంట్లు లేదా 0.012 హెక్టార్లు, **18.** సర్వే నెం.39/13ఎ లోని ఎ.0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్లు, **19.** సర్వే నెం.40/1 లోని ఎ.0.06 సెంట్లు లేదా 0.024 హెక్టార్లు, **20.** సర్వే నెం.40/7ఎ లోని ఎ.0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్లు, **మొత్తం ఎ.1.79 సెంట్లు లేదా 0.716 హెక్టార్లు లేదా 8663.6 చ॥గ॥లు లేదా 7277.42 చ॥మీ॥ల విస్తీర్ణం** గల మెట్ట భూమి యావత్తు ఆస్తి. **ఆస్తి హద్దులు: తూర్పు:** నీటి కాలువ, **దక్షిణం** : గుర్రు లక్ష్మీ నారాయణ, పైడిశెట్టి రాధారాణి & ఇతరుల మెట్ట భూమి, **పడమర** : గుర్రు చంద్రమ్మ, పైడిశెట్టి రాధారాణి & ఇతరుల మెట్ట భూమి, **ఉత్తరం:** జలాంత్రకోట రోడ్డు మరియు గుర్రు చంద్రమ్మ & ఇతరుల మెట్ట భూమి.

తేది: 17-08-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# చవితి ఉత్సవాలకు సిద్ధమవుతున్న వినాయక ఆలయం..

## ఎమ్మెల్యే గిడ్డి చేతుల మీదుగా పందిరిరాట ముహూర్తం..



**అయినవిల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త :** ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచిన అయినవిల్లి వరసిద్ధి వినాయక స్వామి ఆలయం లో చవితి ఉత్సవాల సందడి ప్రారంభమైనది. అంగరంగ వైభవంగా తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ గణపతి నవరాత్రులకు అయినవిల్లి వరసిద్ధి వినాయక ఆలయం వేదిక కానుంది. ఇందులో భాగంగా పి.గన్నవరం నియోజవర్గ శాసన సభ్యులు గిడ్డి సత్యనారాయణ అయినవిల్లి లో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి చవితి ఉత్సవాలు కు సంబంధించిన పందిరి రాటని నాటి ముహూర్తం చేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ వినాయక స్వామివారిని దర్శించి శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందారు. వినాయక ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కు ఆలయ అర్చక స్వాములు , సిబ్బంది ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. తొలుత ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే గిడ్డి కి ఆలయ ఈవో సత్యనారాయణ రాజు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. నారికేల స్వామిగా పిలువబడే వినాయకునికి ఎమ్మెల్యే నారికేలం సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కు ఆలయ అర్చకులు, వేద పండితులు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదములు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వాసంశెట్టి కుమార్, సిరిగినిడి వెంకటేశ్వరరావు, విజయరావు అధిక సంఖ్యలో టిడిపి, జనసేన కార్యకర్తలు, అయినవిల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# పార్టీ శ్రేణులకు అండగా ఉంటా.. ఎమ్మెల్యే గిడ్డి..



**అంబాజీపేట,ఆగస్టు 17, ప్రభాతవార్త..** పార్టీ అభివృద్ధిలో భాగస్వామ్యమైన ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మండలంలోని మాచవరం గ్రామ పంచాయతీ పరిధి స్త్రీల ఆసుపత్రి సమీపంలోని దొమ్మేటివారిపాలెంకు చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకుడు పితాని వెంకటేశ్వరరావును ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శనివారం పరామర్శించి,యోగక్షేమాలు తెలుసుకున్నారు.జన సైనికుడు వెంకటేశ్వరరావు ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో టిడిపి,జనసేన నాయకులతో కలిసి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో శిరిగినీడి వెంకటేశ్వరరావు,వాసంశెట్టి కుమార్, గణపతి వీరరాఘవులు, బొంతు పెదబాబు,రవణం రాము, కొర్లపాటి రాజగోపాల్,మైపాల తాతాజీ, నాగాబత్తుల సుబ్బారావు,దొమ్మేటి రామారావు,దొమ్మేటి శ్యామ్, పితాని వెంకటేశ్వరరావు, అరిగెల నాని,కొప్పినీడి ఈశ్వరరావు, వీరా సతీష్,కొప్పినీడి సాయి సూర్యలు పాల్గొన్నారు.

# రౌతులపూడిలో ఐఎంఏ ఆధ్వర్యంలో ర్యాలీ



**రౌతులపూడి, ఆగస్టు 17( ప్రభాతవార్త ):** కలకత్తాలోని ఆర్జీకర్ మెడికల్ కళాశాలలో పీజీ విద్యార్థినిపై అత్యాచారం, హత్య జరిగిన సంఘటనకు ఐఎంఏ నిరసనకు పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం రౌతులపూడి సి. హెచ్. సి లో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది నిరసన ర్యాలీ చేశారు. మెయిన్ రోడ్డు నుండి తాసిల్దార్ కార్యాలయంకు ర్యాలీగా వెళ్లి మెమోరండం అందజేశారు. పెట్రోల్ బంకు కూడలి వద్ద మానవహారం నిర్వహించి అత్యాచార ఘటనపై నినాదాలు చేశారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని సి.హెచ్.సి సూపర్డెంట్ పి జానకి దేవి డిమాండ్ చేశారు. వైద్యురాలు కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులుపావని, సౌమ్య, సిబ్బంది గణేష్, నాని, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శనేశ్వర స్వామికి ఘనంగా తైలాభిషేకములు




**కొత్తపేట రూరల్ ప్రభాత వార్త ఆగష్టు 17:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శని త్రయోదశి పౌర్ణమి కి ముందు గావచ్చు పర్వదం త్రయోదశి సందర్భంగా శనివారం అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారికి తైలాభిషేకములు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మందేశ్వర దేవాలయం రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన దేవాలయంగా బాసిల్లుతుంది. ఈనేపథ్యంలో తైలాభిషేకములు విరాళాలు గా 13లక్షల89వేల710 రూపాయలు, అన్న ప్రసాదం విరాళాలుగా57వేల700 వందల రూపాయలు మొత్తం వెరసి రూ.14 లక్షల47వేల710 రూపాయలు గా ఆదాయం వచ్చిందని కార్యనిర్వహణాధికారి ,సహాయ కమిషనర్ కె. విజయ లక్ష్మి తెలిపారు.

# ఆదిత్య డిగ్రీ పి జి కాలేజ్ లో 'మూట్ కోర్టు'



**గండేపల్లి ఆగస్టు 17 (ప్రభాతవార్త):** ఆదిత్య డిగ్రీ పి జి కాలేజ్ లో 'మూట్ కోర్టు' ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫోరెన్సిక్ సైన్స్ ప్రిన్సిపాల్ విలాస్ అనిల్ చవాన్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోర్ట్ ప్రొసీడింగ్‌ల గురించి ,ఫోరెన్సిక్ సైన్స్ విద్యార్దులు ఒక కృత్రిమ కేసును ఉద్దేశించి కోర్ట్‌లో జరిగే ప్రక్రియలను సన్నివేశాలను ఇతర విద్యార్థులకు ప్రదర్శించి వివరించారు. ఈ ఈవెంట్ ఫోరెన్సిక్ సైన్స్ సిలబస్‌లో భాగంగా నిర్వహించబడింది. దీని ద్వారా విద్యార్థులు కోర్టు ప్రొసీడింగ్స్ కేసు ట్రయల్స్ గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి వి నాగేశ్వరరావు , విభాగాధిపతి బి ఉదయ్ నాథ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా వైద్యులకు రక్షణ కల్పించాలి

## మండల వైద్యాధికారి డాక్టర్ కెవి నరేష్




**గండేపల్లి ఆగస్టు 17 (ప్రభాతవార్త):** మహిళా వైద్యులకు రక్షణ కల్పించాలని గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బంది ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె .వి.నరేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కలకత్తాలో మహిళా వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి.సురేంద్ర, పిహెచ్ సి సిబ్బంది ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలను పరిశీలించాలి..

## తహసిల్దార్ వెంకటేశ్వరి..



**అంబాజీపేట,ఆగస్టు 17, ప్రభాతవార్త..** పోలింగ్ బూత్ లెవెల్ అధికారులు ప్రస్తుత ఓటర్ల జాబితాను ఇంటింటికి తిరిగి పరిశీలించాలని తహశీల్దార్ జె. వెంకటేశ్వరి ఆదేశించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 20 నుండి అక్టోబర్ 18 వరకు జరిగే ప్రత్యేక వేసవి పునః పరిశీలన కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాలులో బూత్ లెవెల్ అధికారులకు సమావేశం నిర్వహించారు. గ్రామంతారాలు వెళ్లిన,చనిపోయిన,ఒకే ఇంటి నెంబర్ తో 10 కి మించి ఉన్న ఓటర్ల తో పాటు, పేరు,జెండర్ ఇతర తప్పులుంటే వాటిని సరిచేయాలన్నారు.ముఖ్యంగా 18 ఏళ్ళు నిండిన ఓటర్లు ఉంటే కొత్త ఓటర్లు గా నమోదు చేయాలని తహశీల్దార్ సూచించారు.ఈ సమావేశంలో ఆర్.ఐ, ఇబ్రహీం, బూత్ లెవెల్ అధికారులు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రగతి ఇంజినీరింగు కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

**గండేపల్లి ఆగస్టు 17 (ప్రభాతవార్త):** పెద్దాపురం ఏడవ జిల్లా జడ్జి మండల న్యాయ అధికార సంస్థ చైర్మన్ జి చంద్రమౌళీశ్వరి ఆదేశానుసారం గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కాలేజీలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్లు మడికి రాంబాబు,అత్తిలి ప్రభుజి,సకురు దుర్గారావు,పలివెల చిన చంటి పాల్గొన్నారు.ఈ న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సులో పలు చట్టాలపైదు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ యాంటి రాగింగ్ ఎఫ్ ఐ ఆర్. లు వంటి పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో కళాశాల డైరెక్టర్ ఎంవీ హరనాధ బాబు,వైస్ ప్రెసిడెంట్ సతీష్ బాబు, డైరెక్టర్ అకాడమిక్స్ డాక్టర్ కె.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నగేష్ వివిధ విభాగధిపతులు యాంటి ర్యాగింగ్ కమిటీ మెంబర్లు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.




# వైద్యుల రక్షణ ప్రభుత్వాలదే..

## వైద్య సిబ్బందిపై దాడులు అరికట్టాలంటూ నిరసన ర్యాలీ, మానవహారం..




**అంబాజీపేట,ఆగస్టు 17, ప్రభాతవార్త..** వైద్యులు,వైద్య సిబ్బందిపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని అంబాజీపేట, ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు అన్నారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కోల్కత్తా ఆర్ జి కె ఏ ఆర్ వైద్య కళాశాల పీజీ డాక్టర్ పై జరిగిన అమానవీయ అత్యాచార, హత్యా ఘటనను నిర్వహిస్తూ వైద్యులు, సిబ్బంది ర్యాలీ చేపట్టారు. ఐఎంఏ, ఏపిపిహెచ్ సీడిఏ సంఘాల పిలుపుమేరకు స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో శనివారం నిరసన ర్యాలీని చేపట్టి, మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు ఎ.ఇంద్రావతి,కె.ఎన్. శ్రీనివాస్, జి.వి.గీతాంజలి,ఎ. సూర్య నగేష్ లు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలిచే వైద్యులపైనే ఇటువంటి దాడులు జరగటం చాలా దారుణమన్నారు.బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలని,ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తొలుత ముక్కామల, అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద నిరసన చేపట్టిన వైద్యులు, వైద్య సిబ్బంది అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయం చేరుకుని వినతి పత్రంను అందజేశారు. అక్కడనుండి స్థానిక నాలుగు రోడ్ల సెంటర్కు చేరుకుని నిరసన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు, ఎంఎల్ హెచ్ పి లు, ఎంపిహెచ్ఎ లు,స్టాఫ్ నర్స్ లు,ఆశాలు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ అసిస్టెంట్ సస్పెండ్

**అంబాజీపేట,ఆగస్టు 17, ప్రభాతవార్త..** మండలంలోని నందంపూడి సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న డి.రాంజీని డా.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ శనివారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపిడిఓ జి.సరోవర్ తెలిపారు.ఈ నెల1న వెల్ఫేర్ అసిస్టెంట్ రాంజీ అదే సచివాలయములో ఏనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఒక యువతితో అసభ్యకరముగా ప్రవర్తించటంతో ఆ యువతి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందన్నారు.జరిగిన సంఘటన జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ దృష్టికి వెళ్లడంతో రాంజీని సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసారని ఎంపీడీవో సరోవర్ తెలిపారు.

## వీఓఏపై విచారణ



**యు.కొత్తపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త :** మండలంలోని పాత ఇసుకపల్లి గ్రామానికి సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒక వీఓఏపై అధికారులు శనివారం విచారణ చేసారు. ఇటీవల వీఓఏ పిరాటి పార్వతి డ్వాక్రా మహిళలకు తెలియకుండా రుణాల సొమ్మును తీసుకోవడం, బ్యాంకు నుంచి రుణాలు ఇప్పించినపుడు సొమ్ము వసూలు చేస్తున్నదని పలువురు డ్వాక్రా సంఘాల మహిళలు జిల్లా కలెక్టర్, సంబంధిత పీడీ కి పిర్యాదు చేశారు. దీంతో పాత పంచాయతీ భవనం వద్ద డీపీయం వీవీ పద్మావతి డ్వాక్రా సంఘాల మహిళలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. శ్రీనిధి, ఉన్నతి, రుణాలకు సంబంధించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ వీఓఏ పరిధిలో 48గ్రూపులు ఉన్నాయన్నారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు విచారణ చేపట్టడం జరిగిందని, ప్రస్తుతం 13 గ్రూపుల విచారణ జరిగిందని, మిగిలిన గ్రూపు సభ్యురాళ్ళును సోమవారం విచారించడం జరుగుతుందన్నారు.

# వైద్యురాల్ని హత్య చేసిన నిందితుల్ని వెంటనే శిక్షించాలి డాక్టర్ రాజీవ్




**శంకవరం ఆగస్టు 17 ప్రభాతవార్త** వెస్ట్ బెంగాల్ రాష్ట్రం లో ఆర్ జి కర్ మెడికల్ కళాశాల లో పీజీ విద్యార్దిని పై జరిగిన సామూహిక అత్యాచారం మరియు హత్యకు కారకులైన నిందితుల్ని తక్షణం అరెస్ట్ చేయాలని శంకవరం ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టరు ఎస్ రాజీవ్ కోరారు ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు శనివారం మండల వైద్య అధికారి డా.ఆర్.వి.వి.సత్యనారాయణ ఆదేశాలతో శంఖవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శెట్టిబత్తుల శ్రీ రామ్ రాజీవ్ కుమార్ గారి ఆధ్వర్యంలో శంఖవరం గ్రామం లో నిరసన ర్యాలీ నిర్వహించారు.. డాక్టర్ శెట్టిబత్తుల శ్రీ రామ్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ వైద్యం చేసే ప్రాణం కాపాడే వారికే ప్రాణం పోతుంటే ఎలా అన్ని ఆవేదన వ్యక్తం చేశారు,కేంద్ర ప్రభుత్వం నిందితులుని శిక్షించాలని డిమాండ్ చేశారు, వైద్య ఆరోగ్య శాఖ లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే కఠినమైన చట్టం అమలులోకి తీసుకురావాలి ప్రభుత్వాన్ని కోరారు. ఈ ర్యాలీ లో ఎంపీహెచ్ఈఓ మురళీ, ఎస్ యు ఓ యర్రబ్బాయి, హెచ్ వి వెంకట లక్ష్మి అబ్బాయి, ల్యాబ్ ఇన్చార్జి రాజశేఖర్, 14 సచివాలయం ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితవాడ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి



**గండేపల్లి ఆగస్టు 17 (ప్రభాతవార్త):** సూరంపాలెం గ్రామంలో దళితవాడీ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరావు డిమాండ్ చేశారు. సూరంపాలెం గ్రామంలో దళిత యువకుడు రోడ్డు మీద నిలబడి ఉండగా అగ్ర కులానికి చెందిన యువకుడు దళిత యువకుడిని మోటారు సైకిల్ తో ఢీకొని కులం పేరుతో దూషించడమే కాకుండా కాలనీ పై దాడికి పాల్పడ్డారన్నారు. గ్రామంలో ఉన్న సీనియర్ నాయకుడి వద్దకు సమస్యను తీసుకు వెళ్ళగా నేను పిలిచి మాట్లాడుతానని చెప్పినా ఆయన సమక్షంలోనే దళితులపై మూకుమ్మడిగా దాడి చేసి వీధులలో పరిగెత్తించి దాడి చేసారని ఆరోపించారు.దగ్గర ఉన్న పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని దళితవాడ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎవరు దగ్గరుండి మాపై దాడి చేయించారో వారిపై కూడా ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# సిద్ధరామయ్యపై ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి

## కర్ణాటకలో రాజకీయ ప్రకంపనలు



**బెంగళూరు, ఆగస్టు 17:** ముడా భూముల కుంభకోణంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను విచారించేందుకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోత్ అనుమతించడంతో ఇపుడు కర్ణాటక రాజకీయాల్లో ప్రకంపనలు రేకెత్తాయి.ముగ్గురు కార్యకర్తలు దాఖలుచేసిన పిటిషన్లను పరిశీలించిన గవర్నర్ విచారణకు అనుమతించినట్లు రాజ్‌భవన్ కార్యాలయం వర్గాలు తెలిపాయి. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, హైకమాండ్ వద్ద మంచి పట్టున్న కాంగ్రెస్‌నేతగా పేరున్న సిద్ధరామయ్యను మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా)పరిధిలో భూమి కేటాయింపుల్లో అనేక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. ప్రదీప్‌కుమార్, టిజె అబ్రహం, స్నేహమయి కృష్ణలు దాఖలుచేసిన పిటిషన్ల ఆధారంగా సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతించారు. గవర్నర్ మార్గదర్శకాలను అనుసరించి అవినీతినిరోధక చట్టం 1988 సెక్షన్ 17 ప్రకారం, భారతీయ నాగరిక సురక్షా సంహిత 2023లోని సెక్షన్ 218 ప్రకారం తాను ఈ అవకతవకలు జరిగాయన్న పిటిషన్లపై విచారణ జరిపించాలని అనుమతించినట్లు గవర్నర్ సంతకంతో కూడిన లేఖ తమకు అందిందని పిటిషన్ దారులు తెలిపారు. ముఖ్యమంత్రి కార్యాలయానికి కూడా రాజ్‌భవన్ నుంచి ఈ సమాచారం అందించిన ధృవీకరించారు. గవర్నర్ నిర్ణయాన్ని బిజెపి స్వాగతించింది. కాంగ్రెస్ ప్రభుత్వ కుంభకోణాలు, అవినీతిపై సాక్ష్యాలు ఆధారాలు, తగినన్ని రికార్డులు ఉన్నాయని, ముఖ్యమంత్రి బంధువులు కుటుంబీకుల అవినీతి కూడా ఎక్కువయిందని అంతేకాకుండా సిద్ధరామయ్యకు కూడా నన్నెవరూ చేయలేరన్న ధైర్యం పెరిగిపోయిందని బిజెపి చీఫ్ బివై విజయేంద్ర సోషల్‌మీడియాలో చేసిన పోస్టులో విమర్శించారు. అందుకు ధీటుగా కాంగ్రెస్ కూడా స్పందించింది. గవర్నర్ మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి, మాజీ కర్ణాటక మంత్రులు శశికళ జోల్లే, మురుగేష్ నిరానిపై దర్యాప్తులను కావాలనే తొక్కిపెట్టి ఉంచారని, నిరాధారమైన ప్రైవేటు ఫిర్యాదు ఆధారంగా ఇపుడు హడావిడిగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై విచారణకు ఆదేశించడం రాజకీయ కుట్రలో భాగమేనని పార్టీ ఖండించింది. అయితే గవర్నర్ గెహ్లోత్ గతనెలలోనే ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రికి నోటీసులు జారీచేసారు. ఏడు రోజుల్లోపు వివరణ ఇవ్వాలని ఎందుకు ప్రాసిక్యూట్ చేయరాదో వివరణ ఇవ్వాలని ఆదేశాలు కోరారు. దీనిపై కాంగ్రెస్ పెద్ద ఎత్తున స్పందించింది. అంతేకాకుండా రాష్ట్ర కేబినెట్ ఒక లేఖ ద్వారా గవర్నర్ సిఎం సిద్ధరామయ్యను ప్రాసిక్యూషన్‌కు అనుమతించకూడదని కోరింది. ఆ తీర్మానాన్ని కూడా గవర్నర్‌కు పంపించింది. అవినీతినిరోధక కార్యకర్త టిజె అబ్రహం సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్‌చేయాలని పిటిషన్ దాఖలుచేసారు. కోట్లాది రూపాయల కుంభకోణంలో రాష్ట్ర ఖజానాకు విపరీత నష్టం వాటిల్లుతున్నదని ఆయన గవర్నర్‌కు ఫిర్యాదులు చేసారు. లోకాయుక్త పోలీస్‌కు జులైలోనే ఫిర్యాదులు చేసారు. 14 ప్రత్యామ్నాయ ప్లాట్లను మైసూరు పరిసరాల్లో సిద్ధరామయ్య భార్య బిఎం పార్వతికి కేటాయించడం అక్రమమని దీనివల్ల 45కోట్లనష్టం జరిగిందని ఆరోపించారు. సిద్ధరామయ్య భార్య, కుమారుడు యతీంద్ర, సీనియర్ ముడా అధికారుల పేర్లను ఈ ఫిర్యాదులో చేర్చారు. మరో కార్యకర్త స్నేహమయి కృష్ణ తన ఫిర్యాదులో సిద్ధరామయ్య ప్రమేయం ఉందని ఆరోపించారు. ఆయన భార్య, ముడా పాలనాధికారులు ఈ భూకుంభకోణంలో ఉన్నారని ఆరోపించారు. అయితే ఆమె ఫిర్యాదుపై మరో ఎఫ్‌ఐఆర్‌ను దాఖలుచేయని పోలీసులు ఇప్పటికే ఆకేసు దర్యాప్తులో ఉందని తెలిపారు. ఇందుకు సంబంధించి సిద్ధరామయ్య కూడా తన వాదనను వినిపించారు. ఆభూమిని తన సోదరుడు మల్లికార్జున 1998లోనే తన భార్యకు బహుమతిగా ఇచ్చారని తెలిపారు. అయితే కృష్ణ మాత్రం మల్లికార్జున ఈభూమిని 2004లో అక్రమంగా కొనుగోలుచేసారన్నారు. ఈ భూమిని 1998లో కొన్నట్లు చూపించారన్నారు. పార్వతి ఈభూమిపై తనకు పరిహారం రావాలని 2014 లో డిమాండ్ చేస్తూ దరఖాస్తు చేసారని ఆసమయంలో సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ఉన్నారని, ఈకేసులో సిబిఐ దర్యాప్తు జరగాలని బిజెపిడిమాండ్ చేస్తోంది. అంతేకాకుండా బెంగళూరు నుంచి మైసూరుకు వారం రోజులపాటు పాదయాత్రను కూడా నిర్వహించింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసనను తెలియజేసింది. బిజెపి అధికారంలో ఉన్న కాలంలోనే తన భార్యకు పరిహారం వచ్చిందని, పరిహారం పొందే హక్కు ఆమెకు ఉన్నదని అన్నారు. వారి హయాంలో ఇచ్చిన భూములే ఇపుడు అక్రమమని చెపుతున్నారని దీనిపై ఎలా స్పందించాలని సిద్ధరామయ్య ఎదురు ప్రశ్నలు వేసారు.



# బంగ్లాదేశ్ ఘర్షణల్లో 650మందికిపైగా మృతి

## ఐక్యరాజ్యసమితి మానవహక్కుల వేదిక నివేదిక

**న్యూయార్క్, ఆగస్టు 17:** బంగ్లాదేశ్ ఘర్షణల్లో సుమారు 650 మందివరకూ చనిపోయారని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిటీ ఆందోళన వ్యక్తంచేసింది. నిష్పాక్షిక పారదర్శక విచారణ అవసరమని, చట్టాలను అతిక్రమించి హత్యలుచేసారని, ఏకపక్షంగా అరెస్టులు, అదుపులోకి తీసుకోవడం వంటివి జరిగాయని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిటీ నివేదిక విడుదలచేసింది. పదిపేజీలున్న నివేదికలో జులై 16 నుంచి ఆగస్టు 4వ తేదీ మధ్యలో సుమారు 400 మంది మృతిచెందారని ఆ తర్వాత ఆగస్టు ఐదు, ఆరుతేదీల్లో జరిగిన ఘర్షణల్లో 250 మంది చనిపోయారని సమితి మానవహక్కుల కమిటీ నివేదికలో వివరాలను వెల్లడించింది.షేక్ హసీనా గద్దెదిగాలన్న ఆందోళనల్లోనే ఈ హత్యలు ఎక్కువ జరిగాయన్నారు. మొత్తంగా చూస్తే జులై 16 నుంచి ఆగస్టు 11వ తేదీ మధ్యలోనే 600 మందిని హత్యచేసారని విద్యార్థుల నిరసన ఆందోళనలు విచక్షణలేకుండా జరిగినట్లు అభిప్రాయపడింది. ఈ హత్యలకు ప్రతీకారంగా జరిగిన దాడులు కూడా ఉన్నాయని, ప్రత్యేక వర్గాలకు చెందినవారిపై దాడులు ఆస్తుల విధ్వంసం జరిగినట్లు గుర్తించింది. సమితి మానవహక్కుల కమిటీ తన నివేదికను జెనీవాలో జరిగిన ప్రత్యేక సమావేశంలో విడుదలచేసింది. ఏడో తేదీనుంచి 11వ తేదీ మధ్యలో కూడా అనేకమంది హత్యకు గురయ్యారని, తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న సమయంలో మరణించినవారు మరింతగా ఉన్నారని యూఎన్ హెచ్‌సిఆర్ వెల్లడించింది. వీరిలో నిరసనకారులు, అమాయకులు, జర్నలిస్టులు, అనేకమంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నట్లు నివేదికలో పరిశీలకులు వెల్లడించారు. అలాగే ఆసుపత్రులకు కూడా వివరాలు ఇవ్వవద్దన్న ఆదేశాలు అందాయని అందువల్ల సమగ్ర వివరాలు కూడా రాలేదని సమితి నివేదికలో ప్రస్తావించింది. ఏకపక్షంగా కొన్ని వర్గాలపై జరిగిన దాడులు, ఆస్తుల విధ్వంసం, అరెస్టులు, అక్రమ నిర్బంధాలపై సమగ్ర నిష్పాక్షిక విచారణ జరగాలని కమిటీ సిఫారసు చేసింది.

# భారత ఆర్థిక వ్యవస్థపై వాతావరణ మార్పుల ప్రభావం

## మరింతగా ప్రత్యేక కార్యాచరణ అనివార్యం

## ఐఎంఎఫ్ ఆర్థికవేత్త గీతాగోపీనాథ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** వాతావరణ మార్పుల ప్రభావం భారత ఆర్థికవ్యవస్థపై మరింతగా పడుతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ ఆర్థికవేత్త గీతాగోపీనాథ్ అభిప్రాయపడ్డారు. ఈ సవాల్‌ను అధిగమించేందుకు మరింత కార్యాచరణ అవసరమని ఆమె అన్నారు. భారత్ ఆర్థికవృద్ధిపై ఈప్రభావం, ఉపాధికల్పనలో కూడా ఉంటుందని ఆమె చెప్పారు. వర్షపాతంలో ఉన్న అనిశ్చితి హెచ్చుతగ్గులు వంటివి గ్రామీణ ప్రాంతాల్లో పంటలసాగుపై ప్రభావం చూపుతుందని, గ్రామీణ ఆదాయవనరులను దెబ్బతీసే ప్రమాదం లేకపోలేదని అన్నారు. ఆసియా దేశాల్లో ఉష్ణోగ్రతల పెరుగుదల ప్రపంచ సగటు కంటే ఎక్కువ ఉన్నదని ఆమె అన్నారు ప్రత్యేకించి భారత్‌లో చూస్తే 1950 నుంచి 2018వరకూ ఉష్ణోగ్రతలు ఒక అర్థసెంటీగ్రేడ్ డిగ్రీలు పెరిగాయని ఆ ప్రభావం ఇపుడు మనం చూస్తున్నామని గోపీనాథ్ అన్నారు. వచ్చేదశాబ్దంలో ఈ వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని, వాతావరణ ఉపద్రవాలు ప్రపంచ వ్యాప్తంగా చూస్తున్నామని, 1980 నుంచే మరింత ఎకునకవగా ఉన్నాయని ఆమె చెప్పారు. జిడిపిలో ఒకపర్సంటేజి పాయింట్‌లో సగం దెబ్బతింటున్నామని, వచ్చే దశాబ్దకాలంలో ఇదే కొనసాగితే 0.3పర్సంటేజి పాయింట్ల జిడిపి నష్టానికి దారితీస్తుందని గోపీనాథ్ అన్నారు. అందువల్లనే ప్రపంచదేశాలకు ప్రత్యేకించి భారత్‌కు ఈ వాతావరణ మార్పుల ప్రభావం ఎక్కువ అని చెప్పగలుగుతున్నామన్నారు. ఇందుకోసం స్వచ్ఛ ఇంధన వ్యవస్థకు 90శాతం పెట్టుబడులు ప్రైవేటురంగం నుంచే రావాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పునరుత్పత్తి ఇంధన ఉత్పత్తికి సబ్సిడీలతోపాటు కర్బన ఉద్గారాల తగ్గింపునకు ప్రోత్సహం వంటివి తప్పనిసరి అని ఆమె అన్నారు. ఇప్పటి వరకూ జరిగిన కృషిపరంగాచూస్తే భారత్ అత్యంత మెరుగైన కృషిచేసిందని, శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశానికి అవసరమైన కృషి జరిగిందని ఆమె అన్నారు. ఉపాధి కల్పన కూడా రెండుశాతం కంటే తగ్గిందని, భారత్ వృద్ధి మూలధన వనరుల ఆధారంగా జరుగుతుందని, ఉద్యోగుల నియాయమకాలు కూడా తక్కువగా ఉన్నాయన్నారు. నిపుణులైన ఉద్యోగులు మరింతగా రావాలని, 2030 నాటికి భారత్‌లో 60నుంచి 148 మిలియన్ల ఉద్యోగులు నియామకాలు జరగాల్సి ఉంటుందని ఆమె అన్నారు. దేశంలో 24శాతం మంది ఉద్యోగులు కృత్రిమమేధకు అలవాటు పడ్డారని, భారతీయ జాబ్‌మార్కెట్‌కు ఇపుడు కృత్రిమ మేథ కీలకంగా మారిందని గీతానాథ్ వ్యాఖ్యానించారు.



# మీరు దేశం వీడండి మేం డబ్బులిస్తాం..

## స్వీడన్ ప్రభుత్వం కొత్త ప్రతిపాదన!

**స్టాక్‌హోం, ఆగస్టు 17:** దేశ పౌరుల వలసలు నియంత్రించాలని చాలా దేశాలు ప్రయత్నిస్తున్నాయి. కానీ, స్వీడన్ మాత్రం వేరే దేశాల్లో పుట్టి ప్రస్తుతం స్వీడన్‌లో నివాసం ఉంటున్న పౌరులకు ఒక పథకాన్ని తీసుకొచ్చింది. దీని ప్రకారం ఇతర దేశాల్లో జన్మించి అనంతరం స్వీడన్లో స్థిరపడిన పౌరులు దేశం వీడితే కొంత సొమ్మును బహుమతిగా ఇవ్వనుంది. అంతేకాకుండా వారి ప్రయాణ ఖర్చులు సైతం ప్రభుత్వమే భరిస్తుంది. ఆ దేశ ఇమిగ్రేషన్ మంత్రి మరియా మాల్మెర్ స్టెనార్గర్డ్ ఈ మేరకు వెల్లడించారు. స్వీడన్‌లో నివసిస్తున్న వలసదారులు స్వచ్ఛందంగా దేశాన్ని వీడితే 10వేల స్వీడన్ క్రౌన్స్ అంటే భారత కరెన్సీ ప్రకారం రూ.80 వేలు ఇస్తారు. ఇక చిన్నారులకు అందులో సగం అందచేస్తారు. ఈ మొత్తాన్ని ఒకేసారి చెల్లిస్తారు. వీటితోపాటు వారి ప్రయాణానికి కావలసిన ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది. అయితే ఇప్పటి వరకు ఈ పథకాన్ని కేవలం వలసదారులకే వర్తింపచేసింది. ఇప్పటి నుంచి వేరే దేశాల్లో పుట్టిన స్వీడన్ పౌరులకు దీన్ని వర్తింపచేస్తూ ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. ఇందుకు ఇచ్చే గ్రాంట్‌ని సైతం పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటువంటి విభిన్నమైన ప్రతిపాదనలు ఏర్పాటుకు ప్రధాన కారణం దేశ జనాభా పెరగడమే. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి వలస వస్తున్న ప్రజలు స్వీడన్ వాతావరణంలో ఇమడలేకపోతున్నారు. అటువంటి వారికి ఇది గొప్ప అవకాశం అని ఇమిగ్రేషన్ మంత్రి మాల్మెర్ పేర్కొన్నారు. అయితే స్వీడన్ ప్రతిపాదనపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. భారత ఆర్థికవేత్త, భారత ప్రధాని మోడీ ఆర్థిక సలహామండలి సభ్యుడు సంజీవ్ సన్యాల్ దీనిపై ఎక్స్ వేదికగా స్పందించారు. స్వీడన్ ప్రభుత్వం ఆ దేశ పౌరులు, వలసదారులను దేశం విడిచి వెల్లమని సరికొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. ఇది ఎలాంటి ప్రజాస్వామ్యాన్ని సూచిస్తుంది? అని ప్రశ్నించారు. విడెమ్ ఇన్‌స్టిట్యూట్ స్వీడన్ చేసిన ప్రతిపాదనలకు ఎన్ని పాయింట్లు ఇస్తుందో చూడాలని విమర్శించారు.

# వైద్యుల బదలీలను ప్రశ్నించిన బిజెపి

## కోల్‌కతా ఘటన..



**లక్నో, ఆగస్టు 17:** బెంగాల్ ప్రభుత్వం కోల్‌కత్తాలోని మెడికల్ కాలేజీ నుంచి 42 మందిని బదిలీ చేయడం పట్ల బిజెపి ఆగ్రహం వ్యక్తం చేసింది.కొల్‌కత్తా ట్రైయినీ డాక్టర్ హత్యాచార ఘటన నేపథ్యంలో భారతీయ జనాతాపార్టీ రాష్ట్ర ప్రభుత్వంలపై విమర్శలు గుప్పించింది. హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు రేకేత్తుతున్ననేపథ్యంలో 42 మంది డాక్టర్లను బెంగాల్ ప్రభుత్వం బదిలీ చేసింది. బిజెపి నేత అమిత్ మావీ ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండించారు. ఆగస్టు16న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆరోగ్యమంత్రివ శాఖ 8పేజీల సుదీర్ఘ బదిలీ ఉత్తర్వుల జాబితాను జారీ చేసింది. ఇప్పటికే అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితి ఇది మరింత తీవ్రం చేస్తోంది. కోల్‌కత్తా మెడికల్ కాలేజీ, కలకత్తా నేషనల్ మెడికల్ కాలేజీల్లో ఆందోళనలు జరగడంతో మమతా వీటిని లక్ష్యంగా చేసుకుని బదిలీలు చేస్తున్నారు.అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. ఇప్పటి వరకు ఈ రెండు సంస్థల నుంచి ఐదుగురు ప్రొఫెసర్లను సిలిగుడి, తమ్‌లుక్, ఝర్‌గ్రామ్ కళాశాలలకు బదిలీ చేశారని, దీని ద్వారా సీనియర్ వైద్యుల సంఘాన్ని భయపెట్టడానికి ప్రత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి హెహజాద్ పూనావాలా స్పందిస్తూ 'గ్యాంగ్ రేప్‌కు పాల్పడి వారిని శిక్షించడానికి బదులుగా న్యాయం కోసం పోరాడతున్న వారిని అణిచివేసే పనిలో మమతా ప్రభుత్వం బిజీగా ఉంది.నిరసల్లో పాల్గొంటున్న ప్రజలకు, జర్నలిస్టులకు నోటీసులు పంపుతుంది. క్రైమ్ సీన్ నాశనం చేయడానికి 5000 మంది గుండాలను పంపింది. 42 మంది వైద్యులను బదిలీ చేసింది. ఇది డాక్టర్లపై ప్రభుత్వం చేస్తున్న కుట్రపూరిత, బెదిరింపు చర్య అని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని రక్షిస్తున్నాం అంటూ తిరిగే కాంగ్రెస్ నేత ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. యవ వైద్యురాలిపై హత్యాచారం కేసులో వాలంటీర్ అయిన నిందితుడిని అరెస్టు చేశారు. అనంతరం ఈ కేసును సీబీఐకి అప్పగించడంతో కేంద్ర దర్యాప్తు సంస్థ దర్యాప్తు జరుపుతోంది. అయితే మృతురాలి తల్లిదండ్రులు ఇందులో ఆమె సహచరుల హస్తం ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేసున్నారు.కొందరు అనుమానితుల పేర్లతో కూడిన జాబితాను వారు సీబీఐకు ఇచ్చినట్లు అధికారులు తెలిఎియా అయితే ఈ కేసులో ఇప్పటి వరకు ఒక్క వాలంటీర్ పేరు మినహా ఇతర అనుమానితుల పేర్లను రికార్డుల్లో నమోదు చేయలేదు.

# తహవూర్ రాణాకు ఎదురు దెబ్బ..

## భారత్‌కు అప్పగించవచ్చన్న యుఎస్ కోర్టు



**వాషింగ్టన్, ఆగస్టు 17:** 23/ 11 ముంబయి దాడుల కేసులో కీలక నిందితుడైన తహవూర్ రాణాకు ఎదురుదెబ్బ తగిలింది. అతడిని భారత్‌కు అప్పగించవచ్చని యూఎస్ కోర్టు తీర్పు చెప్పింది. పాకిస్థాన్‌కు చెందిన తహవూర్ రాణా ప్రస్తుతం కెనడాలో వ్యాపారవేత్తగా రాణిస్తున్నాడు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం రాణాను అప్పగించాలని భారత్ చేసిన అభ్యర్థనకు అనుకూలంగా గత ఏడాది కాలిఫోర్నియా జిల్లా ఆదేశాలు ఇవ్వడంతో ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ రాణా ఇదే కోర్టులో ది రైటాఫ్ హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఇది రెండు రకాలుగా అమెరికా, భారత్ నేరస్థుల అప్పగింత ఒప్పందాన్ని ఉల్లంఘిస్తుందని రాణా తరఫు అటార్నీ సదరు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన చేసిన అప్పీల్‌పై తాజాగా తీర్పు వెలువరించిన న్యాయస్థానం అతడు దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు ధృవీకరించింది. భారత్, అమెరికా మధ్య ఉన్న నేరస్థుల అప్పగింత ఒప్పందానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారత్ అతడిపై మోపిన అభియోగాల నేపథ్యంలో తగిన సాక్ష్యాధారాలను అందించిందని ప్యానెల్ పేర్కొంది. అయితే అప్పగింత ఆదేశాలను సవాల్ చేసేందుకు రాణాకు ఇంకా అవకాశాలున్నట్లు తెలుస్తోంది. 2008 నవంబర్ 26న ముంబయిలో ఉగ్రమూకలు జరిపిన భీకర దాడిలో దాదాపు 166 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ కేసులో రాణా కీలక నింతుడిగా ఉన్నాడు. పాకిస్థాన్ మూలాలున్న రాణా దాడులకు ఆర్థిక సాయం చేశాడన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. అంతేగాక ఈ కేసులో ప్రస్తుతం ప్రధాన నిందితుడిగా ఉన్న డేవిడ్ హెడ్లీకి ఇతడు అత్యంత సన్నిహితుడు, అలాగే దాడులకు ముందు ముంబయిలో తుది రెక్కీ నిర్వహించింది కూడా తహవూరేనని విచారణలో భాగంగా హెడ్లీ గతంలోనే వెల్లడించారు. కాగా మరో కేసులో ఉగ్రమూకలకు సాయం చేశాడన్న ఆరోపణల కింద గతంలో షికాగో కోర్టు 14 సంవత్సరాలు జైలు శిక్ష విధించింది. రాణా ప్రస్తుతం లాస్ ఏంజెలెస్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో శిక్ష అనుభవిస్తున్నాడు.

# లక్నో ఎయిర్‌పోర్టులో రేడియోధార్మికాల కలకలం

**లక్నో,ఆగస్టు 18:** లక్నోలోని చౌదరి చరణ్‌సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రేడియోధార్మిక పదార్థాల గుర్తింపు కలకలం రేపింది. క్యాన్సర్ మెడిసిన్ ఉన్న పార్సిల్ స్కానింగ్ సమయంలో అలారం మోగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శనివారం అధికారులు వీటిని గుర్తించారు. కార్గో ప్రాంతంలో ఇవి లభ్యమైనట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. విమానాశ్రయంలోని కార్గో ప్రాంతంలో పార్సిళ్లు ఒక్కొక్కటిగా స్కానింగ్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే క్యాన్సర్ మెడిసిన్ ఉన్న ఓ పార్సిల్ స్కానింగ్ సమయంలో అలారం మోగింది. దీంతో ఆ పార్సిల్‌లో రేడియో ధార్మిక పదార్థాలు ఉన్నట్లు అనుమానించారు. ప్రయాణికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అప్రమత్తమైన అధికారులు ఆప్రాంతాన్నంతా ఖాళీ చేయించారు. ఈ సమాచారం అందించడంతో ఎన్‌డీఆర్‌ఎఫ్ రంగంలోకి దిగింది. ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.'అలారం మోగగానే నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌కు సమాచారం అందించాం. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ఎవరూ గాయడపడలేదు. ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలకు ఆటంకం కలగలేదు' అని ఎయిర్‌పోర్టు ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కాగా అత్యంత విలువైన రేడియో ధార్మిక పదార్థాం కాలిఫోర్నియంను బీహార్‌లోని గోపాల్‌గంజ్‌లో పోలీసులు ఇటీవల స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే.ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి నాలుగు ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నారు. వీరు కొన్నినెలలుగా రేడియో ధార్మిక పదార్థాలు విక్రయించేందుకు యత్నిస్తున్నట్లు గుర్తించారు.50 గ్రాములున్న ఈ పదార్థం విలువ అంతర్జాతీయ మార్కెట్లో రూ.850 కోట్లకుపైగా వుంటుందని తెలుస్తోంది. తాజాగా లక్నోలో ఈ ఘటన ఆందోళనకు గురిచేస్తోంది. కాలిఫోర్మియంను అణురియాక్టర్లు, బొగ్గురియాక్టర్లు, బొగ్గు విద్యుత్ ప్లాంట్లు, క్యాన్సర్ చికిత్స, చమురు డ్రిల్లింగ్‌లలో విని యోగిస్తుంటారు.

# మమతా బెనర్జీపై నిర్భయ తల్లి ఆశాదేవి ఆగ్రహం




**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** కోల్‌కత్తాట్రైనీ డాక్టర్‌పై పాశవిక హత్యాచారం కేసుపై ఢిల్లీ గ్యాంగ్‌రేప్ బాధితురాలు నిర్భయ తల్లి ఆశాదేవి ఘాటుగా స్పందించారు. కేసును సమర్థవంతంగా పరిష్కరించడం, చర్యలు తీసుకోవడంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విఫలం అయ్యారని ఆమె తక్షణం సీఎం పదవికి రాజీనామాచేయాలని డిమాండ్ చేసారు. సీఎంకు ఉన్న అధికారులతో తక్షణ చర్యలు తీసుకోవడానికి బదులు నిరసనల పేరుతో ప్రజల దృష్టి మరల్చేందుకు మమతా ప్రయత్నిస్తున్నారని ఆమె తప్పుపట్టారు. ఒక అమ్మాయికి అన్యాయం జరిగింది. ఆమెకు న్యాయంచేసేందుకు దోషులపై చర్యలు తీసుకోవడానికి తన అధికారం ఉపయోగించవచ్చు కానీ సీఎం మమతా బెనర్జీ అలా చేయలేదని, అందుకుబదులు నిరసనల్లో పాల్గొన్నారని అసలు సమస్యనుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రయత్నిస్తున్నారని ఆశాదేవి ఆరోపించారు. రాష్ట్రాధినేత స్థానంలో ఉన్న ఆమె ఈఘటనకు కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కానీ పరిస్థితి ఎదుర్కొనడంతో విఫలమైనందుకు సీఎం పదవికి రాజీనామా చేయాలి. కోల్‌కత్తా వైద్యకళాశాలలో అమ్మాయిలకు రక్షణ లేదు. వారిపట్ల కొందరు రాక్షసులు క్రూరంగా ప్రవర్తిస్తున్నారని దేశంలో మహిళతకు భద్రత ఏస్థాయిలో ఉందో ఈఘటన ద్వారా అవగతం అవుతోందని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు దీనిని తీవ్రంగా పరిగణించాలని జూనియర్ వైద్యురాలికి ఈపరిస్థితి కల్పించిన దుర్మార్గులను కఠినంగా శిక్షించేంతవరకూ ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయని ఆవేదన వ్యక్తం చేసారు.

# సూడాన్‌లో పారామిలటరీ బలగాల దాడి: 80 మంది మృతి



**ఖర్టూం,ఆగస్టు 17:** సూడాన్‌లో సామాన్యుల ప్రాణాలు గాల్లో దీపంలా మారాయి. ప్రభుత్వం, ప్రైవేటు బలగాలు పోరులో వేరే బాధితులుగా మారుతున్నారు. సూడాన్‌లో పారామిలటరీ ర్యాపిడ్ సపోర్ట్‌ఫోర్స్ బలగాలు దాడికి పాల్పడ్డాయి. సెంట్రల్ సూడాన్‌లోని స్పిన్నర్‌లో కాల్పులు జంపడంతో దాదాపు 80 మంది ప్రాణాలు కోల్పోయారు. బాలికను కిడ్నాప్ చేసేందుకు ఆర్‌ఎస్‌ఎఫ్ ప్రయత్నించగా స్థానికులు అడ్డుకోవడంతో రక్తపాతం చోటు చేసుకుంది. అయితే, దీనిపై ఆర్‌ఎస్‌ఎఫ్ మాత్రం ఎలాంటి ప్రకటన జారీచేయలేదు. పారా మిలటరీ దాడిపై సిన్నర్ యూత్ తీవ్రనిరసన వ్యక్తం చేశారు. వారి ఆగడాలు ఎక్కువైపోయాని విమర్శలు గుప్పించారు. ఆర్‌ఎస్‌ఎఫ్ బలగాలు మా ప్రాంతంపై గురిపెట్టాయి. సిన్నార్ స్టేట్‌లోకి జలక్ని గ్రామాన్ని ముట్టడించిన ఐదు రోజుల తర్వాత దాడులకు తెగబడ్డాయి. ఇందులో 80 మందికి పైగా మృతి చెందారు. చాలా మంది గాయాల పాలయ్యారు అని వెల్లడించారు. గత జూన్ నుంచి ఆర్‌ఎస్‌ఎఫ్ బలగాలు నియంత్రణలోనే ఈ ప్రాంతం ఉంటోంది. దాదాపు 7.25 లక్షలమంది ఇప్పటి వరకు వెళ్లిపోయినట్లు అంతర్జాతీయ మేగ్రేషన్ సంస్థ ఒకటి వెల్లడించింది. సూడానీస్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య దాడుల వల్ల గతేడాది ఏప్రిల్‌నుంచి ఇప్పటివరకు 16,650 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. కోటికి పైగా సూడాన్‌ను వదిలివెళ్లినట్లు, 2కోట్ల మందిని పక్కదేశాలు తిరస్కరించినట్లు ఐక్యరాజ్యసమితి గణాంకాలు చెబుతున్నాయి.

# బీహార్‌లో కూలిన మరో వంతెన



**పాట్నా, ఆగస్టు 17:** బీహార్‌లో పాత వంతెనలు, నిర్మాణంలో ఉన్న వంతెనలు వరుసగా కుప్పకూలిన ఘటనలు ఇటీవల బెంబేలెత్తించగా, తాజాగా అగువనీఘాట్-సుల్తాన్ గంజ్ మధ్య నిర్మాణంలో ఉన్న వంతెనలోని ఒక భాగం శనివారం ఉదయం కుప్పకూలింది. నిర్మాణంలో ఉన్న ఈ వంతెనలోని వివిధ భాగాలు కుప్పకూలడం వరుసగా ఇది మూడోసారి. రోడ్ కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్ (ఆర్‌సిడి) అధికారుల సమాచారం ప్రకారం, ఈ వంతెనలోని కొంతభాగం 2023జూన్ 5న కుప్పకూలి గంగానదిలో కొట్టుకుపోయింది. ఇదే వంతెనలోని మరికొంత భాగం 2022 ఏప్రిల్‌లో కుప్పకూలింది. తాజాగా, నెంబరు 9-10 స్తంభాల మధ్య భాగం కూలిపోయింది. రూ. 1710 కోట్ల నిర్మాణ వ్యయంతో ఎస్‌పి సింగ్లా కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ ఈ వంతెన నిర్మాణం జరుపుతోంది. గంగానదిపై నిర్మిస్తున్న ఈ వంతెన నిర్మాణం వల్ల సుల్తాన్‌గంజ్, ఖగరియా, సహర్సా, మాధేపుర, సుపోల్ మధ్య ప్రయాణ సమయం ఆదా అవుతుంది. గంగానది వెంబడి ఎన్‌హెచ్ 31, ఎన్‌హెచ్ 8కలను కూడా ఈ వంతెన కలుపుతుంది. డిజైన్ లోపాలతో పాటు నిర్మాణ సామగ్రి నాణ్యతతో రాజీపడినట్లు ఐఐటి రూర్కీ నిపుణులు ఇటీవల వెల్లడించినప్పటికీ వంతెన నిర్మాణ సంస్థకే తిరిగి పునర్నిర్మాణ బాధ్యతను ఆర్‌సిడి అప్పగించింది. తొలుత నిర్మాణ కంపెనీలను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌సిడి చెప్పినప్పటికీ అదే నిర్మాణ సంస్థకు పునర్నిర్మాణ బాధ్యతలను అప్పగించింది. వంతెనల నిర్మాణంలో నాసిరకం ప్రమాణాలు పాటిస్తున్నారని పలువుఉ8 ఆందోళనలు వ్యక్తం చేసినప్పటికీ ఆర్‌సిడి కానీ, ఆర్‌సిడి బాధ్యతలు నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి విజయ్‌కుమార్ సిన్హా కానీ వాటిని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

# షేక్ హసీనాపై రెండో హత్యకేసు, గత ప్రభుత్వ కేబినెట్ మంత్రులపైనా కేసులు

**ఢాకా, ఆగస్టు 17:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై మరో హత్యకేసు నమోదయింది. ఆమెతోపాటు ఆమె కేబినెట్‌మంత్రులపైనా ఈ కేసులో నేరారోపణచేసారు. 2015లో ఒక న్యాయవాదిని కిడ్నాప్ చేసి హింసించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. న్యాయవాది సోహెల్ రాణా ఈకేసును దాఖలు చేసారు. సుప్రీంకోర్టు న్యాయవాది అయిన తనను బలవంతంగా అదృశ్యం అయ్యేటట్లు ఒత్తిడిచేసి హింసించారని ఈ కేసులో విచారించి న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికే ఒక కిరాణా షాపు యజమాని హత్య కేసుకు సంబంధించి షేక్ హసీనా, ఆదేశ మంత్రులపై కేసులు నమోదుచేసారు. రిజర్వేషన్ల ఆందోళనలతో అట్టుడికిన బంగ్లాదేశ్‌లో హసీనా రాజీనామాచేసి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. అవామీలీగ్‌పార్టీ కార్యకర్తలు, నాయకుల ఇళ్లపై ఆందోళనలు, విధ్వంసం దాడులు యధేచ్ఛగా సాగిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి హసీనా ఆమె కేబినెట్ సహచరులపై ఇపుడు ప్రతిపక్షపార్టీల సాను భూతిపరులు ఈకేసులు నమోదుచేస్తున్నారని హసీనా సహచరులు ఆరోపిస్తున్నారు. అయితే రెండో హత్యకేసుకు సంబంధించి హసీనాతోపాటు ఆమె కేబినెట్‌సీనియర్ మంత్రులు మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్‌ఖాన్, మాజీ న్యాయమంత్రి అనిశుల్ హక్, మాజీ ఐజిపి షాహిదుల్ హక్, మాజీ ర్యాపిడ్ యాక్షన్ బెటాలియన్ డిజి(రాబ్) బేనజీర్ అహ్మద్, మరో 25 మంది రాబ్ సభ్యులపైనా ఈ కేసును దాఖలుచేసారు.

ఈ ఫిర్యాదుపై ఢాకా మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఫర్జానా షకీలా సుము చౌదరి ఈ ఆరోపణలు కేసునమోదుకు పరిగణిం చేవిగానే ఉన్నాయని ఆమోదించారు.

# అత్యంత ఘనంగా 'ప్రభాస్‌హను' షురూ



సలార్, కల్కి 2898 ఎడి లాంటి వరుస బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌లతో ప్రేక్షకులని అద్భుతంగా అలరిస్తున్న రెబల్ స్టార్ ప్రభాస్ న్యూ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. ఈ లార్జర్ దెన్ లైఫ్ మూవీకి క్రియేటివ్ డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రీ మేకర్స్ నిర్మిస్తోంది. ప్రభాస్‌హను కోసం ప్రభాస్, హను రాఘవపూడి, మైత్రీ మూవీ మేకర్స్ ఫస్ట్ టైం చేతులు కలిపారు. ఈ కాంబినేషన్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ప్రభాస్‌హను హ్యూజ్ కొలాబరేషన్ మునుపెన్నడూ లేని గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించబోతోంది. డైరెక్టర్ హను రాఘవపూడి ఈ సినిమా కోసం 1940 బ్యాక్ డ్రాప్‌లో హిస్టారికల్, పవర్ ఫుల్ వారియర్ స్క్రిప్టుని సిద్ధం చేశారు. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రముఖ స్టార్‌యాక్టర్స్ మిథున్ చక్రవర్తి, జయప్రద కీలక పాత్రలు పోషిస్తున్నారు. అత్యంత భారీ బడ్జెట్, హై ప్రొడక్షన్ వాల్యూస్, వరల్డ్ క్లాస్ స్టాండర్డ్స్‌తో ఈ మూవీ తెరకెక్కనుంది. ప్రభాస్‌హను చిత్రం మూవీ టీమ్ సమక్షంలో అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ప్రభాస్, ఇమాన్వి హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ ప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో ప్రముఖ సాంకేతిక నిపుణులుపనిచేస్తున్నారు. సుదీప్ ఛటర్జీ ఐఎస్‌సి డివోపి కాగా, విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. రామకృష్ణ-మోనికా ప్రొడక్షన్ డిజైన్‌ను నిర్వహిస్తుండగా, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్. త్వరలోనే ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది. నటీనటులు: ప్రభాస్, ఇమాన్వి, మిథున్ చక్రవర్తి, జయప్రద తదితరులు.

# 'మారుతి నగర్ సుబ్రమణ్యం' విడుదలకు రెడీ

**క్రియేటివ్ జీనియస్**

సుకుమార్‌భార్య తబిత సమర్పణలో విడుదలవుతున్న సినిమా 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' రావు రమేష్ కథానాయకుడు. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మించారు. రావు రమేష్ సరసన ఇంద్రజ.. అంకిత్‌కొయ్య, రమ్యపసుపులేటి మరో జంటగా, హర్షవర్ధన్ కీలక పాత్రలో ఆగస్టు 23న సినిమా విడదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు లక్ష్మణ్ కార్య మీడియాతో మాట్లాడారు. ఈ ఇంటర్వ్యూ..


**లక్ష్మకార్య మీ గురించి చెప్పండి?** మాది తిరుపతి. స్నేహితుడికి యాక్టింగ్ అంటే ఇష్టం. అతని కోసం ఫొటో షూట్, షార్ట్ ఫిల్మ్స్ తీసేవాడిని.ఓంకార్ 'జీనియస్' షో కోసం ఆడిషన్స్ విషయం తెలిసి నేను తీసిన షార్ట్ ఫిల్మ్స్,ఫొటోలతో ఫ్రెండ్, నేను హైదరాబాద్ వచ్చాం. నా స్నేహితుడు ఎంపిక అయ్యాడు. ఈ షార్ట్ ఫిలిమ్స్ ఎవరు తీశారని అడిగితే మాఫ్రెండ్ నా గురించి చెప్పాడు. అలా 'జీనియస్'కు అతను నటుడిగా, నేను సహాయ దర్శకుడిగా చేరాం. ఆ తర్వాత ఊరు వెళ్లి గ్రాడ్యుయేషన్ (బీ ఫార్మసీ) పూర్తి చేశా. సినిమాల మీద ఆసక్తితో మళ్లీ హైదరాబాద్ వచ్చా. సినిమాటోగ్రాఫర్ శ్రీకాంత్ సరోజ్ దగ్గర సహాయకుడిగా చేరా. ఆయన సాయంతో ఆటోనగర్ సూర్యకు దర్శకత్వం శాఖలో చేరాను. ఎందుకుఇలా వెబ్ సిరీస్‌తో దర్శకుడినయ్యా. 'మారుతి నగర్ సుబ్రమణ్యం' నా రెండో సినిమా. **తొలి సినిమాకు రెండు సినిమా ఎంత గ్యాప్ వచ్చింది?** 'హ్యాపీ వెడ్డింగ్'లో ఎక్కడ తప్పు జరిగిందో తెలుసుకోవడానికి ఆర్నెల్లు పట్టింది. ఈ సారి తప్పు జరగకూడదని ఎలాగైన సక్సెస్‌కొట్టాలని ముందు కత, హీరో క్యారెక్టర్‌రాసుకున్నా.అయితే కరోనా రావడంతో అనుకోకుండా రెండేళ్లు ఖాళీగా వున్నాను. ఈ తర్వాత సినిమా స్టార్ట్‌చేశాం.

**రావురమేష్‌ని దృష్టిలోపెట్టుకుని కథ రాశారా?** ముందు కథ రాశాను. బావుంటుందని ఆలోచించి తర్వాతే రావు రమేష్ గుర్తుకు వచ్చారు. **'మారుతినగర్ సుబ్రమణ్యం' కథకు స్ఫూర్తి ఏంటి?ఏదైనా ఇన్స్పిరేషన్?** ఒక రోజునా వైఫ్ అకౌంట్‌లో 80 వేలుపడ్డాయి. ఎవరు వేశారోతెలియలేదు. ఒక వేళ పొరపాటున ఎవరైనా ఫోన్‌చేస్తారని చూశాం.ఎవరూ చేయలేదు.ఆ ఒక రోజు నా వైఫ్ అకౌంట్‌లో 80 వేలు పడ్డాయి. ఎవరు వేశారో తెలియలేదు. ఒకవేళ పొరపాటున వేస్తే ఫోన్ చేస్తారని చూశాం. ఎవరూ చేయలేదు. ఆ డబ్బులు ఖర్చు పెట్టాలా ఏం చేయాలి? అని ఆలోచించి స్నేహితులకు ఫోన్ చేసింది. మాకు తెలియదన్నారు. రెండు రోజులతర్వాత క్లారిటీ వచ్చింది. మా అత్తగారు వేశారని! ఆ రెండు రోజులు ఇంట్లో జరిగిన విషయాలు ఫన్నీగా అనిపించాయి. అల్లుఅరవింద్ డైలాగ్, అల్లు అర్జున్ స్ఫూర్తితో ఓ సాంగ్ తీశారు. ఆ కథేంటి; మా సినిమాలో రావురమేష్, అంకిత్‌కొయ్య తండ్రి కొడుకులు. అంకత్ తానొకగొప్ప ఇంటి బిడ్డను అల్లు అర్జున్ తన వైకుంఠపురంలో కాన్సెప్ట్ టైపులో తనను చినపప్పుడు మార్చేశారని అనుకుంటాడు. అల్లు అరవింద్ కొడుకుని అతని ఫీలింగ్ అల్లు అర్జున్ తన అన్నయ్య అనుకంటాడు. ప్రేమించినఅమ్మాయిని చూడానే అల్లు అర్జున్ సినిమాల్లో జరిగినట్లు ఊహించుకున్నాడు. ఇటీవల కాలంలో వచ్చిన సినిమాల్లో బెస్ట్ ఫాదర్ అండ్ సన్ రిలేషన్ 'మారుతి నగర్ సుబ్రమణ్యం' లో చూస్తారు అన్నారు.


దర్శకుడు లక్ష్మణ్ కార్య

# 'హరి హర వీర మల్లు' ప్రత్యేక పోస్టర్

పవన్‌స్టార్ పవన్‌కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న 'హరిహర వీరమల్లు' చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రంతో సినీ ప్రేక్షకులకు మునుపెన్నడూ లేని విధంగా అద్భుతమైన విజువల్ ఫీస్ట్ అందించేందుకు పవన్ కళ్యాణ్ సిద్ధం అవుతున్నారు. ఇప్పటి వరకు చేయని చారిత్రాత్మక యోధుడు పాత్రలో ఆయన కనిపించనున్నారు. కొంత విరామం తర్వాత ఆగస్టు 14 నుంచి ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ తిరిగి ప్రారంభమైన విషయం విదితమే. ప్రస్తుతం యాక్షన్ దర్శకుడు స్టంట్ సిల్వ పర్యవేక్షణలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. ఇక ఇప్పుడు చిత్ర బృందం మరో అప్డేట్ ఇచ్చింది. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న నిధి అగార్వాల్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పోస్టర్‌లో శుభాకాంక్షలు తెలిపింది. పోస్టర్‌లో నిధి మహాలక్ష్మీదేవి అవతారంగా, బంగారు చీరలో, అద్భుతంగా కనిపిస్తున్న నగలతో మెరుస్తోంది. తనదైన అందంతో ఆమె మాయ చేసేలా కనిపిస్తోంది. అణగారిన వర్గాల కోసం పాలకుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడే ఒక యోధుడిగా ఈ చిత్రంలో పవన్‌కళ్యాణ్ కనిపించనున్నారు. యువ దర్శకుడు జ్యోతికృష్ణ ఈ సినిమా దర్శకత్వం బాధ్యతలు తీసుకొని, సినీ ప్రేమికులకు, పవన్ కళ్యాణ్ అభిమానులకు వెండితెరపై ఒక అద్భుతమైన అనుభూతిని అందించడానికి సిద్ధం అవుతున్నారు. ఈప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్‌సంచలన నటుడు బాబీడియోల్, లెజెండరీ నటుడు అనుపమ్‌ఖేర్ సహా అనేకమంది ప్రముఖ నటీనటులు కూడా భాగమయ్యారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తుండగా, లెజెండరీ కళాదర్శకుడు తోట తరణి ఈ చిత్రం కోసం అద్భుతమై సెట్‌లను రూపొందిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు. లెజండరీ నిర్మాత ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు ఈ చిత్రాన్ని భారీ వ్యయంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.



# 'పద్మశ్రీ' బ్రహ్మానందం ఫస్ట్‌లుక్ రిలీజ్



హాస్య బ్రహ్మ, పద్మశ్రీ బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ఔట్ అండ్ ఎంటర్‌టైనర్ 'బ్రహ్మా ఆనందం'లో తాత, మనవళ్లుగా అలరించబోతున్నారు. ఈ చిత్రానికి ఫస్ట్ టైమర్ ఆర్‌విఎస్ నిఖిల్ దర్శకత్వం వహిస్తున్నారు. మేకర్స్ మూవీ నుంచి బ్రహ్మానందం ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఫస్ట్‌లుక్‌లో సంప్రదాయ పంచెకట్టులో, సంతోషకరమైన చిరునవ్వుతో ఆకట్టుకున్నారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ పాజిటివ్ ఇంప్రెషన్ కలిగిస్తుంది. మేకర్స్ అనౌన్స్ చేసినట్లుగా, ఈ చిత్రం ఫస్ట్‌గ్లింప్స్ ఆగస్టు 19న విడుదల అవుతుంది. స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ 100% సక్సెస్ రేట్‌తో న్యూ ఏజ్‌కంటెంట్ బెస్ట్ సినిమాలను రూపొందిస్తోంది. వారి గత చిత్రాలు మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ, మసూద బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాలను అందించాయి. దీంతో ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ హీరోయిన్స్‌గా కనిపించనున్నారు. వెన్నెలకిషోర్ ఫుల్‌లెంగ్త్ రోల్ పోషిస్తుండగా, సంపద్, రాజీవ్ కనకాల కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈచిత్రానికి శాండిల్య పిసాపాటి మ్యూజిక్ అందిస్తున్నారు. మితేష్ పర్వతనేని డీవోపీగా పనిచేస్తున్నారు. ప్రసన్న ఎడిటర్. తారాగణం: రాజా గౌతమ్, బ్రహ్మానందం, వెన్నెలకిషోర్, ప్రియావడ్లమాని. ఐశ్వర్య హోలక్కల్, సంపత్, రాజీవ్ కనకాల. సాంకేతిక సిబ్బంది: ఆర్‌విఎస్ నిఖిల్, నిర్మాత: రాహుల్ యాదవ్‌నక్కా, బ్యానర్: స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్, సమర్పణ: శ్రీమతి, సావిత్రి, శ్రీఉమేష్ యాదవ్, డివోపి: మితేష్ పర్వతనేని, సంగీతం: శాండిల్య పీసపాటి, ఎడిటర్: ప్రసన్న, ఆర్ట్ డైరెక్టర్: క్రాంతి ప్రియం, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: పి.దయాకార్ రావు, పీఆర్వో: వంశీ శేఖర్, పబ్లిసిటీ డిజైన్స్: మాయా బజర్. స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. సావిత్రి, శ్రీ ఉమేష్ యాదవ్ సమర్పిస్తున్నారు.




# 'రేవు' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

వంశీ రామ్ పెండ్యాల, అజయ్, స్వాతి భీమిరెడ్డి, ఏపూరి హరి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా రేవు. ఈ చిత్రాన్ని సంహిత్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్, పారుపల్లి ప్రొడక్షన్ పై నిర్మాత డా. మురళీ గింజుపల్లి, నవీన్ పారుపల్లి సంయుక్తంగా నిర్మించారు. నిర్మాణ సూపర్ విజన్‌గా జర్నలిస్ట్ ప్రభు, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు వ్యహరిస్తున్నారు. హరినాథ్ పులి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ఆగస్టు 23న రిలీజ్ కానుంది. ఈ క్రమంలో ట్రైలర్ లాంచైంది ఈ మేరకు నిర్వహించిన ఈవెంట్‌లో దిల్‌రాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు.దిల్‌రాజు మాట్లాడుతూ, కొత్తవాళ్లు.. కొత్తవాళ్లతో ప్రయోగం చేస్తూనే ఉంటారు. కానీ 99 శాతం ఫెయిల్యూర్..వన్‌పర్సెంట్‌సక్సెస్ ఉంటుంది. ఇలాంటి సినిమాను తీయడం గొప్ప కాదు. ప్రేక్షకుడ్ని థియటర్ వరకు తీసుకు రావడం గొప్పవిషయం. రేవు కాన్సెప్ట్‌బాగుంది. రాంబాబు, ప్రభు నాకు చాలా మంచి సన్నిహితులు. వారు ఈచిత్రం గురించి చెప్పారు. వీళ్ల వెనకాల ఉండి సినిమా తీశారు. కాబట్టి నేను ముందుండి నడింపించాలని అనుకున్నాను. ఇంతవరకు వీళ్ల సినిమాని చూసి రివ్యూ రాశారు. ఇప్పుడు వీళ్ల సినిమాను తీశారు. కాబట్టి వీళ్ల సినిమాని చూసి నేను రివ్యూ రాస్తా అని అన్నారు.దర్శకుడు కోదండ రామిరెడ్డి మాట్లాడుతూ, మురళీ నాకు ఎంతోకాలం నుంచి పరిచయం. ఈమూవీ పెద్ద విజయం సాదించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ, సినిమాను నేను చూశాను దీన్ని ముందుకు ఎలా తీసుకెళ్లాలని అనుకున్నారు. ఈ టైంలోనే ఎన్నారై నిర్మాత మురళీ పరిచయం అయ్యారు. వారు కూడా ఈ సినిమాను చూసి రిలీజ్ చేసేందుకు ముందుకువచ్చారు. తక్కువ బడ్జెట్ లోనే ఉన్న పరిమితులతో ఎంత అద్భుతంగా సినిమాను తీయవచ్చొ ఉదాహరణగా నిలుస్తుంది. నిర్మాత మురళీ మాట్లాడుతూ, ఈ చిత్రాన్ని నాకు రాంబాబు, ప్రభు చూపించారు.



# అక్టోబర్‌లో 'యూఐ ది' రిలీజ్

కన్నడ సూపర్, స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వం వహిస్తున్న మూవీ యూఐ ది మూవీ. లహరి ఫిల్మ్స్, జి మనోహరన్ అండ్ వీనస్ ఎంటర్‌టైనర్స్, కేపీ శ్రీకాంత్ నిర్మాతలుగా, నవీన్ మనోహరన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. యూనిక్ టీజర్‌తో వీక్షకులను ఫాంటసీ ప్రపంచంలోకి తీసుకెళ్లారు ఉపేంద్ర. తాజాగా మేకర్స్ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రాన్ని అక్టోబర్‌లో రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ఉపేంద్ర రూలర్ లుక్ అదిరిపోయింది. ఈ చిత్రంలో రీష్మా నానయ్య(లీడ్ యాక్టర్), నిధి సుబ్బయ్య, మురళీశర్మ అండ్ పి. రవిశంకర్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కాంతార ఫేమ్ అంజనీష్ బి లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఆర్ట్ డైరెక్టర్: శివకుమార్‌జె (కెజిఎఫ్1 అండ్ 2 ఫేమ్), సినిమాటోగ్రఫీ హెచ్‌సివేణుగోపాల్ (ఎఅండ్ హెచ్2ఓఫేమ్),విఎఫ్ఎక్స్‌ని నిర్మల్ కుమార్ (విక్రాంత్‌రోనాఫేమ్) పర్యవేక్షిస్తున్నారు.



# 'కార్తికేయ2'కి నేషనల్ అవార్డ్ రావడం చాలా హ్యాపీ

'కార్తికేయ2 చిత్రానికి నేషనల్ అవార్డ్ రావడం మా సంస్థకు మైల్‌స్టోన్ మూమెంట్ అన్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్. నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా చందూ మొండేటి దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్‌బ్యానర్‌పై నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఎపిక్ బ్లాక్‌బస్టర్ మూవీ 'కార్తికేయ2' ఉత్తమ ప్రాంతీయ చిత్రం (తెలుగు)గా నేషనల్ అవార్డ్ గెలుచుకుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రెస్‌మీట్‌ని నిర్వహించారు. ప్రెస్‌మీట్ నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, కార్తికేయ2 చిత్రానికి నేషనల్ అవార్డు రావడం మా సంస్థ పీపుల్ మీడియా ప్యాక్టరీకి మైల్ స్టోన్ మూమెంట్. ఇది మా మొదటి నేషనల్ అవార్డ్. మా అభిషేక్‌కి సెకండ్ నేషనల్ అవార్డ్. ఈ సందర్భంగా నిఖిల్‌కి థాంక్స్ చెబుతున్నాను. నిఖిల్ మాకు డైరెక్టర్ చందూ మొండేటితో పరిచయం చేశారు. కార్తికేయ 2 అభిషేక్, మేము కలిసి చేసిన సినిమా. కార్తీకేయ 2 మొదలు పెట్టిన పెట్టినప్పుడే పెద్ద సినిమా అనుకున్నాం. కానీ ఇంత సక్సెస్ సక్సెస్ ఉందని ఊహించలేదు. తెలుగు ప్రేక్షకులే కాకుండా పాన్ ఇండియాతో యూస్ ఆడియెన్స్ అద్భుతంగా ఆదరించారు. ఈ రోజు మైల్‌స్టోన్ నేషనల్ అవార్డ్ రావడం చాలా ఆనందంగా వుంది. మా సంస్థకు ఇది చాలా గొప్ప విషయం. కార్తికేయ 3 డెఫినెట్‌గా వుంటుంది' అన్నారు. నిర్మాత అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ, కృష్ణఈజ్ ట్రూత్. ఈ రోజు మరోసారి ప్రూఫ్ అయింది. ఈ అవార్డ్ కృష్ణుడే తీసుకొచ్చారని భావిస్తున్నాను. ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. మా సినిమాలన్నింటికీ ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు. నిఖిల్ చందూ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు, వారితో మా కొలాబరేషన్ కొనసాగుతుంది' అన్నారు. డైరెక్టర్ చందూ మొండేటి మాట్లాడుతూ, కార్తికేయ2 అద్భుత విజయం సాధించినప్పుడు ఎంత హ్యాపీగా ఫీలయ్యామో ఇప్పుడు అదే ఫీలింగ్‌లో వున్నాం. నేషనల్ అవార్డ్ మరింత బాధ్యతని పెంచింది. కార్తీకేయ3 ఖచ్చితంగా వుంటుంది. ప్రస్తుతం రైటింగ్‌లో వుంది. కార్తీకేయ2 తర్వాత దానిపై అంచనాలు ఎంతలా పెరిగాయో మాకు తెలుసు. ఆ అంచనాలకు తగ్గట్టుగా కార్తీకేయ 3 వుంటుంది. నేషనల్ అవార్డ్ రావడం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. థాంక్ యూ జూరీ మెంబర్స్ జై కృష్ణ అన్నారు.




# 'తంగలాన్' హయ్యేస్ట్ ఓపెనింగ్స్

చియాన్ విక్రమ్ హీరోగా నటించిన పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్' ఈ నెల 15న థియేటర్స్‌లోకి వచ్చి అన్ని చోట్ల నుంచీ బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకుంది. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించగా.. నీలమ్ ప్రొడక్షన్‌తో కలసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించారు. 'తంగలాన్' సినిమాకు వస్తున్న హ్యూజ్ రెస్పాన్స్ పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. నిర్మాత కే ఈ జ్ఞానవేల్ రాజ. ఒక మంచి సినిమాను ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకాన్ని 'తంగలాన్' నిలబెట్టిందని ఆయన అన్నారు. తాజా ఇంటర్వ్యూలో 'తంగలాన్' సినిమా సక్సెస్ గురించి నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా మాట్లాడారు.

'తంగలాన్' సినిమాకు మంచి ఓపెనింగ్స్ వస్తున్నాయి. మేము ఇంత భారీ ఓపెనింగ్స్ తెలుగులో ఎక్స్‌పెక్ట్ చేయలేదు. మేము అనుకున్నదానికంటే రెట్టింపు కలెక్షన్స్ వస్తున్నాయి. కలెక్షన్స్‌తో మేము ఆశ్చర్య పోతున్నాం. ఏ,బీ,సీ సెంటర్స్ అన్నింటా మంచి వసూళ్ళు వస్తున్నాయి. చియాన్ విక్రమ్ కెరీర్‌లో ఇవే హయ్యెస్ట్ ఓపెనింగ్స్. 200కోట్ల రూపాయల వరకు రాబడుతుందని ఆశస్తున్నాం. అందుకే టీమ్‌థియేట్రికల్ విజిట్‌కు వెళ్తున్నారు. ఆడియెన్స్‌కు తంగలాన్‌ను మరింత చేరువచేయాలని ప్రయత్నిస్తున్నాం. విక్రమ్ కూడా తెలుగులో బాగా ప్రమోట్ చేస్తున్నారు. హైదరాబాద్‌తో పాటు విజయవాడ కూడా వెళ్లారు. తమిళంలో తంగలాన్‌తో పాటు డీమాంటీ కాలనీ2 కూడా రిలీజైంది. తంగలాన్‌కు బిగ్ ఓపెనింగ్స్ వచ్చాయి. డీమాంటీ కాలనీ2 కూడా బాగానే ఆడుతోంది. తెలుగులో మాతోపాటు 15న రిలీజైన అన్ని సినిమాలు బాగా ఆడాలని కోరుకున్నాను. ఇప్పుడు అదే మాట చెబుతున్నా. తంగలాన్‌కు థియేటర్స్ పెరుగుతున్నాయి. అన్ని ఏరియాల్లో స్క్రీన్స్‌యాడ్ చేస్తున్నారు. హిందీలో మూడు బిగ్ ఫిల్మ్స్ రిలీజ్ అయ్యాయి. అందుకే అక్కడ రిలీజ్ 30వ తేదీన చేస్తున్నాం.మిగతా అన్ని భాషల్లో 30న తంగలాన్ రిలీజ్‌కు రాబోతోంది. మా సంస్థ నుంచి బడ్డీ, తంగలాన్ రెండూ భిన్నమైన సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. నిర్మాతగా నేనెప్పుడూ దర్శకుడినే నమ్ముతాను. ఆ తర్వాత స్క్రిప్ట్. పా రంజిత్ ఎంత బాగా మూవీ చేయగలరో నాకు తెలుసు. నాకు చియాన్ విక్రమ్‌తో మూవీ చేయాలనే డ్రీమ్ ఉండేది. విక్రమ్ తంగలాన్ చేసేందుకు ముందుకు రావడం ఇంకా సంతోషంగా అనిపించింది.ఈమూవీ సక్సెస్ తర్వాత విక్రమ్‌తో ఇంటికి బొకే పంపాను. ఆయన ఫోన్ చేసి మాట్లాడారు. కలెక్షన్స్ ఎలా ఉన్నాయి కనుక్కున్నా రు. మా స్టూడియో గ్రీన్ సంస్థలో చేసిన మొదటి సినిమా పరుత్తి వీరన్ పీరియాడిక్ మూవీ. ఇలాంటి ప్రయత్నాలు మేము గతంలోనే చేశాం. అయితే తంగలాన్ లాంటి మూవీ చేయాలంటే కనీసం పదీ పదిహేనేళ్ల టైమ్ పడుతుంది.





తిరుపతి ఐఐటిలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న డైరెక్టర్ సత్యనారాయణ

# తిరుపతి ఐఐటిలో నేషనల్ స్పేస్ డే పోటీలు

### వెయ్యిమంది విద్యార్థులు హాజరు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తికి సుమారు 15కిలోమీటర్ల దూరంలో ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలోని తిరుపతి ఐఐటిలో శనివారం నేషనల్ స్పేస్డే సందర్భంగా జిల్లాలోని పలు పాఠశాలల నుంచి సుమారు వెయ్యి మంది విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు. డైరెక్టర్ సత్యనారాయణ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ తిరుపతి ఐఐటిని అంతర్జాతీయ స్థాయిలో తీర్చి దిద్దుటకు ప్రణాళికా బద్దంగా ముందడుగు వేస్తున్నామని వివరించారు. అనతి కాలంలోనే తిరుపతి ఐఐటి గుర్తింపు సాధించుకుందన్నారు. ఇక్కడ విద్యతో పాటు సామాజిక కార్యక్రమాలు జీవితానికి సంబంధించిన అంశాలపై దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. ఉత్తమ విద్యావిలువలను బోధిస్తున్నట్లు వివరించారు. చదువు ఒక్కటే కాదని ప్రశాంతత అవసరమని విద్యా విధానాలను రూపొందించి అమలు చేస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరిలో ప్రతిభ ఉంటుందని అలాంటి వారిని ప్రోత్సహించుటకు ఇక్కడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఐఐటిపై విద్యార్థులకు అవగాహన కల్పించుటకు, ఇలాంటి విద్యాసంస్థలో చదవాలనే పట్టుదల కోసం చుట్టుపక్కల ఉన్న పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి క్యాంపస్‌ను చూసే అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. కాగా శ్రీహరికోటలోని ఎస్‌డిఎస్‌సిలో చీఫ్ జనరల్ మేనేజర్ డాక్టర్ టివి రమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సాలిడ్ మోటార్స్ ప్రోపెల్లేంట్ కాంప్లేక్స్‌కు సంబంధించి విద్యార్థులకు వివరించారు. మరో అతిథిగా బెంగుళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయంలోని శాటిలైట్ నావిగేషన్ ప్రోగ్రామ్స్‌కు సంబంధించిడాక్టర్ మనీష్ సక్సేనా వివరించారు. విద్యార్థులకు పోటీలు: తిరుపతి ఐఐటిలో జాతీయ స్పేస్ డే సందర్భంగా శనివారం జిల్లాలోని పలు పాఠశాలల నుంచి సుమారు వెయ్యి మంది విద్యార్థులకు క్విజ్, పెయింటింగ్,ప్రాజెక్టు ఎగ్జిబిట్‌లను నిర్వహించారు.ఇక్కడ నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపారు.

విద్యార్థుల్లో నిగూఢంగా ఉన్న విజ్ఞానాన్ని వారిలోని ప్రతిభను బయటకు తీయటానికి పోటీలుఎంతో ఉపయోగ పడతాయని వక్తలు వివరించారు. విద్యా, వైజ్ఞానిక మనస్తత్వం కలయికగా అభివర్ణించారు.

యువతరంలో అవిష్కరణలు, ఉత్సుకతను పెంపొందించుటకు, అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించటమే కాకుండా విద్యా సంస్థల పాత్రను నిర్వాహకులు, వక్తలు, అతిథులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు.



## ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్

**విజయవాడ.ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ అధ్యక్షుడిగా విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు(ఎంపీ) కేశినేని శివనాథ్(చిన్ని) ఎన్నికయ్యారు.ఈ కార్యవర్గ ఎన్నికలు ఏసీఏ సమావేశంలో జరిగాయి.ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా వెంకట ప్రశాంత్,కార్యదర్శిగా సానా సతీష్, సంయుక్త కార్యదర్శిగా విష్ణుకుమార్ రాజు.కోశాధికారిగా శ్రీనివాస్. కౌన్సిలర్‌గా గౌరు విష్ణుతేజ్ ఎన్నికయ్యారు.ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ గత ప్రభుత్వంలో ఉన్న కార్యవర్గంపై పలు ఆరోపణలు వచ్చాయి.గత కార్యవర్గంపై పలు ఆరోపణలు వచ్చాయి.ఆ కార్యవర్గం ఏసీఏ నిర్వహణలో పలు అవకతవకలకు పాల్పడినట్లు అభియోగాలు వచ్చాయి.ఈ క్రమంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దాంతో పాత కార్యవర్గం రాజీనామా చేసింది.ఈ నేపధ్యంలో అసోషియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ ఎన్నికను అధికారంగా సెప్టెంబరు 8న ఏసీఏ వెల్లడిస్తుంది.

# తిరుమల సమాచారం

## భక్తులకు పారదర్శకంగా తాజా సమాచారం

### - వసతికల్పనలో గదుల ఖాళీ వివరాలు వెల్లడించాలి
### - సిఆర్‌ఒ తనిఖీల్లో టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,ఆగస్ట్ 17ప్రభాత వార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులకు పారదర్శకంగా గదుల ఖాళీలలు, వసతిసముదాయాల్లో లాకర్ల వివరాలు తాజా సమాచారం తెలిసేలా చూడాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశించారు. ఇక్కడే గదుల కోసం ముందస్తుగా పేర్లు నమోదుచేసుకునే భక్తులకు ఎప్పటికప్పుడు పూర్తి వివరాలు తెలిసే ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డులు, ఇన్ఫర్మేషన్ కియోస్క్‌లను పనిచేసేలా చూడాలన్నారు. ఎక్కడెక్కడ ఎన్ని గదులు ఖాళీ ఉన్నాయి, లాకర్లు ఎన్ని అందుబాటులో ఉన్నాయనే విషయం ప్రకటన చేస్తూ ఉండాలన్నారు. వారాంతం శనివారం తిరుమలలో సామాన్యభక్తుల రద్దీ పెరగడంతో వసతి కల్పనకు సంబంధించి టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఎస్ఇ 2 సత్య నారాయణ, ఇఇలు వేణుగోపాల్, శ్రీనివాసులుతో కలసి టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి తనిఖీలు చేశారు. తొలుత తిరుమలలోని సిఆర్‌ఒ (కేంద్రీయ విచారణ కార్యాలయం) సామాన్య భక్తులు గదులు పొందే విధానం, ఇక్కడ గదులు బుక్‌చేసుకునే వివరాలు పరిశీలించారు. ఎప్పటికప్పుడు తిరుమలలో భక్తులకు ఎన్ని గదులు ఖాళీగా ఉన్నాయి, అందుబాటులో ఉన్నాయనే సమాచారాన్ని ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గదుల లభ్యతను బట్టి వసతి కోసం నిరీక్షించే సామాన్యభక్తులకు కేటాయించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. అనంతరం సప్తగిరిసత్రాల్లో గదులను పరిశీలించారు. ఇక్కడ మంచాలు, పరుపులు, బాత్‌రూమ్‌లలో పరిశుభ్రత, స్విచ్‌బోర్డులు, జలప్రసాదం, దుప్పట్లను తనిఖీ చేసి వెంటనే ఆధునీకరించాలని సూచించారు. ఇక్కడ కర్నాటక, కళ్ళకురిచి యాత్రికులతో మాట్లాడి కౌంటర్ల వద్ద గదుల కేటాయింపు సేవలను, ముందుగా గదులు బుక్‌చేసుకునే విషయాలపై ఆరా తీశారు.

మంచి విధానం బావుందని, అయితే గదుల కేటాయింపు ఆలస్యమవుతోందని భక్తులు ఇఒ,అవనపు ఇఒ దృష్టికితీసుకువచ్చారు. ఈతనిఖీల్లో విజిలెన్స్ వింగ్ విఎస్ఒ నెట్టంతులసీ వెంకటరామ్ కుమార్, విఎస్ఒ అల్లం సురేంద్ర, ఎఇఒ నాయుడు పాల్గొన్నారు.

## జాతీయ చలనచిత్ర పురస్కార విజేతలకు పవన్‌కళ్యాణ్ అభినందనలు

**విజయవాడ ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ చలనచిత్ర 70వ పురస్కారాలకు ఎంపికైన నటీనటులు, దర్శక నిర్మాతలు, సాంకేతిక నిపుణులకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాన్ అభినందనలు తెలిపారు. ఆ మేరకు ఆయన ఎక్స్‌వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు.ఉత్తమ ప్రాంతీయ చిత్రాల విభాగంలో తెలుగు నుంచి కార్తికేయ-2 అవార్డు పొందటం సంతోషకరం.అలాగే ఉత్తమ నటుడు రిషబ్ శెట్టి, ఉత్తమ నటి నిత్యమీనన్, తెలుగు ప్రేక్షకులను మెప్పించిన అనువాద చిత్రాలు పొన్నియన్ సెల్వన్, కాంతారా, తిరు చిత్రంబళం , కేజీఎఫ్-2 లు వివిధ కేటగిరీల్లో పురస్కారాలు పొందినందుకు అభినందనలు తెలిపారు.. జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో ఉత్తమ నృత్య దర్శకుడిగా ఎంపికైన జానీ మాస్టర్‌కు పవన్‌కళ్యాన్ అభినందనలు తెలిపారు. జానీ మాస్టర్ నిబద్ధత, పట్టుదలతో, శ్రమతో అంకితభావంతో ఈ స్థాయికి చేరుకున్నారని వ్యాఖ్యానించారు.తెలుగు చలనచిత్ర పరిశ్రమలో బలపడుతున్న సృజనాత్మక ఆలోచన విధానం అభినందనీయ మన్నారు. సామాజిక ప్రయోజనంతో పాటు ప్రేక్షకులను రంజింప చేసే చిత్రాలు మరిన్ని రావాలన్నారు.

## కేరళకు రూ.10 కోట్ల విరాళం ప్రకటించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** కేరళ సిఎం సహాయ నిధికి రూ.10 కోట్ల విరాళాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. విపత్తుబారిన పడిన వయనాడ్‌లో సహాయక చర్యల నిమిత్తం ఆర్థిక సాయం అందించాలని చంద్రబాబు ఆదేశాలివ్వడంతో నిధులు విడుదల చేస్తూ రెవెన్యూ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వయనాడ్‌లో భారీ వర్షాలు , వరద తాకిడికి ఇటీవల కొండచరియలు విరిగిపడటంతో భారీ ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం సంభవించాయి, ఇంకా అక్కడి పరిస్థితులు పూర్తిగా అదుపులోకి రాలేదు.ఈ దశలో కేరళ ఆర్థికంగా ఎంతో నష్టపోయింది.అక్కడి బాధితులను ఆదుకునేందుకు ఏపీ ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు .కేరళకు ప్రకటించిన రూ.10కోట్లు ఆర్థిక చేయూతను ఏపీ ప్రభుత్వం చెక్‌రూపంలో కేరళకు పంపించనున్నట్లు సమాచారం.

## కోల్‌కత్తా వైద్యురాలి ఘటనపై కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ఆవేదన

**విజయవాడ ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** కోల్‌కతాలో జరిగిన వైద్యురాలి అత్యాచార ఘటన తీవ్ర ఆవేదనకు గురి చేసిందని కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహననాయుడు "ఎక్స్" వేదికగా వ్యాఖ్యానించారు. ఇది ఒక మహిళకో, ఒక కుటుంబానికో జరిగిన నష్టం కాదు. యావత్ సమాజమే సిగ్గు పడాల్సిన ఘటన ఇది. అఘాయిత్యానికి పాల్పడిన నీచులను కఠినంగా శిక్షించాలి. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటే విధంగా కఠినమైన శిక్షలు అమలు చేయాలి.

## హాథీరాంజీమఠం భూములను కాపాడండి

### - జాతీయ ఎస్టీకమిషన్ సభ్యుడికి వినతి



**తిరుపతి,ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామితో పాచికలు ఆడిన పరమభక్తుడు హాథీరాంజీబావాజీకి సంబంధించిన కోట్లాదిరూపాయలు విలువైన భూములు కబ్జారాయుళ్ళ చేతినుండి కాపాడాలని తిరుపతికి చెందిన బిజెపి నేత పి.నవీన్‌కుమార్‌రెడ్డి కోరారు. శనివారం తిరుపతికి విచ్చేసిన జాతీయ ఎస్టీకమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్‌నాయక్‌ను తిరుపతిలోని పద్మావతి అతిథిగృహంలో నవీన్ మర్యాద పూర్వకంగా కలిశారు. హాథీరాంజీబావాజీకి తిరుపతి, తిరుమలలోనేగా పరిసరాల్లో కోట్లాదిరూపాయలు విలువచేసే భూములున్నాయని, ఇవి రాజకీయ నాయకుల చేతుల్లో ఆక్రమణలకు గురయ్యాయని లేఖలో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి సమగ్ర సమాచారం త్వరలోనే మీకు అందజేస్తానని నవీన్ తెలిపారు. టిటిడిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఎస్టీ ఉద్యోగులకు గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలపై విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు. నెలరోజులు గడువు ఇస్తున్నానని, టిటిడిలో ఎస్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నాయక్ టిటిడి అధికారులను ఆదేశించారు.

## మహాపూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు

**తిరుమల,ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆనందనిలయంలోని సంపంగిప్రాకారంలో మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు మూడురోజులు జరిగిన పవిత్రోత్సవాలు శనివారం సాయంత్రం మహాపూర్ణాహుతితో ముగిశాయి. శనివారం ఉదయం తిరుమలేశుని ఆలయంలోపల సంపంగి ప్రాకారంలో వేడుకగా శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు యాగశాలలో హోమాలు వైదిక కార్యక్రమాలను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు,పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరిజలంతదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం మహాపూర్ణాహుతి సమర్పించారు. అనంతరం ఉభయ దేవేరులతో మలయప్పస్వామి ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయంగారు, చిన్నజీయంగారు,టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం , విజిలెన్స్ వింగ్ విఎస్ఒ నెట్టం తులసీ వెంకటరామ్ కుమార్, విఎస్ఒ అల్లం సురేంద్ర,ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## కొండపై అనధికార హాకర్ల గొడవ

**తిరుమల,ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి:** బ్రతుకుదెరువుకోసం ఎక్కడెక్కడ నుండో వచ్చి తిరుమలలో అనధికారికంగా పలు రకాల వ్యాపారాలు చేసుకుంటున్న ఇద్దరు హాకర్లు గొడవపడ్డారు. శనివారం మధ్యాహ్నం నందకం సమీపంలో జరిగిన ఈ గొడవలో నల్గొండ,తిరుపతికి చెందిన హాకర్లు శ్రీనివాస్, శ్రీకాంత్ గాజుసీసాలతో దాడిచేసుకున్నారు. ఇద్దరూ కూడా సబ్బులు, నూనెలు, ఇతరత్రా చిన్నచిన్న వస్తువులు భక్తులకు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇద్దరూ కూడా అన్నప్రసాదం భవనంలో అన్నప్రసాదాలు స్వీకరించి తిరుమలలోనే మకాంవేస్తారు. వ్యాపారంలో తేడాలతో ఈ గొడవకు దిగారు. ఇద్దరిపై తిరుమల 2టౌన్‌పోలీసులు కేసు నమోదు చేశారు. అనధికార హాకర్లను తరిమివేయాలని భక్తులు కోరుతున్నారు.

## బిఎల్‌ఒలకు గౌరవ వేతనం వెంటనే ఇప్పించాలి

**విజయవాడ, ఆగస్టు 17, ప్రభాత'వార్త' :** ఏపిలో విఆర్‌వోలు, సచివాలయ సిబ్బంది, ఇతర సిబ్బంది బిఎల్‌ఒలుగా ఎంతో కష్టపడి పనిచేస్తున్నందేప 64వేల 165 మంది బిఎల్‌ఒలకు వెంటనే చెల్లించాల్సిన గౌరవవేతనాన్ని చెల్లించాలని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఖర్చు పెట్టిన డబ్బులు కూడా ఇప్పటికీ ఇవ్వలేదని, రాష్ట్ర ప్రధానాధికారి వెంటనే చర్యలు తీసుకుని బిఎల్‌ఒలకు గౌరవవేతనం వెంటనే చెల్లించాలన్నారు. బిఎల్‌వో విధులు నిర్వహించాలంటే ముందుగా పాతబకాయిలు చెల్లించాలని భూపతిరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు డిమాండ్ చేశారు.

## ఎర్రచందనం స్మగ్లింగ్‌లో ముద్దాయిలకు ఏడాది కఠిన శిక్ష, జరిమానా

**తిరుపతి,ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి శేషాచలం అటవీప్రాంతం నుండి ఎర్రచందనం అక్రమరవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడిన కేసులో ముగ్గురు ముద్దాయిలకు ఏడాది కఠిన కారాగారశిక్ష, ఒక్కొక్కరికి 10వేల రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. జరిమానా నిందితులు చెల్లించకపోతే అదనంగా మరో మూడునెలలు సాధారణ జైలుశిక్ష విధించారు. తిరుపతి జిల్లా భాకరాపేట పోలీసుస్టేషన్ పరిధిలో 2014 సెప్టెంబర్‌లో బోరెడ్డిగారిపల్లి ఎస్టీకాలనీ వద్ద అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం దుంగలు,మరణాయుదాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులు మిట్టపల్లి ధనంజయరెడ్డి(36), తుపాకుల రామచంద్ర(45), తుపాకుల వెంటకరామయ్య(50)లను కోర్టులో హాజరుపరిచారు.

ఈ కేసులో పూర్తిసాక్ష్యా ధారాలు పరిశీలించిన ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి జస్టీస్ ఎ.నారాయణమూర్తి నిందితులపై శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

## అన్నప్రసాదాల నాణ్యత,రుచి మెరుగైంది

### - టిటిడి ఇఒ శ్యామలరావుతో భక్తులు



**తిరుమల,ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి:** నెలరోజుల పరిశీలన, పర్య వేక్షణ.... వంటపాత్రల మార్పు, ఆధునిక పరికరాలు ఏర్పాటు వెరసి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో భక్తులకు వడ్డిస్తున్న అన్నప్రసాదాలు నాణ్యత, రుచి మెరుగైందని పలువురు భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. గతంలో అన్నం ఉడికీ ఉడకదని, గడ్డకట్టుకుపోయేదని, సాంబారులో కారంపొడి అధికంగా ఉండి మంచినీళ్ళులా ఉండేదని అసంతృప్తి చెందారు. అంతేగాక గత జులైలో టిటిడి ఇఒగా జె.శ్యామలరావు, ఆగస్ట్‌లో అదనపు ఇఒగా చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి బాధ్యతలు చేపట్టిన తొలిరోజు నుండి అన్నప్రసాదాలు నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. దీనిఫలితంగా ప్రస్తుతం తిరుమలకు వస్తున్న భక్తులు నాణ్యతతో కూడిన అన్నం, సాంబారు. రుచికరంగా చిక్కటి మజ్జిగ,స్వీట్‌పొంగల్ నాణ్యతగా ఉన్నాయని కితాబిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, అన్నప్రసాదం అధికారులతో కలసి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో అన్నప్రసాదాలు తనిఖీ చేశారు. అక్కడ అప్పటికే అన్నప్రసాదాలు స్వీకరించిన భక్తులతో మమేకమై రుచి,నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. మరింత రుచి పెరిగిందని చెప్పడంతో భక్తుల్లాగా ఇఒ కూడా అన్నప్రసాదాలు స్వీకరించారు. అన్నం రుచిని పెంచడంతో ఇప్పుడంతా సంతృప్తికరంగా భక్తులు స్వీకరిస్తున్నట్లు ఇఒ తెలిపారు. అన్నప్రసపాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

# వెంకయ్య జీవితం దేశం కోసం అంకితం

## 23యేళ్ల సేవా ప్రస్థానం అంకెలు కాదు, స్ఫూర్తిదాయక గమనం : ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్



స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసిన ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్, మంత్రులు

**వెంకటాచలం(నెల్లూరు) ఆగస్టు 17 ప్రభాతవార్త** వెంకయ్యానాయుడు జీవితాన్ని దేశం కోసం అంకీతం చేశారని అలాంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారని,ఆయన అలోచనలు మహోన్నతమైనవని,గ్రామీణ ప్రాంతాలతో మమేకమై ఉందిని భారత దేశ ఉపరాష్ట్రపతి జగదీఫ్ ధన్‌ఖడ్ పేర్కొన్నారు.నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో నిర్వహించిన 23 ఏళ్ళ సేవా ప్రాస్దాన ఉత్సవాలకు ముఖ్య అతిదిగా ఉప రాష్ట్రపతి జగదీఫ్ ధన్‌ఖడ్,రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులతో కలిసి పాల్గొన్నారు.ముందుగా అక్షర విద్యాలయాన్ని సందర్శించి, సోమా శిక్షణ నైపుణ్యా శిక్షణ కేంద్రములో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థు లతో కాసేపు ముచ్చ టించి నైపుణ్యా కార్య క్రమ వివరాలను అడిగి తెలుచుకున్నారు. స్వామి వివేకానంద విగ్రహనికి పూలమా లలు వేసి నివాళ్లుర్పిం చారు.అక్షర విద్యార్దులు నిర్వహించిన సాంస్కృ తిక కార్యక్రమాలు తిల కించారు.అక్కడ నుంచి స్వర్ణభారత్ ట్రస్ట్‌కు చేరుకోని ట్రస్ట్ అవరణంలో నూతనంగా నిర్మించిన అడ్మిన్ బిల్డింగ్‌ను ప్రారంభించారు.ట్రస్ట్ ఆవరణంలో మొక్కలు నాటారు. స్వర్ణభారత్ ట్రస్ట్, భగవాన్ మహవీర్ వికలాంగ్, సహయ సమితి ఆద్వర్యంలో సంయక్తంగా నిర్వహించిన జైపూర్ ఫుట్ ఉచిత శిబరాన్ని సందర్శించి కొందరికి కృత్రిమ అవయవాలను అందజేశారు.ట్రస్ట్ అవరణంలో ఉన్న దంత వైద్యశాల,బిడ్జిన్యూల్ వైద్యశాలను సందర్శించారు. ట్రస్ట్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు గురించి వెంకయ్యానాయుడు ఉపరాష్ట్రపతికి వివరించారు.స్వర్ణభారత్ ట్రస్ట్‌లో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకుల్లో ఉపరాష్ట్రపతి పాల్గోన్నారు.

ఉపరాష్ట్రపతి మాట్లడుతూ స్వర్ణభారత్ ట్రస్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలో ఉన్న నిరుద్యోగులకు అనేక నైపుణ్యాబివృద్ది కార్యక్రమాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చి సోంత కాలమీద నిలబడే విదంగా చేస్తున్న సేవలు అబినంద నీయమన్నారు.

## జనరేటర్‌లో చిక్కుకుని బాలిక మృతి



జనరేటర్‌లో చిక్కుకుని మృతి చెందిన నవ్య శ్రీ

**వాకాడు, ఆగస్టు 17, ప్రభాతవార్త** పొట్టకూటి కోసం దాదాపు 150 కిలోమీటర్లు దూరం నుంచి వచ్చి ఓ బాలిక తిరిగిరాని లోకాలు వెళ్ళి, ఆ తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చిన ఘటన మండల కేంద్రమైన చిత్తూరు జిల్లా వాకాడులో చోటు చేసుకుంది. చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం మగ్రిమాకుల కంద్రిగ చెందిన 6వ తరగతి విద్యార్థిని బండి నవ్యశ్రీ (11) శనివారం తెల్లవారు జామున ప్రమాదవశాత్తు తన జడ జనరేటర్‌లో చిక్కుకుని మృతి చెందింది. స్థానికుల వివరాల మేరకు చిత్తూరు జిల్లా నుంచి రెండు ప్రాంతాలకు చెందిన కోలాట కళాకారుల బృందాలు దాదాపు 20 మందికి పైగా వాకాడులోని ఓ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అందులో ఒకే బంధువర్గానికి చెందిన 5 మంది కళాకారుల్లో నవ్యశ్రీ ఉంది. నవ్యశ్రీ తన తల్లి చిట్టెమ్మతో పాటు తమ కుటుంబ సభ్యులతో కలిసి రాత్రంతా ఎంతో ఉత్సాహంగా కోలాటం ప్రదర్శించింది. మరో అరగంటలో కార్యక్రమం ముగిసిపోతుందన్న ఆనందంలో నవ్యశ్రీ మృతి తీరని విషాదం నింపింది. తెల్లవారు జామున అలసటకు గురైన నవ్యశ్రీ కాస్త సేదతీరేందుకు ఊరేగింపు వాహనం వెనకాల కూర్చునే ప్రయత్నం చేసింది. అక్కడే ఉన్న పెదనాన్న పక్కన కూర్చునే సమయంలో ప్రమాదవశాత్తు నవ్యశ్రీ వెంట్రుకల జట్టు జనరేటర్‌లో పడడంతో జడ అందులో చుట్టుకుని నవ్యశ్రీ అక్కడక్కడే మృతి చెందింది. తమ కళను నమ్ముకుని పొట్ట చేతపట్టుకుని వచ్చిన తోటి కళాకారులు కన్నీరు మున్నీరు అయ్యారు. తల్లి చిట్టెమ్మ ఫిర్యాదు మేరకు వాకాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్పీ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

## వెంకన్న దర్శనంతో మనసు సంతోషం

### - శ్రీవారి సేవలో సుప్రీం జడ్జి పంకజ్‌మిట్టల్



**తిరుమల,ఆగస్ట్ 17ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు ఎంతో సంతోషంగా ఉందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి పంకజ్‌మిట్టల్ తెలిపారు. శనివారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలు బహుకరించారు. ఆలయంలోపల భక్తిభావం ఉండేలా టిటిడి చక్కటి ఏర్పాట్లు చేయడం సంతోషం వ్యక్తం చేశారు.

## అందరికీ శుభాలు కలగాలి

### - తిరుమలేశుని దర్శనంలో ప్రముఖులు



**తిరుమల,ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం కేంద్రమంత్రి కృష్ణపాల్ గురుజార్, ఏపి రాష్ట్ర మంత్రులు డోలా బాలవీరాంజనేయ స్వామి, వాసంశెట్టి సుభాష్‌లు కలసి వేర్వేరుగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆలయానికి కొప్పెర హుండీ బహూకరణ

**తిరుమల,ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులు కానుకలు సమర్పించే కొప్పెర హుండీని తిరుపతి కొప్పెరవానిపల్లికిచెందిన కామినేని శ్రీనివాసులు బహుకరించారు. ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల ముందు కొప్పెరను ఆలయానికి విరాళంగా సమర్పించడం ఆనవాయితీ.

కుటుంబంతో కలసి శుక్రవారం రాత్రి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరికి దాత అందజేశారు.

## తమ్ముడిని దారుణంగా హత్య చేసిన అన్న - భూతగాదాలే కారణం.. మట్టిగానిపల్లిలో సంఘటన!

**పెద్దపంజాణి, ఆగస్టు 17 ప్రభాతవార్త** భూతగాదాల నేపథ్యంలో సొంత తమ్ముడినే అన్న హతమార్చిన సంఘటన శనివారం రాత్రి చిత్తూరు జిల్లా పెద్ద పంజాణి మండలం లింగాపురం పంచాయతీ మట్టిగానిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. గ్రామానికి చెందిన వెంకటరమణ(58), చెంగయ్య (55)లు అన్నదమ్ములు. వీరు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవారు. కాగా వారి కుటుంబానికి సంబంధించిన భూమి వ్యవహారంలో ఇటీవలే అన్నదమ్ముల మధ్య కొంత ఘర్షణ చోటు చేసుకున్నట్లు తెలిపారు. భూమి విక్రయించాలని అన్న అయిన వెంకటరమణ సిద్ధపడగా చెంగయ్య అందుకు అంగీకరించలేదని సమాచారం. దీంతో రెండు రోజుల క్రితం గొడవ పడ్డ అన్నదమ్ములు పోలీసులను సైతం ఆశ్రయించారు. అయితే శనివారం మరోమారు అన్నదమ్ములు భూమి వ్యవహారంగా ఘర్షణకు దిగి వారివారి ఇళ్లకు చేరుకున్నారు. అయితే మద్యం మత్తులో ఉన్న అన్న వెంకటరమణ కత్తి తీసుకువెళ్లి తన తమ్ముడు అయిన చెంగయ్య మెడపై కత్తితో నరికేశాడు. దీంతో చెంగయ్య అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.

# చెన్నై సూపర్ కింగ్స్‌లో షాకింగ్ ప్లేయర్లు



## రిటైనర్స్ జాబితాలో ఆరుగురు

### కీలక నిర్ణయం తీసుకున్న చెన్నై ఫ్రాంచైజీ

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో చెన్నై సూపర్ కింగ్స్ మరోసారి అద్భుత ప్రదర్శన చేసింది. కానీ ప్లే ఆఫ్స్‌లో చోటు కోల్పోయింది. ఇప్పుడు జట్టు తదుపరి సీజన్ కోసం సన్నాహాలు ప్రారంభించింది. ఐపీఎల్-2025కు ముందు మెగా వేలం నిర్వహించనున్న నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ తమ జట్టు నుండి చాలా మంది ఆటగాళ్లను తొలగించవలసి ఉంటుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఏజట్టు అయినా కేవలం నలుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకోవచ్చు (జట్టులో ఉంచుకోవడం). అయితే ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్నందున ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు ఫ్రాంచైజీలకు అనుమతి ఇచ్చే వీలుందనే నమ్మకంతో ఉన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు నిర్ణయం తీసుకుంది. వీరిలో చైన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ రిటైర్మెంట్ గురించి ఇప్పటికే చర్చ నడుస్తోంది. అయితే ధోనీని ఎలాగైనా తమ వద్దే ఉంచుకోవాలని ఫ్రాంచైజీ భావిస్తోంది. అలాగే చెన్నై జట్టులో ధోనీ తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన రుతురాజ్ గైక్వాడ్ ఈ సీజనులో అద్భుత ప్రదర్శన చేశాడు. అతడు జట్టుకు అత్యంత ముఖ్యమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడు. అతనిని నిలుపుకోవడం చాలా ముఖ్యమని చెన్నై భావిస్తోంది. ఐపీఎల్‌లో 66 మ్యాచ్‌లు ఆడిన గైక్వాడ్ 2,380 పరుగులు చేశాడు. అతను 41.75 సగటు, 136.86 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. రుతురాజ్ పేరిట 2 సెంచరీలు కూడా ఉన్నాయి. ఇక చెన్నై జట్టులోని అత్యంత ముఖ్యమైన సభ్యుల్లో రవీంద్ర జడేజా ఒకడు. అతను అద్భుతమైన ఆల్ రౌండర్ మాత్రమే కాదు, జట్టు నాయకత్వ సమూహంలో కూడా సభ్యుడిగా ఉన్నాడు అతని ఆల్ రౌండ్ సార్థ్యం అతన్ని చెన్నైకి అవసరమైన ప్లేయర్‌గా చేసింది. ఐపిఎల్‌లో ఇతరు 240 మ్యాచ్‌ల్లో 2,959 పరుగులు చేశాడు. 160 వికెట్లు కూడా తీశాడు. అలాగే తుఫాన్ బ్యాటింగ్‌కు ప్రసిద్ధి చెందిన శివమ్‌దూబే చెన్నై తరపున అద్భుత ప్రదర్శన చేశాడు. అతడు శక్తివంతమైన బ్యాట్స్ మెన్ కావడంతో పాటు, జట్టు మిడిల్ ఆర్డర్‌కు బలాన్ని అందిస్తున్నాడు. ఐపిఎల్ 2024లో భారీ సిక్సర్లు కొట్టిన అతన్ని ఎలాగైనా అట్టిపెట్టుకోవాలని యాజమాన్యం పట్టుదలతో ఉంది. శివమ్ ఇప్పటి వరకూ ఐపిఎల్‌లో 65 మ్యాచ్‌లు ఆడాడు.

ఈ కాలంలో అతను 30.04 సగటు, 146.68 స్ట్రైక్ రేట్‌తో 1,502 పరుగులు చేశాడు. అతని పేరిట 101 సిక్సర్లుకూడా ఉన్నాయి. ఇక శ్రీలంకకు చెందిన మతిష పతిరన ప్రతిభావంతుడైన యువ బౌలర్. చైన్నై కోసం చాలా ముఖ్యమైన వికెట్లు పగడొట్టాడు. జట్టు బౌలింగ్ దాడిని బలోపేతం చేశాడు. పతిరానాపై ధోనీకి చాలా నమ్మకం ఉంది. పతిరన 20ఐపిఎల్ మ్యాచ్‌ల్లో 34 వికెట్లు తీశాడు. న్యూజిలాండ్ తుఫాన్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ రచిన్ రవీంద్ర తొలి ఓవర్లలో వేగంగా పరుగులు చేయడంలో ఫేమస్ అయిన రచిన్ తాను లాంగ్ రేజ్ హార్స్ అని నిరూపించుకున్నాడు. రచిన్ 10 ఐపిఎల్ మ్యాచ్‌ల్లో 22.2 సగటుతో 160.87 స్ట్రైక్ రేట్‌తో 222 పరుగులు చేశాడు. చెన్నై జట్టు ఎప్పుడూ టాప్ ఆర్డర్‌లో లెఫ్ట్ ఆర్మ్ బ్యాట్స్‌మెన్‌కే ప్రాధన్యతనిస్తోంది.



## ప్రో కబడ్డీలో 118౦ మంది ఆటగాళ్లు అమ్మకం

**న్యూఢిల్లీ:** రెండు రోజుల పాటు జరిగిన ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) ఆటగాళ్ల వేలం పాట ముగిసింది. ఈ వేలంలో మొత్తం 118 మంది ఆటగాళ్లు అమ్ముడు పోయారు. మొత్తం మీద ప్రొ కబడ్డీ లీగ్ చరిత్రలో 11వ సీజన్ కోసం నిర్వహించిన రెండు రోజుల వేలంపాటలో రికార్డు స్థాయిలో ఇద్దరు ప్లేయర్లు సచిన్ 2.15 కోట్ల రూపాయలతో తమిళ్ తలైవాస్ ఫ్రాంచైజీ, మొహ్మద్ రెజా 2.07 కోట్ల రూపాయలతో హరియాణా ఫ్రాంచైజీ అత్యధిక ధర చెల్లించి సొంతం చేసుకున్నాయి. కాగా ఈ వేలంపాట తొలి రోజు 2 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసేందుకు వెనుకాడని ఫ్రాంచైజీలు రెండో రోజు మాత్రం పెద్దగా ఎగబడ లేదు. రెండో రోజు సి, డి కేటగిరీ ఆటగాళ్ల వేలం నిర్వహించగా, ఏ ఒక్కరూ కోటి రూపాయలకు వరకూ వెళ్ల లేకపోయారు. రెయిడర్ అజిత్ కుమార్‌కు అత్యధికంగా 66 లక్షల రూపాయలు దక్కాయి. రెండో రోజు వేలంలో ఇదే పెద్ద మొత్తం కాగా, పుణేరి పల్టన్ ఆ రెయిడర్‌ను దక్కించుకుంది. జై భగవాన్‌ను 63 లక్షల రూపాయలకు బెంగుళూరు బుల్స్ కొనుగోలు చేసింది. వీరిద్దరితో పాటు, సి కేటగిరీలో మరో ఇద్దరు అర కోటి మార్క్ దాటారు. ఆల్ రౌండర్ గుర్‌దీప్‌ను 59 లక్షల రూపాయలకు, డిఫెండర్ దీపక్ రాజేందర్ సింగ్‌ను 50 లక్షల రూపాయలతో పట్నా పైరేట్స్ దక్కించుకుంది. ఇక డి కేటగిరి ఆటగాళ్ల జాబితాలో రెయిడర్ అర్జున్ రాఠికి అత్యధికంగా 41 లక్షల రూపాయలు లభించాయి. బెంగాల్ వారియర్స్ అతన్ని చేజిక్కించుకోగా, ఆ తర్వాత ఇంకెవరూ ఈ జాబితాలో కనీసం 20 లక్షల రూపాయలను అయినా పొంద లేకపోయారు. మొహ్మద్ అమన్‌ను 16.20 లక్షల రూపాయలకు పుణరి పల్టన్, రెయిడర్ స్టువర్ట్ సింగ్‌ను 14.20 లక్షల రూపాయలకు యు ముంబా జట్టు తీసుకున్నాయి.

## కఠిన వైఖరితోనే టీమిండియాలో మార్పు

### భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి



**న్యూఢిల్లీ:** తమ కఠిన వైఖరి కారణంగానే టీమిండియా స్టార్లలో మార్పు వచ్చిందని భారత్ క్రికెట్ నియంత్రణ బోర్టు (బిసిసిఐ) కార్యదర్శి జై షా స్పష్టం చేశాడు. యువ క్రికెటర్లు శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ దేశవాళీ టోర్నీల్లో ఆడటమే ఇందుకు నిదర్శనమన్నాడు. అందరి కంటే ముందుగా రవీంద్ర జడేజా విషయంలో తాను ఈ వైఖరి అవలంభించి నట్లు వెల్లడించాడు. సెంట్రల్ కాంట్రాక్టు ఉన్న భారత క్రికెటర్లు ఫిట్‌గా ఉండి, జాతీయ జట్టుకు దూరంగా ఉన్న సమయంలో కచ్ఛితంగా దేశవాళీ క్రికెట్ ఆడాలనే నిబంధనలను ప్రవేశపెట్టాన్నాడు. అయితే వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్, మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ బోర్డు ఆదేశాలను లెక్క చేయాలేదని వెల్లడించాడు. ఈ నేపథ్యంలోనే వీరిద్దరిని సెంట్రల్ కాంట్రాక్టు నుండి తప్పిస్తూ క్రికెట్ బోర్డు నిర్ణయం తీసుకుంద న్నారు.



## అమెరికా వేదికగా మహిళల టి20 వరల్డ్ కప్!

### ఆతిథ్యం ఇచ్చేందుకు అమెరికా, జింబాబ్వే ఓకే

### 20న జరిగే బోర్డు డైరక్టర్ల భేటీలో ఫైనల్

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) మహిళల టి20 వరల్డ్ కప్ టోర్నీ అమెరికా వేదికగా జరిగే ఛాన్స్ ఉంది. దీనికి సంబంధించి ఇప్పటికే అమెరికా క్రికెట్ కౌన్సిల్‌కు తన అంగీకారాన్ని తెలిపింది. ఇదే సమయంలో జింబాబ్వే కూడా తమ దేశంలో మహిళల టి20 ప్రపంచ కప్ టోర్నీని నిర్వహించేందుకు అభ్యంతరం లేదని ప్రకటించింది. కాగా బంగ్లాదేశ్‌లో వచ్చే అక్టోబరులో నిర్వహించాల్సిన మహిళల టి20 వరల్డ్ కప్‌పై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. బాంగ్లాదేశ్‌లో నెలకొన్ని రాజకీయ అనిశ్చితుల దృష్ట్యా ఈ మహిళల టి 20 వరల్డ్ కప్ వేదిక మారే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఇప్పటికే ఈ టోర్నీని నిర్వహించేందుకు ప్రత్యమ్నాయ అవకాశాలను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పరిశీలిస్తోంది. అందులోభాగంగా భారత్‌లో నిర్వహించాల్సిందిగా భారత్ క్రికెట్ బోర్డును కోరడం, అందుకు అవకాశం లేదని క్రికెట్ కౌన్సిల్‌కు రిప్లై ఇవ్వడం జరిగింది. ఈ టోర్నీ జరిగే అక్టోబరు నెలలో భారత్‌లో వర్షాలు పడే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో ఐసిసి ఆఫర్‌ను భారత్ క్రికెట్ బోర్డు తిరస్కరించింది. అయితే ఈ మెగా ఈవెంట్ నిర్వహణకు అమెరికా ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. తమ నిర్ణయాన్ని ఇప్పటికే క్రికెట్ కౌన్సిల్‌కు అమెరికా క్రికెట్ బోర్డు తెలియచేసింది. మరోవైపు ఇదే సమయంలో జింబాబ్వే క్రికెట్ బోర్డు కూడా మహిళల టి20 వరల్డ్ కప్‌ను తమ దేశంలో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. ఇటీవల కాలంలో రెండు వన్డే ప్రపంచ కప్ క్వాలిఫైయర్ మ్యాచ్‌లను జింబాబ్వే విజయవంతంగా నిర్వహించింది. ఈ క్రమంలో వరల్డ్ కప్ వంటి మెగా ఈవెంట్‌కు ఆతిథ్యం ఇవ్వాలని జింబాబ్వే యోచిస్తోంది. కాగా ఈనెల 20వ తేదీన జరుగనున్న బోర్డు డైరక్టర్ల సమావేశంలో ఈ విషయమై ఒక స్పష్టత రానుంది. అయితే మహిళల టి20 ప్రపంచ కప్ టోర్నీ నిర్వహించే విషయమై తమ నిర్ణయాన్ని వెల్లడించాడానికి కొంత సమయం కావాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఇంటర్నషనల్ క్రికెట్ కౌన్సిల్‌ను కోరింది. ఇక ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ మేరకు ఈ మహిళల టి20 వరల్డ్ కప్ టోర్నీ అక్టోబరు 3వ తేదీ నుండి 20వ తేదీ వరకూ జరగాల్సి ఉంది.

## రెండో టెస్టులో దక్షిణాఫ్రికా ఆధిపత్యం

### 144 పరుగులకే ఆలౌట్ అయిన వెస్టిండీస్



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా మెరుగైన బ్యాటింగ్ ప్రదర్శన కనపరిచింది. రెండో ఇన్నింగ్స్‌లో 26 ఓవర్లలో వికెట్ నష్టానికి 93 పరుగులు చేసింది. దాంతో దక్షిణాఫ్రికా ఆధిక్యం 109 పరుగులకు చేరింది. టోనీ జోర్జి 72 బంతుల్లో 39 పరుగులు, 5 ఫోర్లతో రాణించాడు. అంతకు ముందు దక్షిణాఫ్రికాకు తొలి ఇన్నింగ్స్‌లో 16 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. సఫారీ బౌలర్ల ధాటికి వెస్టిండీస్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 144 పరుగులకే ఆలౌట్ అయింది. జేసన్ హోల్డర్ 88 బంతుల్లో 54 పరుగులు, 6 ఫోర్లు, 1 సిక్స్‌తో నాటౌట్‌గా ఒంటరి పోరాటం చేసి అర్ధ సెంచరీ సాధించాడు. కిసీ కార్తీ 37 బంతుల్లో 26 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్, జాసన్ హోల్డర్ 88 బంతుల్లో 54 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్, షామర్ జోసెఫ్ 27 బంతుల్లో 25 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో జట్టు స్కోరును పెంచడంలో కీలకంగా వ్యవహరించారు. వియాన్ ముల్డర్ (4/32), బర్గర్ 3/49), కేశవ్ మహరాజ్ 2/8) వెస్టిండీస్‌ను దెబ్బ తీశారు. కాగా దక్షిణాఫ్రికా కూడా తమ తొలి ఇన్నింగ్స్‌లో 97 పరుగుల వద్దే 9వ వికెట్ కోల్పోయినా డీన్ పీట్ 38 పరుగులతో నాటౌట్‌గాను, బర్గర్ 23 పరుగులతో కలిసి 63 పరుగుల చివరి వికెట్ భాగస్వామ్యంతో జట్టును ఆదుకున్నారు.

## వాణిజ్యం


## క్షీణించిన విదేశీ మారకద్రవ్య నిల్వలు..

**ముంబై, ఆగస్టు 17:** విదేశీ మారకద్రవ్య నిల్వలు ఆల్‌టైమ్‌గరిష్టస్థాయి నుంచి భారీగా క్షీణించాయి. ఆగస్టు 9తో ముగిసిన వారంలో దేశ విదేశీ మారక నిల్వలు 4.80బిలియన్ డాలర్లు తగ్గి 670.119 బిలియన్ డాలర్లకు చేరుకు న్నాయి. ఇది అంతకు ముందు వారంలో 675 బిలియన్ డాలర్ల చరిత్రాత్మక గరిష్ట స్థాయికి చేరుకున్న విషయం విదితమే. బ్యాంకింగ్ రంగ నియంత్రణ సంస్థ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విదేశీ మారక నిల్వల వివరాలను ప్రకటించింది. దాని ప్రకారం ఆగస్టు9, 2024 నాటికి విదేశీ మారకనిల్వలు 4.80 బిలియన్ డాలర్లు తగ్గి 670.119 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. మొదటి వారంలో విదేశీ మారక నిల్వలు 675 బిలియన్ల జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకోగా, తాజాగా తగ్గాయి. విదేశీ కరెన్సీ ఆస్తులు కూడా ఈ కాలం లో 4.079 బిలియన్ డాలర్లు తగ్గి 587.96 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఆర్‌బిఐ బంగారం నిల్వ లు కూడా తగ్గి 860 మిలియన్ డాలర్లు తగ్గి 59.23 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

ఎస్‌డిఆర్ 121 మిలియన్ డాలర్లు పెరిగి 18.28 బిలి యన్ డాలర్లకు చేరుకుంది. అంతర్జాతీయ ద్రవ్యనిధిలో నిల్వలు 18 మిలియన్ డాలర్లు పెరిగి 2.63 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. విదేశీ మారకద్రవ్య నిల్వలు క్షీణించడానిఇక గత కారణా లను విశ్లేషకులు అంచనా వేశారు. ఇటీవలి కాలంలో విదేశీ పోర్ట్ ఫోలియో పెట్టుబడిదారులు భారతీయ స్టాక్ మార్కెట్లో భారీగా పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు.

## లగ్జరీ కార్ల అమ్మకాలు రయ్..రయ్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్‌లో సూపర్ లగ్జరీ కార్ల కొనుగోళ్లకు క్రమంగా డిమాండ్ పెరుగుతుంది. ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, వరుసగా మూడో సంవత్సరంలో కూడా ఇండియాలో ఈ కార్ల అమ్మకాలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. సూపర్ లగ్జరీ కార్ల ధరల రేంజ్ దాదాపు రూ.2.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు ఉంటుంది. ఈ విభాగంలో 2023లో వెయ్యి యూనిట్ల అమ్మకాలు జరగ్గా, ఈ సంవత్సరం గణాంకాలు 1,200 నుంచి రూ.1300 యూనిట్ల మధ్యకు చేరుకోవచ్చని పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న డేటా ప్రకారం, లంబోర్ఘిని కార్లు ఇండియాలో ఎక్కువ అమ్మకాలను నమోదు చేశాయి. దీని మోడల్స్‌లో హురాకాన్, ఉరుస్, రెవెల్టో ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న డిమాండ్ మేరకు లంబోర్ఘిని కొత్త కార్ల బుకింగ్‌లు 2026 తర్వాత మాత్రమే డెలివరీ చేసే అవకాశం ఉంది. 2023లో లంబోర్ఘిని భారతదేశంలో 103 వాహనాలను విక్రయించింది. ఇది అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 12 శాతం పెరిగింది. ఈ యేడాది ఇది మరింత పెరుగుతుంది. అదేవిధంగా ఫెరారీ, మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్‌లకు భారత మార్కెట్‌లో బలమైన డిమాండ్ ఉంది. మెర్సిడేస్ బెంజ్, ఆటో కంపెనీలకు చెందిన హై-ఎండ్ మోడల్‌లు ఒక సంవత్సరం వరకు వెయిటింగ్ పీరియడ్‌లను కలిగి ఉన్నాయి. వీటి ధరలు రూ.2.5 కోట్ల నుంచి రూ.4.55 కోట్ల వరకు ఉంటాయి.



## ఎస్‌బిఐ, పిఎన్‌బిలకు కర్ణాటక సర్కార్ గుడ్‌న్యూస్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** రెండు అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకులు ఎస్‌బిఐ, పిఎన్‌బికి కర్ణాటక ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. కొద్దిరోజుల క్రితం కర్ణాటక రాష్ట్రప్రభుత్వం రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులకు షాకిచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులబ్యాంకు ఖాతాలను ఎస్‌బిఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి వెంటనే రద్దు చేయాలని, ఇతర బ్యాంకుల్లో ఖాతాలు ఓపెన్ చేయాలని స్పష్టం చేసింది. అయితే ఈ నిర్ణయాన్ని 15 రోజుల పాటు వాయిదా వేసింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంకు ప్రతినిధులు ప్రభుత్వం సమావేశం అయ్యి కాస్త సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. అందుకే నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు తెలిసింది. ఎస్‌బిఐ, పిఎన్‌బిలపై నిషేధం విధిస్తూ జారీచేసిన సర్క్యులర్‌ను 15 రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు కర్ణాటక ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. బ్యాన్ నిర్ణయం తర్వాత, రెండు ప్రధాన ప్రభుత్వ రంగ బ్యాంకులు తమతో లిఖితపూర్వక ప్రతిస్పందనలను దాఖలు చేశాయని, సమస్యను పరిష్కరించడానికి 15 రోజుల సమయం కావాలని ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొంది. దీంతో ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వాయిదా వేసింది. బ్యాంకు అభ్యర్థనను పరి గణనలోకి తీసుకున్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 15 రోజుల పాటు సర్క్యులర్‌ను కొనసాగించాలని ఆర్థిక శాఖ అధి కారులకు ఆదేశాలు జారీచేశారు. కర్ణాటక ప్రభుత్వం 15 రోజుల సమయం పొందడం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వ ఆందోళనలను పరిష్కరించడానికి, ఈ విషయానికి పరిష్కారాన్ని కనుగొనడానికి రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులకు తగినంత సమయం లభిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌బిఐ, పిఎన్‌బి వారి అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాల నుంచి నిషేధిం చాలని నిర్ణయించింది. అంతేకాకుండా రెండు ప్రధాన ప్రభుత్వ బ్యాంకుల్లో రాష్ట్ర ప్రభుత్వం డిపాజిట్లన్నింటినీ ఉపసంహరించుకోవాలని కూడా నిర్ణయం తీసుకుంది. ఆర్థిక మోసం కారణంగా రెండు ప్రభుత్వ బ్యాంకులతో తమ సంబంధాలన్నింటినీ రద్దు చేసుకుంటున్నట్లు కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబంధించి ఓ ప్రకటన చేసింది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.